VISALAANDHRA, VIJAYAWADA Phone 6396

ఉదయం

Regd No. H. 203

విశాలాంధ్ర

సంపుటి 16, సంచిక 162] విజయవాడ 4—9—1966 ఆదివారం [8 పేజీలు 15 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	రు. 38 00	రు. 45 00
ఆరు మాసాలు	19 00	22 50
మూడు మాసాలు	9 75	11 25
ఒక మాసం	3 25	3 75

అనుభవజ్ఞులయిన వనివారలతో యింటిని మరపించే
రుచి, శుచి గలిగిన మిలిటరీ భోజన హోటల్
హోటల్ నవయుగ
మిలిటరీ భోజన విశ్రాంతి భవనము
బస్ స్టాండు వద్ద :: ఏలూరురోడ్ :: విజయవాడ-2
స్పెషల్ క్లాస్ మా ప్రత్యేకత
ప్రొప్రయిటరు : పి. రామారావు

పాక్ గూఢచారి వ్యవహారంలో అతుల్యఘోష్ పచ్చి అబద్ధాలు

లోక్‌సభలో ఆయన ప్రకటనపై శ్రీమతి రేణూచక్రవర్తి సభాహక్కుల తీర్మానం

అందులో కొన్ని పొరపాట్లు దొర్లినమాట వాస్తవమేనని శ్రీ ఘోష్ ఒప్పుకోలు; స్పీకరు నిర్ణయం సోమవారానికి వాయిదా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3

పాకిస్తాన్ గూఢచారిగా వ్యవహరించిన శ్రీ సునీల్‌దాసు కేసు విషయంలో తనపై వచ్చిన ఆరోపణలకు కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఘోష్ లోక్‌సభలో ఆగస్టు 18 న చేసిన ప్రకటన పచ్చి అబద్ధాలతో కూడివున్నదని, లోక్‌సభ కన్నుగప్పడానికై ఉద్దేశపూర్వకంగానే ఆయన అబద్ధాలాడారని కమ్యూనిస్టు సభ్యురాలు శ్రీమతి రేణూచక్రవర్తి నేడు లోక్‌సభలో హక్కుల తీర్మానం తెచ్చారు.

తన ప్రకటనలో కొన్నిపొరపాట్లు దొర్లినమాట వాస్తవమేనని ఈ సందర్భంలో శ్రీ అతుల్యఘోష్ ఒప్పుకొన్నారు.

తీర్మానంపై తన నిర్ణయాన్ని స్పీకరు సోమవారానికి వాయిదా వేశారు.

తీర్మానాన్ని యస్. యస్‌పి. నాయకుడు శ్రీ మధులిమాయే ప్రభృతులుబలపరిచారు.

ఈ సందర్భంలో సభలో కాంగ్రెస్ సభ్యులకు ప్రతిపక్షాల సభ్యులకు మధ్య తీవ్రమైన వాగ్వివాదం జరిగింది.

కాంగ్రెస్‌పార్టీకి చెందిన ఒక ప్రముఖనాయకుడు అరెస్టుఅయిన సునీల్‌దాసు ఇంటిలో దొరికిన బంగారు, ఇతర విలువైన వస్తువులను అధికారులు స్వాధీనం చేసుకోకుండా తోక్కం కలిగించుకున్నారని శ్రీమధులిమాయే ఈ సందర్భంలో బయటపెట్టారు.

ఈఆరోపణలను ఖండించుటలేకపోతే రాజీనామా చేస్తారా? అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ టి. మణ్యన్ సవాలు చేశారు.

తన హక్కుల తీర్మానంపై శ్రీమతి రేణూ చక్రవర్తి మాట్లాడుతూ శ్రీ అతుల్యఘోష్ లోక్‌సభలో ఆగస్టు 18 న చేసిన ప్రకటనలో అనేక అబద్ధాలు వున్నాయనీ, సభను తప్పుదారిని పట్టించడానికి ఆయన ఈ అబద్ధాలు ఆడారని అన్నారు

ఈ వ్యవహారంలో ఆయనకేమీ సంబంధంలేదనీ, గూఢచారి కార్యకలాపాలలో సంబంధమున్న వ్యక్తులలో ఏలాటి సంబంధాలు వుండరోడానికీఆయన నిరాకరించినట్లు సభవారు భావించేలా చేయడానికే ఆయన ఆ ప్రకటన చేశారని అన్నారు.

"శ్రీ సునీల్‌దాస్‌ఇంటిని పోలీసులు సోదాచేసినట్లు తనకు అతనువల్ల తెలవగా, 'దస్తూరి ప్రకారం అంతాజరిగి తీరవలసిందే. వెళ్ళి ఒక వకీలు సలహాతీసుకో'అని తాను అతనికి సలహా ఇచ్చినట్లు అతుల్యఘోష్ చేసిన ప్రకటన పూర్తిగా అబద్ధం. సభవారు కన్నుగప్పడానికే ఆయన ఈ అబద్ధమాడాడు అని శ్రీమతి రేణూచక్రవర్తి అన్నారు.

ఆమె ఇంకా ఇలా అన్నారు :

"వకీలును సంప్రదించ వలసిందిగా తాను సలహా ఇచ్చాననే అతుల్యఘోష్ ప్రకటనను, ఆగస్టు 18 న సునీల్‌దాసును పోలీసులు అరెస్టు చేసి ఆయన ఇంటిని సోదా చేశారనే వాస్తవానికి పొంతన కుదరడంలేదు. అలా సునీల్‌దాసును పోలీసులు అరెస్టు చేసివుంటే శ్రీ ఘోష్ అతన్ని కలుసుకొని ఎలా మాట్లాడగలిగారు? శ్రీ అతుల్యఘోష్ చెప్పుతున్నది పచ్చి అబద్ధమైనకావాలి; లేదా హోం మంత్రిత్వశాఖపైన, సి.ఐ.డి పోలీసులపైన ఘోష్‌కు అపారమైన పలుకుబడియైనా వుండాలి, ఎందుకంటే సునీల్‌దాస్ అరెస్టు అయిన తరువాతనూ అయన శ్రీ ఘోష్‌ను కలుసుకొని అయన సలహాలను కోరడానికి పోలీసులు

(మిగతా 7 వ పేజీలో)

కచ్ సరిహద్దు

కాల్పుల విరమణ ఒప్పందాన్ని భారత్ ఉల్లంఘించలేదు

క్వెట్టా, సెప్టెంబరు 3

గత సంవత్సరం జూన్ 30 న భారత్-పాకిస్తాన్‌లు చేసుకున్న కాల్పుల విరమణ ఒప్పందానికి విరుద్ధంగా భారత సైన్యాలు 24 వఅక్షాంశరేఖకు ఉత్తరంగా కచ్‌రాణ్‌లో ప్రవేశించాయని పాకిస్తాన్ చేసిన ఆరోపణ ఎలా పూర్తిగానిరాధారమయినదో విదేశీ, భారతీయ పత్రికా విలేకరులు స్వయంగా చూచి వచ్చారు.

సరిహద్దు భద్రతాదళం డిప్యూటీ ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ నాసిర్ షా నేడిక్కడ సరిహద్దు ప్రాంతాలలోకి తీసుకొనివెళ్ళి అక్కడి పరిస్థితిని నిన్నమొన్న చూపించారు.

కచ్‌లో కాల్పుల విరమణ ఒప్పందాన్ని భారత ప్రభుత్వం యధ తప్పకుండా పాటిస్తున్నదని శ్రీ నాసిర్ షా చెప్పారు. సరిహద్దున చాల్‌బేట్, కరీంషాహిపద్ద గస్తీ కేంద్రాలలో మాత్రమే పోలీసులుఉన్న సంగతి విలేకర్లు స్వయంగా చూచారు. 4 వేల చదరపు

(మిగతా 7 వ పేజీలో)

అనంతపురం జిల్లాలో కరువు పరిస్థితి

జిల్లాకలెక్టరు ప్రకటన

అనంతపురం, సెప్టెంబరు 3

అనంతపురం జిల్లాలో గతవారం వచ్చిన భారీవర్షాల మూలంగా గ్రామాలలో మంచినీటి కరువు లేదని జిల్లా కలెక్టరు శ్రీ వి. నారాయణరావు నిన్న యిక్కడి ఒక పత్రికా గోష్ఠిలో ప్రకటించారు.

గ్రామాలలో లారీలద్వారా మంచినీటిని సరఫరా చేసే పద్ధతిని అవసరమైనచోట్ల అవలంబిస్తామని అన్నారు.

కరువుకు ఉర్యతంగావున్న కదిరి ప్రాంతంలో కరువు నివారణ కార్యక్రమాలను చేబట్టామని, అవి సంతృప్తికరంగా వున్నాయని తెలిపారు.

శక్తికలవారైన వారికి పని కలిపించి బడిలేని పిల్లలను, వృద్ధులను ఆశ్రయాలకు గోదుమలను, జలాసీమను ఉతంగా యిస్తున్నామని అన్నారు. పశువులు ఎండ్రుగానకపోతే, కూలీలు గ్రామాలలోని వ్యవసాయ పనులకు వెళ్ళవచ్చునని తెలిపారు.

జిల్లాకు 4 వేల టన్నుల బియ్యం, 2,600 టన్నుల మైదా, 1500 టన్నుల గోధుమలు సరఫరా అయ్యాయని అన్నారు.

అందులో పట్టణ ప్రాంతాలలో 2 వేల టన్నులను మాత్రమే వినియోగించామని, మిగతావాటిని గ్రామీణ ప్రాంతాలలో వినియోగిస్తున్నామని, ఆహార సరఫరా పరిస్థితి సంతృప్తికరంగావున్నదని శ్రీ రావు పేర్కొన్నారు.

కామన్వెల్తు సభకు భారత ప్రతినిధివర్గం

శ్రీ స్వరణ్‌సింగ్ నాయకత్వాన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3

సెప్టెంబరు 6 న లండన్‌లో జరుగనున్న కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో పాల్గొనే భారత ప్రతినిధివర్గానికి విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నాయకత్వం వహిస్తారని నేడిక్కడ అధికార యుతంగా ప్రకటించారు.

ఈ ప్రతినిధి వర్గంలో లండన్‌లోని భారత హై కమిషనర్ డాక్టరు జీవరాజ్ మెహతా, ఓడీకే వ్యవహారాల కార్యదర్శి శ్రీ టి. యన్. కౌల్, లండన్‌లోని ఉపహైకమీషనర్ శ్రీ కె. పి. లాల్, స్విట్జర్లాండులోని భారత రాయబారి శ్రీ వి. సి. త్రివేదిలు ఉంటారు.

దేశాన్ని దివాళా స్థితికి తెచ్చిన కాంగ్రెస్

రూకవిలువ తగ్గింపుపై హైద్రాబాద్ గోష్ఠిలో ప్రతిపక్ష నాయకుల నిశితవిమర్శ

హైద్రాబాద్, సెప్టెంబరు 3

పాలకపక్షమైన కాంగ్రెస్‌పార్టీనుఅనుసరిస్తున్న తప్పుడు ఆర్థిక విధానాల ఫలితంగా దేశాన్ని దివాళా పరిస్థితికి కొనిపోతున్నదనీ తత్పర్యవసానంగా రూక విలువ తగ్గించక తన్నని పరిస్థితి నిర్మఱించనీ నేడిక్కడ రూక విలువ తగ్గింపుపై జరిగిన గోష్ఠిలో పాల్గొన్న ప్రతిపక్షపార్టీలన్నీ నిశితంగా విమర్శించాయి.

ఈ గోష్ఠిని గాంధీ వైద్యకళాశాల విద్యార్థులు ఏర్పాటు చేశారు. దీనిలో కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ, ప్రజాపార్టీ, స్వతంత్రపార్టీ నాయకులుపాల్గొన్నారు.

కమ్యూనిస్టు నాయకులు శ్రీ దుద్దమ్ మొహిద్దీన్ ప్రసంగిస్తూ ప్రభుత్వం కనీసం తాను చేసిన తప్పులను గ్రహించి, బ్యాంకులను, విదేశీ వాణిజ్యాన్ని, ఆహార ధాన్యాల వర్తకాన్ని జాతీయంచేస్తే పరువు దక్కించుకోగలదన్నారు.

మార్క్సిస్టుకమ్యూనిస్టునాయకులు శ్రీ తరిమెల నాగిరెడ్డి మాట్లాడుతూ రూక విలువ తగ్గింపు విద్యార్థులను, రైతాంగాన్ని, సామాన్య ప్రజానీకాన్ని, ఒకేతీరున కలచివేసిందన్నారు.

ప్రజాపార్టీ నాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాథం మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం పర్యవసానాలను గ్రహించకుండా చేసిన పెద్ద తప్పుల్లో రూక విలువ తగ్గింపు ఒకటన్నారు.

స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ వి.ఎ చౌదరి మాట్లాడుతూ, వ్రణాళికలో భారీ పరిశ్రమలపై భారీ కేటాయింపులు చేసినందునే రూకవిలువ తగ్గించవలసి వచ్చిందన్నారు.

కేరళ ప్రభుత్వానికి విద్యార్థి కాంగ్రెసు కార్యదర్శి హెచ్చరిక

కొట్టాయం, సెప్టెంబరు 3

కేరళలో బస్సు యజమానుల ఆందోళన ఫలితంగా బస్సు ఛార్జీల పెంపుదల జరిగితే విద్యార్థులు ఆమోదంతోరని కేరళ విద్యార్థి కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ స్టీఫెన్ ఒక ప్రకటన చేశారు.

బస్సు ఛార్జీలను పెంచడంద్వారా బస్సుల యజమానుల ఆందోళనను పరిష్కారం చేయడానికి పూనుకుంటే విద్యార్థులు ఆందోళనకు సిద్ధం కావలసి వస్తుందని ఆయన ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు.

రెండురోజుల్లో స్వర్ణకారుల విడుదల

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3

బంగారు కంట్రోలు ఉత్తర్వుకు వ్యతిరేకంగా జరిగిన ఆందోళన సందర్భంగా అరెస్టయిన స్వర్ణకారులనుఒకటి, రెండురోజుల్లోవిడుదలచేస్తామని లోక్‌సభ నాయకుడు శ్రీసత్యనారాయణసిన్హా ప్రభుత్వం తరఫున నేడు సభలో ప్రకటించారు

ప్రదర్శకులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న శ్రీ డాంగే

మహారాష్ట్రలో 5 లక్షల చేనేత కార్మికులకు నిరుద్యోగం

50 వేల మరమగ్గాలు మూతపడిన ఫలితం

నాగపూర్, సెప్టెంబరు 3

మహారాష్ట్రలోని 50 వేల మరమగ్గాలు ఆగస్టు 27 నుంచి మూత పడటంతో సుమారు 5 లక్షల మంది చేనేతకార్మికులు నిరుద్యోగులైనారు.

నూలు ధరలు విపరీతంగా పెరిగినందువల్ల మిలాను పడుగుగా తయారు చేసే యీ పరిస్థితి ఏర్పడింది. అని ఈ మగ్గాల యజమానుల సంఘంవారుశాసనసభ స్పీకర్‌కు సమర్పించిన ఒక మెమొరాండంలో తెలియ జేశారు.

రూక విలువ తగ్గింపువల్ల దేశంలో తయారయ్యే సరుకుల ధరలు పెరుగనని ప్రభుత్వం ప్రకటించిన హామీలు నిలవలేదు జౌళి మిల్లుల యజమానులుమాత్రం ధర 25 శాతం పెంచేశారు. అని వారు మెమొరాండంలో తెలియ జేశారు.

కేరళకు బియ్యం సరఫరా

న్యూఢిల్లీ సెప్టెంబరు 3

కేరళకు బియ్యం సరఫరా చేయడంకుసాధ్యమైనంతా చేస్తున్నాం. ఆ రాష్ట్రానికి పంపే సరుకు రోడ్లలో రోత పెట్టేమాదనుడీ లేదు అని ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఈ రోజు లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

కృష్ణాజిల్లాలో బియ్యం కొరత

జిల్లా ఆహార కమిటీ ఆందోళన

(విశాలాంధ్ర విలేకరి)

బందరు, సెప్టెంబరు 2

కృష్ణాజిల్లా ఆహార కమిటీ సమావేశం సెప్టెంబరు 2 వ తేదీన జిల్లా కలెక్టర్ శ్రీ జయకర్ ఆధ్వర్యంలో జరిగింది. శాసనసభ్యులు శ్రీయుతులు కాకాని వెంకటరత్నం, పెల్లంకి విశ్వేశ్వరరావు జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావు, జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బందిరి తిరుపతయ్య, జిల్లా జనసంఘం కార్యదర్శి శ్రీ కె. కృష్ణమోహనరావు, క్రిస్టా మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షులు శ్రీ వల్లూరు కేశవరావు మొదలగు ప్రముఖులు హాజరయ్యారు.

కృష్ణాజిల్లాలో బియ్యం సరఫరా నిల్వ పరిస్థితి కలెక్టర్ సభ్యులకు తెలియజేశారు. ప్రస్తుతం మిల్లర్లవద్ద నిల్వ 4 వేల టన్నులు. ఆహార కార్పొరేషన్ నిల్వ 7వేల టన్నులు మొత్తం 11 వేల టన్నులు మాత్రమే నిల్వలున్నవని, జిల్లాలో రాబోయే కాలానికి ఈ బియ్యం ఏ మాత్రం సరిపోదని సమీకరణలో వ్యక్తమయింది. జిల్లాలో అన్ని డిపోలకు బియ్యం యూ ప్రకారం సరఫరా కావాలంటే నెలకు కనీసం 11 వేల టన్నులు అవసరమవుతుంది. ఇప్పుడున్న నిల్వలు సెప్టెంబరు మాసానికి మాత్రమేసరిపోతాయి అన్నారు. సరఫరా మాసాల సరఫరా విషయంలో ఏ మి చేయాల్సిందీ తోచని స్థితిలో అధికారులున్నారు.

ఆగస్టు మొదటివారంలో జరిగిన జిల్లా ఆహారకమిటీ సమావేశం జిల్లాలో మిల్లర్ల వద్దగల బియ్యం నిల్వలను యితర ప్రాంతాలకు తరలింపవద్దని తీర్మానించినా, ప్రభుత్వం భాతరుచేయకుండా మిల్లర్లవద్ద నిల్వలను ఎగుమతి చేసినందువలన నేడు యీ కొరత ఏర్పడిందని ఆహారకమిటీ భావించింది. జిల్లా ప్రజల అవసరాలను నిర్లక్ష్యంచేసి, ఇతర ప్రాంతాలకు బియ్యాన్ని తరలించిన ప్రభుత్వ విధానాన్ని సభ్యులంతా ఖండించారు. రాబోయే గడ్డు కాలంలో అన్ని ప్రాంతాలకు సరిపడా బియ్యం సరఫరా చేయాలి అనేటంలో జిల్లాలో ప్రజాందోళన తీవ్రరూపం దాల్చుతుందని, అల్లరు జరుగవచ్చునని శ్రీయుతులు పెల్లంకి విశ్వేశ్వరరావు, కాకాని వెంకటరత్నం, దాసరి నాగభూషణరావుగార్లు స్పష్టం చేశారు.

ఇకముందు ఒక్క గిన్నె బియ్యంకూడా ఎగుమతి జరగకుండా ఆపవలసిందిగా కలెక్టరుకు రాయాలని ఆహారకమిటీ తీర్మానించింది. ఇప్పుడు మిల్లర్లవద్ద నిల్వవున్న 4 వేల టన్నులు మామూలు ధర కిలో 67 పైసల చొప్పున తక్షణం పంపుల చేయాలని కమిటీ తీర్మానించింది. కార్పొరేషన్ బియ్యాన్ని కూడ 77 పైసలు చొప్పునగాక కిలో 61 పైసల చొప్పున సరఫరా చేయాలని అందుకు అవసరమైన సబ్సిడీయిస్తామని ప్రభుత్వాన్ని కోరుతూ కమిటీ తీర్మానించింది. సెలవదినాలలోనూ కార్డులు తీసుకోవాలని కమిటీ తీర్మానించింది.

ఎన్నికల సవరణ చటం

సెలక్టు కమిటీకి పంపడానికి లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3

ప్రజాప్రాతినిధ్య సవరణ బిల్లును సంయుక్త సిఫారసుల సంఘానికి పంపాలని నేడు లోక్‌సభ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ఎన్నికలచట్ట సవరణ కోరకు ఎన్నికల కమిషన్ చేసిన అనేక సిఫారసులను ఆమోదం లోనికితీసుకు రావడానికి ఈ బిల్లును ఉద్దేశించారు.

ఎన్నికల యంత్రాంగంలో అనేక అంశాలను చూడడానికి జిల్లా ఎన్నికల అధికార్లను నియమించాలని ఈ బిల్లులో తెలిపారు.

ఎన్నికల వ్యయం. అభ్యర్థుల ఎన్నికల డిపాజిటులు పెంచుటల, రాష్ట్రపతి ఎన్నికలకు సంబంధించిన డిపాజిటు విషయాలు తప్ప ఎన్నికల కమిషన్ చేసిన మిగతా సిఫారసులను ఆమోదించడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ తీర్మానంపై జరిగిన వర్చుకు న్యాయశాఖామంత్రి శ్రీ జి. యస్. పఠక్ సమాధానమిస్తూ సభ్యులు చేసిన అనేక సూచనలను సంయుక్త సిఫారసుల సంఘం పరిశీలిస్తుందని చెప్పారు.

ఈవర్షంలో ఎన్నికల వ్యయానికి సంబంధించిన ప్రశ్న ప్రస్తావనంగా ఉదయించిందని ఎన్నికవ్యయాన్ని తగ్గించడానికి అవరణలో సమర్థవంతమైన మార్గం కనుగొనడం అంత సులువైనదికాదని తెలిపారు.

పెకింగ్‌లో జరిగిన సోవియట్ వ్యతిరేక ప్రదర్శనల ఆంతర్యం

(ఐ. పి. ఏ. విలేకరి)

హాంకాంగ్, సెప్టెంబరు 3

సోవియట్ యూనియన్‌ను ఎలాగైనా రెచ్చగొట్టి, దానితో దౌత్య సంబంధాలనుపూర్తిగా తెగతెంపులు చేసుకొనడానికి సాకును కల్పించుకోవాలన్న ఉద్దేశంతోనే ఇటీవల పెకింగ్‌లో చైనా నాయకులు సోవియట్ ప్రభుత్వానికి, సోవియట్ కమ్యూనిస్టుపార్టీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున అసమ్మతి ప్రదర్శనలు ఏర్పాటు చేశారని ఇక్కడి రాజకీయ పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు.

సోవియట్ యూనియన్‌లో చైనా దౌత్య సంబంధాలను తెగతెంపులు చేసుకొంటే, అప్పుడు చైనా మానానమానా ఉత్తర వియత్నామ్‌కు సోవియట్ సైనిక సాయాన్ని సరఫరా జరగకుండా అరికట్టవచ్చునని చైనా నాయకులు అనుకొన్నారు.

సోవియట్ సైనిక సహాయాన్ని ఆ విధంగా నిలిచివేసిన తరువాత, ఉత్తర వియత్నామ్ ప్రభుత్వం తాను చెప్పినట్లు నడచుకోవడ

(మిగతా 2వ పేజీలో)

జనవాక్య సేకరణ ద్వారా గోవా భవిష్యత్తు నిర్ణయం: కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3

గోవా భవిష్యత్తును జనవాక్య సేకరణ ద్వారా నిర్ణయించాలని కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు నిర్ణయించింది. గోవాను మహారాష్ట్రలో విలీనంచేయాలా లేక అది కేంద్రపాలితప్రాంతంగా వుండాలనే విషయంపై గోవాలో పోలింగ్ జరుగుతుంది అధిక సంఖ్యాక ప్రజలు దేనికి ఓటు చేస్తారో ఆ ప్రకారమే కేంద్రం నిర్ణయిస్తుంది.

ఆదివారమే కాదు! మీ విశ్రాంతికాలం
ఆనందంగా గడపదల్చుకున్నప్పుడు...
సర్కస్‌సుందరం చూడండి!
ఎన్నిసార్లు చూసినా మళ్లీ చూడాలనిపించే
చిత్రం సర్కస్‌సుందరం

క్షుణ రాజకీయాలు

స్వర్ణకారులవిజయం-కాంగ్రెసులో కలతలు, వామపక్షాలముందడుగు

14 క్యారెట్లకు పైబడిన వన్నెగల బంగారంతో నగలు తయారు చేయరాదన్న నిషేధాన్ని ప్రభుత్వం తొలగించింది.

బంగారు కంట్రోలు ఉత్తర్వుకు వ్యతిరేకంగా మూడేండ్లుగా జరుగుతున్న ఆందోళనకు, ప్రత్యేకించి ఆగస్టు 9 నుండి 25 రోజులపాటు దేశవ్యాపితంగా వేలాది స్వర్ణకారులు సాగించిన నిరాహారదీక్ష, సత్యాగ్రహ పోరాటాలకు ఇదొక విజయం.

కాని పూర్తి విజయం కాదు. బంగారంలో సాగుతున్న దొంగ వ్యాపారాన్ని నిషేధించాలనే పేరుతో మరికొన్ని నిషేధాలను ముఖ్యంగా మూస బంగారాన్ని ఏ రూపంలోనూ ఎవరూ కలిగి ఉండరాదనే నిషేధాన్ని ప్రభుత్వం కొనసాగిస్తున్నది. అలా కలిగి ఉన్నవారు ఒక వ్యవధి లోపల ఆ బంగారాన్ని నగల రూపంలోకి మార్చుకోవాలి.

బంగారంతో దొంగ వ్యాపారం చేస్తున్న వర్గాలు ధనాఢ్యులు. గుత్త పెట్టుబడిదారులు. అంతర్జాతీయ దొంగరవాణాదారుల మూరలతో వీరికి ప్రత్యక్ష సంబంధమున్నది. అలాంటి వారిపై నూటేగా చర్య తీసుకోటానికి బదులు. మూస బంగారాన్ని ఎవరూ, ఏ మోతాదులోనూ కలిగి ఉండరాదని నిషేధించడం దాదాపు ప్రజానీకంపై ఆధికారుల బెదిరింపులకు మాత్రమే ఇది దోహదపడుతుంది.

సామాన్య ప్రజలు కొద్దిపాటి బంగారాన్ని ఏ రూపంలోనైనా దాచుకోవటంలో గల ఉద్దేశం ఆర్థిక భద్రతకు. బంగారం సాయపడుతుందనే నమ్మకంతోనే. రూపాయి విలువ పడిపోతున్నరోజులలో కనీసం కొంత బంగారమన్నా వుంటే ఆక్కరకు వస్తుందనే ఆలోచనతోనే. గుత్తవర్గాలు ఆలాకాక, బంగారంలో పెద్ద ఎత్తున దొంగవ్యాపారం సాగిస్తుంటారు. ఈ విషక్షణను ప్రభుత్వం ఇప్పటికీ గుర్తించడలచలేదు. మూడేండ్ల క్రితం చేసిన అవ్యాప్తపాలైన నిర్ణయాన్ని పూర్తిగా రద్దు చేసుకునేందుకు ఇప్పటికీ వెనుకాడుతున్నది.

ఈ కొద్దిపాటి విజయాన్ని సాధించటానికి సైతం, స్వర్ణకారులు ఎంతటి త్యాగాలు చేయవలసి వచ్చింది? 25 రోజులపాటు దేశవ్యాపిత నిరాహారదీక్షలు, సత్యాగ్రహాలు, అరెస్టులూ! జరిగాయి.

వేలరోజులుగా వివిధ రాష్ట్రాలలో జరుగుతున్న బంద్ ఉద్యమాలు, సెప్టెంబరు 1 న ఢిల్లీలో 1½ లక్షలప్రజలతో జరిగినమహాప్రదర్శన, కాంగ్రెసుపార్టీలో సైతం పెక్కుమంది ప్రజాతంత్రవాదులు ఈ నిర్ణయాన్ని రద్దు చేయవలసిందిగా చేస్తున్న ఆందోళన ఇవన్నీ కలిసి సాధించిన మొదటి పరోక్ష విజయం ఇది.

ఈ నిర్ణయాన్ని తమ ఉదారతకు చిహ్నంగా చిత్రించుకుంటూ, ప్రజలలో ఒక వర్గాన్నైనా ఇంతటితో దేశ వ్యాపిత ప్రజాతంత్ర ఉద్యమం నుండి వేరుచేయగలమని కాంగ్రెసు నాయకత్వం భావిస్తున్నది. పాలకవర్గపార్టీ ఆదినుండీ అనుసరిస్తూన్న పద్ధతే అది. ఎప్పుడో ఒక సౌకర్యం కలిగిస్తే అంతటితో ఆ వర్గం తృప్తిపడి ఊరుకుంటుందని భ్రమిస్తున్నది. అట్టి ఎత్తుగడలు సరవేరేరోజులు గతిస్తున్నాయి.

బలీయమైన జాతీయ, ప్రజాతంత్ర సమైక్య శక్తి, విధ్వంసక కార్మిక, యువ తరగతి రైతు తదితర పీడిత ప్రజానీకం సమైక్య, పోరాటాలు -ఇవి వృద్ధపడి మందుకు సాగినపుడే ఏ మాత్రం విజయమైనా సాధ్యమనే వాస్తవాన్ని ప్రజానీకం గ్రహిస్తున్నది.

కాంగ్రెసు శిబిరంలో విభజన

గత నెలరోజులుగా జరుగుతున్న ప్రజాతంత్ర పోరాటాల ఫలితంగా, కాంగ్రెసు శిబిరంలోకలతలు విభజన గందరగోళం తీవ్రమౌతున్నవి. వామపక్ష ప్రతిపక్షాల మధ్య సమైక్యతక్రమక్రమంగా రూపొందుతున్నది.

బొంబాయి బంద్‌ను నిర్దాక్షిణ్యంగా అణచివేయలేదనే సాకుతో, బొంబాయి నగరానికిచెందిన 16 మంది కాంగ్రెసు సభ్యులు, రాజీనామాలిచ్చి. ఆ తర్వాత ఉపసంహరించుకున్న ఉదంతం ఈ వైరుధ్యాల పెడుగుదలకొక ప్రబల చిహ్నం.

దీనివెనుక చాలా కారణాలున్నాయి.

బొంబాయి నగరంలో కాంగ్రెసుకు పాటిల్ పెద్ద. ఇంతవరకూ అతడు అడింది అటు, పాడింది పాటగా సాగుతున్నది. గత మూడేండ్లలో బొంబాయి నగరంలో వామపక్ష ప్రతిపక్షాలు బాగా బలపడ్డాయి. 1960 తర్వాత ఇంతవరకూ మూడుసార్లు బొంబాయి బంద్‌లు జరిగాయి, ప్రతి సందర్భంలోనూ ఇవి జయప్రదం కావటమేకాక, చాలా క్రమశిక్షణతో ప్రశాంతంగా నిర్వహింపబడ్డాయి. గత ఫిబ్రవరిలో గిర్నీకాంగార్ యూనియన్ ఆధ్వర్యాన, జయప్రదంగా జరిగిన జాతీయ కార్మిక సమ్మెకూడా వామపక్ష, ముఖ్యంగా కమ్యూనిస్టు పార్టీ సంఘటితశక్తి కొనసాగింపు.

వీటన్నిటికీ పాటిల్ పునాదికదలిపోతున్నది. రానున్న ఎన్నికలలో తనమీద భవిష్యత్తు ఏమవుతుందోననే అనుమానం అతడికి ఏర్పడ్డది.

ప్రతిపక్షాల ఉద్యమాలను నిర్దాక్షిణ్యంగా అణచివేసి రక్తపుటేరులు ప్రవహింపచేస్తే తప్ప, తన పెత్తనం కొనసాగదని అతడి భయం. అలా జరిగిన ఫలితం శూన్యమనేది వేరే విషయం. కాగా ప్రజాపునాదిని కోల్పోతున్నపార్టీ కాంగ్రెసు నాయకులు ప్రజాస్వామ్య ఉద్యమాలను తొలగించుటకు నిరంకుశ నియంతృత్వ మార్గాలతో తయారు కావాలని కోరుకుతున్నారనేది మాత్రమే ప్రస్తుతాంశం.

సాధారణ ఎన్నికలు అసలు జరపటం సాధ్యమా అని సందేహం వెలిబుచ్చింది, పాటిల్ సహాయకుడే. బొంబాయిలో కృష్ణ మీనన్‌కు కాంగ్రెసు పార్టీ టికెట్టు ఇచ్చేది లేదని తన జేబుసంస్థ జన బొంబాయి కాంగ్రెసు కమిటీచే తీర్మానం చేయించిందే ఇతడే. గత ఫిబ్రవరిలో జాతీయ కార్మిక సమ్మె సందర్భంలో సమ్మెను భగ్నం చేయటానికి గూండాలను తయారుచేసినది ఇతడే.

రాజీనామాలు చేస్తామని చారంలోజులపాటు బెదరించి చివరకు, ఈ మూడు అంతా తమ రాజీనామాలను ఉపసంహరించుకున్నారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి నాయక్‌తో బొంబాయికాంగ్రెసుకమిటీఅధ్యక్షుడు ఖేర్ చర్చలు జరిపిన మీదట అంగీకారం పుదిరినట్లు ప్రకటన వెలువడ్డది.

ఏమిటా అంగీకారం? తెలియదు. భవిష్యత్తులో తెలిసుంటుంది.

సరిగ్గా ఇలాంటి వివాదం గత మార్చిలో బెంగాల్ బంద్ సందర్భంలో, బెంగాల్ ముఖ్యమంత్రి సేన్‌కు కేంద్రానికి మధ్య జరిగిన విషయం మరచిపోరాదు. సైన్యాన్ని విచ్చలవిడిగా వినియోగించటంతోహాదాని, ప్రధాని ఇందిరా గాంధీ హోంమంత్రి నందాలు ఆనాడు సేన్‌కు సూచించారు. అతి కష్టంమీద, ఒప్పించగలిగారు. అప్పటినుండే అతుల్యఘోష్‌కు, నందాపై ఆగ్రహం కొనసాగుతూ ఉంది.

అవినీతి ఆశ్రిత పక్షపాతం

కాంగ్రెసు నాయకత్వంలో ఇంత కంటె పనులున్నాయి. తమ పదవులను, స్వార్థప్రయోజనాలను, తమ బంధువులు, స్నేహితుల రక్షణకు ఉపయోగించుకొనటమే వీరి వరమావధి. ఇట్టి ఉదంతాలు అనేకం ఇటీవల వెల్లడయ్యాయి.

బిజూ పట్నాయక్ ఒరిస్సా కాంగ్రెసు నాయకులలో ముఖ్యుడు. ఆతడికి సంబంధించిన కొన్ని కంపెనీలు అదాయపుపన్ను ఎగవేసినందున, ఆ కంపెనీల లెక్కలను అదాయపు పన్ను అధికారులు తనిఖీ చేస్తున్నారు. తమ విధిని నిర్వహిస్తున్న పై అధికారులను బెదిరిస్తూ కొన్ని ఆకాశరామన్న ఉత్తరాలు సరఫరా చేయబడ్డాయి. శ్రీ పట్నాయక్ అదృశ్యహస్తం వీటి వెనుక ఉందనటానికి సందేహంలేదు. ఈ వార్త నిజమేనని ఆర్థిక మంత్రి శచిన్‌చౌదరి పార్లమెంటులో వెల్లడించారు. శ్రీ పట్నాయక్ తనను, ప్రధాని ఇందిరాగాంధిని కలుసుకొని ఈ పన్నుల ఎగవేత పరిశీలన త్వరగా ముగినేటట్లు చూడవలసిందిగా కోరినట్లుకూడా ఆయన వెల్లడించారు.

శ్రీ పట్నాయక్‌కు ఎందుకీ తొందర? తనపై వచ్చిన అవినీతి ఆరోపణలన్నిటిని తుడిచివేసినట్లు తిరిగి ఎన్నికల రంగంలోకి ప్రవేశించాలనే గదా?

ఇక ఆర్థిక మంత్రి శ్రీ శచిన్ చౌదరి విషయమేమిటి? ఆతనికంటె ఘనుడు అవటంలన్న అన్నట్లుంది. కలకత్తాలో ఒక న్యాయవాదుల కంపెనీ ఖాతాలను, ఆదాయపు పన్ను అధికారాలు తనిఖీచేశారు. అలా ఎందుకు చేశారనీ సాక్షాత్తు ఆర్థిక మంత్రి తనక్రింది అధికారులను సంజాయిషీ అడిగారు.

అధికారులు పదినిర్వహణలో శ్రద్ధాసక్తులు ప్రదర్శించునట్లు చూడవలసిన ఆర్థిక మంత్రి ఈ పద్ధతిగా జోక్యం కల్పించుకొంటే ఇక అధికారులు ఏంచేస్తారు? ఏదో పొరపాటైందని క్షమాపణ చెప్పుకున్నారు. ఎందుకు యిలా చేశావయ్యా అని పార్లమెంటులో ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే ఆ న్యాయవాదులు తనకు తెలిసిన వారని వారి నిజాయితీ పై తనకు విశ్వాసం గలదని శ్రీ శచీన్ చౌదరిసమాధానం.

ఇదేనా ప్రభుత్వం నడవవలసిన తీరు! ఆర్థిక మంత్రికి ఎవరిపైనగాని వ్యక్తిగత విశ్వాసముంటే ఇక కింది ఉద్యోగులందరూ, అతనిని ఏమీ అనకూడదన్నమాట! వన్ను ఎగవేసిన సోదా చేయకూడదా?

ఆ ప్రతిపక్ష పాత్రానికి అధికార దుర్వినియోగానికి ఇంతకంటే ప్రబలదార్ఢ్యంమరొకటి లేదు. ఆర్థిక మంత్రి తన పదవిని తన మిత్రుల రక్షణకు వినియోగిస్తున్నాడని సుస్పష్టం. ఇలాంటి ఉదాహరణలువెల్లడైనపుడు అవ్యక్తిచేతవెంటనేరాజీనామా ఇప్పించడం ప్రధానమంత్రి బాధ్యత. అలాంటిదేమీ లేకపోగా, ఆర్థికమంత్రి రాజీనామా ఇస్తానన్నా, అక్కరలేదు, నీవు ఉండవలసిందే ననే పద్ధతిలో ఇందిరాగాంధి వ్యవహరిస్తున్నది.

ప్రధానిధర్మపన్నాలు

నెహ్రూప్రాపకంలో నౌరాకంపెనీలైసెన్సు సంపాదించిన ధర్మతేజ ప్రభుత్వ ధనాన్ని 3 కోట్లమేరకు స్వాహా చేశాడు. ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసునాయకుడు సి. బి. గుప్తాపోషకుడైన రాంరతన్‌గుప్త అను కోటీశ్వరుడు లక్షలమేరకు పన్నులు ఎగవేస్తే, అవి కోర్టుద్వారా వసూలు చేయలేక కేంద్ర ప్రభుత్వం కేసును ఉపసంహరించుకున్నది.

దర్మతేజతో సంబంధమున్న ఒక కంపెనీపై ప్రధాని ఇందిరా గాంధికి వాటాలున్నాయని యస్. యన్. పి. సభ్యుడు రాజ్‌నారాయణ ఆరోపణచేశారు.

ఇలాఆరోపణ చేసినందుకు విద్యామంత్రి దార్గాఝా రాజ్‌నారాయణ్‌ప్రకటనను సభాహక్కుల తీర్మానానికి నివేదించారు. తీరా పర్యవసించిచూస్తే తీగ కదిలితే డొంక అంతా కదులుతుంటే మోనని అనుమానం ఆయనకు కలిగింది, దాంతో హక్కుల తీర్మానాన్ని పరమపదిగా, ఒక ప్రజాస్వామ్యయ ఆర్థిక రాజకీయ కార్యక్రమ ప్రాతిపదికపై ఎన్నికలలో పోటీచేసి. వీలైనన్ని రాష్ట్రాలలో కాంగ్రెసుపార్టీని అధికారంనుండి తొలగించేందుకు ప్రయత్నిస్తున్నది వామపక్ష సంఘటన.

మొదటిది పదవీ వ్యామోహానికి తార్కాణం కాగా, రెండవది సూత్రబద్ధ సంఘటనకు చిహ్నం.

ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ప్రజాపోరాటాలు తీవ్రమౌతున్నకొద్దీ కాంగ్రెస్ పార్టీలో విభేదాలు, విభజనలు హెచ్చినకొద్దీ, పైవాస్తవాన్ని మభ్యపరచటానికి కాంగ్రెసు నాయకులు శతధా ప్రయత్నిస్తున్నారు.

కాగా, ఈ మోసపు ప్రచారంలో నిజాలకాన్ని నేడు భారతప్రజ సరితంగా గ్రహిస్తున్నది. ఈ ప్రచారానికి తగుపీఠి మాటలలోనూ కాగా. ఆచరణలోనే సమాధానం యివ్వటానికి సిద్ధ మౌతున్నది.

—— బలరామమూర్తి

చైనా నాయకుల సోవియట్ వ్యతిరేకత

(1 వ పేజీ తరువాయి)

తప్పదనికూడా చైనా నాయకులు ఆందన వేసుకుంటున్నారు.

పెకింగులోని సోవియట్ రాయబార కార్యాలయం ఎదుట రెడ్‌గార్డులు ఇటీవల జరిపిన 72 గంటల ఆనమతి ప్రదర్శన సందర్భంలో యిచ్చిన నినాదాలు పరిశీలిస్తే సోవియట్‌సౌహార్ద సంబంధాలతెగతెంపులను చైనా నాయకులు కాంక్షిస్తున్నారని వెల్లడౌతున్నది.

ఉదాహరణకు "రెడ్‌గార్డులు" చేసిననినాదాలలో విప్లవానికి నిలయమైన దేశం రివిజనిస్టులను ఇంకెంత మాత్రం సహింపజాలదు అన్నది ఒకటి. ఈ నినాదం చైనా నాయకుల అంతర్యాన్ని వెల్లడిస్తున్నది.

వైరాన్ని కోరుతున్న చైనా నాయకులు

ప్రాగ్, సెప్టెంబరు 2

సోవియట్ యూనియన్, తదితర కమ్యూనిస్టు పార్టీలతో సంబంధాలను పూర్తిగా తెగతెంపులు చేసుకొనడానికే చైనా నాయకులు సోవియట్ వ్యతిరేక ప్రచారాన్ని తీవ్రతరం చేస్తున్నారని జెకోస్లోవేకియా కమ్యూనిస్టు పార్టీ పత్రిక 'రూడీప్రావో' నేడు విమర్శించింది.

అభిప్రాయ భేదాలను తొలగించుకొనడానికి సోవియట్ కమ్యూనిస్టుపార్టీ జరిపిన ప్రయత్నాలకు, చైనా నాయకులు ఏ మాత్రం సుముఖత వ్యక్తంచేయలేదని, పైగా వారు తమ సోవియట్ వ్యతిరేక ధోరణిని తీవ్రతరం చేశారని ఆ పత్రిక విమర్శించింది.

వియత్నామ్‌లోను, ఇతర ప్రాంతాలలోను అమెరికన్ సామ్రాజ్యవాదులు సాగిస్తున్న దుర్మార్గచర్యలను నిరోధించడానికి కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యత అవసరం సరితం అధికమైన తరుణంలో చైనా నాయకులు ఈ పని చేస్తున్నారని ఆ పత్రిక వివరించింది

చైనా కమ్యూనిస్టుపార్టీ ప్రపంచంలోని మిగతా కమ్యూనిస్టుపార్టీలతో సంబంధాలను పూర్తిగా తెగతెంపులు చేసుకోవడం ప్రపంచ కాంక్షికాగాని, ప్రపంచకమ్యూనిజానికిగాని, వియత్నామ్ ప్రజలకు గాని, చివరకు సోషలిస్టు రాజ్యమైన చైనాలో అధికారంలోవున్నవారికి గాని ఎంతమాత్రం రోద్యపడబోదని ఆ పత్రిక హెచ్చరించింది.

చైనాలో కొత్తగా ఏర్పడిన 'రెడ్‌గార్డు'లు వారిని నడుపుతున్నవారి సోవియట్ వ్యతిరేక స్వభావం స్పష్టమవుతున్నదని పెకింగ్‌లోని సోవియట్ రాయబార కార్యాలయ భవనం గోడలనిండా 'రెడ్‌గార్డు'లు సోవియట్ వ్యతిరేకనినాదాలను రాశారని టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

పెకింగ్‌లోను తమ దౌత్య ఉద్యోగులను రెడ్‌గార్డులు వేధిస్తున్నందుకు తీవ్ర నిరసన తెలుపుకూ, హంగ్రీ జర్మనీ ప్రభుత్వం చైనా ప్రభుత్వానికి పంపిన అధికారిక పత్రాన్ని 'ప్రావ్దా' ప్రకటించింది. అలాగే 'రెడ్‌గార్డులు' సోవియట్ వ్యతిరేక చర్యలను నిశితంగా అంకిస్తూ ఉదుగ్యే కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రకటించిన వ్యాసాన్ని మాస్కో ఆ పత్రిక ప్రచురించింది.

చైనా కమ్యూనిస్టుపార్టీలో విభేదాలపై శ్రీ ఆర్. కె. నెహ్రూ వ్యాఖ్య

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3

చైనాలో రెడ్‌గార్డు ఉద్యమానికి మూలం చైనా కమ్యూనిస్టుపార్టీలో తలఎత్తిన విభేదాలేనని పెకింగ్‌లోని భారతరాయబారి శ్రీ ఆర్. కె. నెహ్రూ 'ఐ. పి. ఎ.' విలేఖరితో ముచ్చటిస్తూ పేర్కొన్నారు.

అభివృద్ధిచెందే సమాజంలో అభిప్రాయ భేదాలు తప్పనిసరి అని ఆయన అన్నారు.

చైనా కమ్యూనిస్టుపార్టీలోని విభేదాల స్వభావమేమిటో స్పష్టంగా తెలియకపోయినా ఆ పార్టీలో 'మితవాద' 'తీవ్రవాద' శక్తులు వున్నట్టు స్పష్టమవుతున్నదని ఆయన వివరించారు.

చైనా కమ్యూనిస్టుపార్టీలో ముందుముందు మరికొన్ని గందరగోళాలు తప్పవని, వాటి ప్రభావంవల్ల ప్రమాదంపట్ల చైనా పై ఖరీదీలో పెద్ద మార్పు సంభవమని శ్రీ ఆర్. కె. నెహ్రూ అభిప్రాయం వ్యక్తంచేశారు.

రెడ్‌గార్డు ఉద్యమం కొత్తదేమీ కాదని ఇంతకుముందు ఇలాంటి ఉద్యమాలు మూడు చైనాలో వచ్చాయని, అయితే ఆ మూడు ఉద్యమాలు ఇంత తీవ్రరూపంలో మాత్రం జరగలేదని ఆయన వివరించారు.

బంగాల్ లేఖ

ప్రజాపోరాటాలతో కుతకుత లాడుతున్న బెంగాల్ రాష్ట్రం

దుర్గాపూర్ ఉక్కు పరిశ్రమ కేంద్రంలో ప్రారంభించి, రాష్ట్రం చివరన వున్న దార్జిలింగ్ లేబూకు తోటల ప్రాంతంవరకూ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రమంతా కార్మిక సమ్మె పోరాటాలతో కుత కుత లాడుతూ వుంది. ప్రభుత్వం సర్వత్రా తన నిర్బంధ విధానాన్ని ప్రయోగిస్తూ వుంది.

కాల్పులు, లాఠీచార్జీలు, బాష్పవాయువు ప్రయోగాలు, నిత్యకృత్యంగా వున్నాయి. అయినా కార్మికుల పోరాటదీక్షలో మాత్రం యించుకన్నాత్రం సడలింపులేదు. (ఈ రెండు సమ్మె పోరాటాలు యీ దరిమిలా పరిష్కారమైనవి. సం॥)

ఆగస్టు 22 నుండి దార్జిలింగ్, డూవర్స్ తరాయ్, జల్పాయ్‌గురి మొదలైన పాంతాల్లో తేయాకు తోటలో పనిచేస్తున్న మొత్తం రెండు లక్షల యాభయివేలమంది కార్మికులు కనీస వేతనాల సమస్యపై నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఈ తోటల్లో మొత్తంగా పని స్తంభించి పోయింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పంజాబ్ పోలీసుల్ని రంగంలోకి దించింది. వాళ్ళు 25 వ తేదీన దార్జిలింగ్ జిల్లా, దుకూరియా డివిజన్‌లోని టుంగ్‌సూన్ తోటల్లో కాల్పులు జరిపి ఒక కార్మికుణ్ణి చంపివేశారు. మరో ముగ్గుర్ని తీవ్రంగా గాయపరిచారు.

కరువుభత్యం సమస్య

కరువుభత్యం సమస్యమీద పశ్చిమబెంగాల్ లోని యజమానులకూ, కార్మికులకూ మధ్య వివాదం చాలా రోజులుగా నలుగుతున్నదే. 1957 లో ఏర్పాటయిన కనీస వేతనాలకమిటీ జీవన వ్యయ సూచీ పెరుగుదలను బట్టి కరువుభత్యం చెల్లించాలని సిఫారసు చేసింది. డోవర్స్ తోటల ప్రాంతంలో పాయింటుకు రోజుకు రెండుపైసల చొప్పున, దార్జిలింగ్ పాంతంలో 4 పైసలచొప్పున కరువుభత్యం పుంచాలనేది కమిటీసిఫారసు. గతనెల పశ్చిమ బెంగాల్ రాష్ట్రప్రభుత్వం ఈ సిఫారసులను అమలు జరిపే పని లేదని తోటల యజమానులు భీష్మించారు. ఇందుకు నిరసనగా కార్మికులు గత సంవత్సరం ఆగస్టు రెండవతేదీన ఒకరోజు నిరసనసమ్మె చేసి, నిరవధిక సమ్మెకు నోటీసు యిచ్చారు. ఇంతలోనే భారత పాక్ సంఘర్షణ ముంచుకు రావడంతో అప్పటికి అది నిలిచిపోయింది. కార్మికులు సమ్మె నోటీసు ఉపసంహరించుకున్నారు. ఆ తరవాతకూడా యీ సమస్యను పరిష్కారం చేసేందుకు అటు యజమానులుగాని, ప్రభుత్వంగానీ చేసేందేమీ లేదు.

ఎట్టకేలకు గేజ్ బోర్డు నివేదిక బయటపడింది. అది కొండనుతవ్వి నల్లిని పట్టినట్టు ఎలుక వందంలా వుంది. మూల వేతనాన్ని 19.15 పైసల మొత్తం హెచ్చుంచాలని ఆ బోర్డు సిఫారసుచేసింది. కరువుభత్యంగురించి బోర్డు మెదలలేదు. గేజ్‌బోర్డు సిఫారసును అంగీకరిస్తే రోజుకు పెరిగే జీతం 21 పైసలు మాత్రమే.

యజమానుల మొండితనం, నానాటికి ధరల పెరుగుదలతో కార్మికుల పరిస్థితి నానాటికి దుర్భరం కానారంభించింది. ఐ. యన్. టి. యు. సి కి అనుబంధంగల తేయాకు యూనియన్ బలాన్ని సమ్మెనిగ్రహపడుతున్నదే. పి. ఐ. టి. యు. సి. యు. టి. యు. సి. హెచ్. యం. యస్, గూర్ఖాలీగ్‌కు అనుబంధంగావున్న యూనియన్‌లు ఐదూ ఒక సంయుక్త కార్యాచరణ కమిటీ నేర్పాటు చేశాయి. కరువుభత్యం సమస్యపై కనీస వేతనసంఘం సిఫారసును ప్రభుత్వంచేత, యజమానులచేత ఒప్పింప జేసేటందుకు యీ కమిటీ చేసిన కృషి ఫలించలేదు. ఫలితం, సమ్మె అనివార్యమైంది, కార్మికుల కుటుంబాలకు, వారిపై ఆధారపడి వున్నవారికిగూడా చౌకగా రేషన్ సరుకుల సరఫరా, తమకు ప్రావిడెంటుఫండు, గ్రాట్యుటీ పథకాల వర్తింపూ. పెంచిన పని భారాలు తగ్గింపూ యివీ కరువుభత్యం కాక కార్మికులు ఆసనంగా కోరుతున్న కోర్కెలు. సమ్మె ప్రారంభం కాగానే కొన్ని తోటల యజమానులు తిండిగింజలు అమ్మే రేషన్ దుకాణాల్ని పూర్తిగా మూసివేశారు.

రాష్ట్ర సంగ్రామ్ సమితి ఈ సమ్మెపట్ల సంఘీభావ సూచకంగా 25 వ తేదీన రాష్ట్రమంతటా ప్రదర్శనలు జరిపించింది. ఈనాన సభలో ప్రతిపక్షాలన్నీ సమ్మెదారులపై కాల్పుల్ని నిరసించాయి. కార్మికులే హింసా చర్యలకు దిగుతున్నారనీ, వారు అలా చేసే చర్యలంతం కాల్పులు తప్పవని కార్మికమంత్రి చవాయిండజూచారు. ప్రతిపక్షాలన్నీ ఒక్కుమ్మడిగా నిరసన తెలపడంతో వెనక్కుతగ్గి ఆయన తన వ్యాఖ్యను విరమించుకొనక తప్పలేదు.

ప్రదర్శనలు, బైఠాయింపులు

నిరసన ప్రదర్శనలకు అలవాలమైన బెంగాల్ అనే అర్థం వచ్చేలా కలకత్తా దినపత్రిక ఒకటి యీ వారం ఒక శీర్షిక ప్రచురించింది. ఇదియదార్థం. ఇందులో సూక్ష్మాతిశయోక్తి లేదనిపించింది. 27 వ తేదీన కలకత్తాలో బస పెద్ద ప్రజాప్రదర్శనలు జరిగాయి. విశ్వవిద్యాలయాలు, కళాశాల అధ్యాపకులు, ఆ సంస్థలకుచెందిన ఇతరఉద్యోగులు, పారిశ్రామిక సంస్థలకు చెందినవారూ, పెద్ద ఎత్తున పాఠశాలల పంతుళ్లూ, వ్యాపార గుమాస్తాలు రకరకాల కోర్కెలకోసం ప్రదర్శనలు జరిపారు. సెంకండరీ స్కూళ్ళ ఉపాధ్యాయులు శాసనసభ భవనం ముందు వన్నెండు గంటలపాటు బైఠాయింపు జరిపారు. ఒక పక్షంరోజులుగా సాగుతున్న స్వర్ణకారుల ఆందోళనను యీ ప్రదర్శనలు రోజుకొనసాగినవి.

21-22 తేదీలలో రాష్ట్రమంతటా ప్రభుత్వ కార్యాలయాలున్న ప్రతి చోటా ప్రభుత్వ ఉద్యోగులు బైఠాయించారు. రాష్ట్ర రాజధానిలో రాజభవనముందు 40 వేల మంది ఉద్యోగులు బైఠాయించారు. కరువుభత్యాన్ని, జీవన వ్యయసూచికతో జతపరచాలనీ, రాష్ట్రమంతటా రేషనింగ్ ప్రవేశపెట్టాలనీ, ధరల్ని అదుపులో పెట్టాలనీ, రక్షణ ట్రేడ్ యూనియన్ హక్కులపై ప్రభుత్వ దాడులు విరమించబడాలనీ వారు డిమాండు చేశారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులూ, శాసన సభ్యులూ వీరి కోర్కెలపట్ల తమ సానుభూతి వ్యక్తంచేశారు.

ఈ ఉద్యోగులు సెప్టెంబర్ 13 వ తేదీ కరకు ప్రభుత్వానికి గడువిచ్చి ఆలోగా తమ కోర్కెలు మన్నించకపోతే ఆ రోజున సామూహిక సెలవుల రూపంలో ఆందోళనకు ఉపక్రమించగలమని ప్రకటించారు.

గ్రామీణ ప్రాంతాలలో

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లోనూ ప్రజా ఆందోళన ఉధృతంగానే వుంది.

బంకూరా జిల్లా పరిసరంలో మిగులు ప్రాంతం అయిన అక్కడ దిన్యం కిలో 2 రూపాయలకు అమ్ముతున్నారు. రేషనింగ్ సక్రమంగా అమలు జరగడంలేదు. ప్రభుత్వం సేకరించిన ధాన్యంపోగా మిగతా దంతా మిల్లర్ల, నిల్వదారుల గోదాముల్లో చిక్కుపడిపోయింది. ఈ పరిస్థితిలో 12 వ తేదీన జిల్లా అంతటా కమ్యూనిస్టుపార్టీప్రజా ప్రదర్శనలకు పిలుపిచ్చింది. ఆరోజున జిల్లా అంతటాసాధారణగ్రామీణప్రజానీకంతోబాటు చిన్నచిన్న పరిశ్రమలకార్మికులు రూపాయిమల లోకివచ్చారు. జిల్లాఅంతటా ప్రభుత్వ కార్యాలయాల్లో పనిపూర్తిగా స్తంభించిపోయింది. రేషనింగ్ పద్ధతిని యిప్పుడున్న మేరకు క్రమ పద్ధతిలో అమలు జరిపిస్తామని జిల్లా మేజిస్ట్రీటు హామీ యిచ్చారు.

డాంగే పర్యటన

దారత కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షులు శ్రీ డాంగే 20-21 తేదీల్లో బర్ద్వాన్‌జిల్లాలో పర్యటించారు. బర్ద్వాన్, అసన్‌సోల్, దుర్గాపూర్ కేంద్రాల్లో పెద్ద పెద్ద బహిరంగసభల్లో ప్రసంగించారు.

ఆయన ఉక్కు పరిశ్రమకు కేంద్రమైన దుర్గాపూర్‌ను సందర్శించి దుర్భరపరిస్థితులకు తోడ్పడ్డ అర్పించారు.

దేశ ప్రజల ఐక్య పోరాటాల ఫలితంగా అమరవీరుల ఆత్మత్యాగాలఫలితంగాలభించిన దేశస్వాతంత్ర్యాన్ని, అధికారంలో తిష్ఠవేసిన 'అబ్బులు' కొందరు అమెరికన్ సామ్రాజ్యవాదానికి తాకట్టు పెడుతున్నారు అని శ్రీ డాంగే బర్ద్వాన్ సభలో చెప్పారు.

శ్రీ సోమనాథ లాహిరీ రాష్ట్రంలో యిటీవల వచ్చిన రాజకీయ పరిణామాలను సమీక్షిస్తూ హెచ్చరించారు.

బంగ్లా కాంగ్రెస్ యేర్పడకముందు కాంగ్రెస్ వాడుల్లో సైతం జాతీయ ప్రజాస్వామ్యపు మొగ్గలూ వస్తున్నట్టు ఆయన హర్షించారు

గుంటూరులో

ధరల పెరుగుదలపై వివిధ రాజకీయ పక్షాల ఆందోళన

గుంటూరు, సెప్టెంబరు 2

గుంటూరు పట్టణంలోని వివిధ రాజకీయ పక్షాల నాయకులు, ప్రతినిధులు నిన్న మున్సిపల్ కౌన్సిలు హాలులో మున్సిపల్ కౌన్సిలు చైర్మన్ శ్రీ కనకాచార్యుల అంకక్ష్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో తమ ఆందోళనను వ్యక్తం చేశారు.

సమావేశ ప్రాముఖ్యతను, ఉద్దేశాలను జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ చెంబూరి నాగేశ్వరరావు వివరించారు.

ధరల పెరుగుదల కారణంగా పరిస్థితి అశాంతిగా రూపొందుతున్నదని దీని, నివారణకు వివిధరాజకీయ పక్షాల అభిప్రాయసేకరణకు ఈ సమావేశం ఏర్పాటుచేయబడిందని ఆయన తెలిపారు.

కమ్యూనిస్టుపార్టీ నాయకులు, శాసన సభ్యులు శ్రీ కనపర్తి నారాయణ ప్రసంగిస్తూ, శాంతి భద్రతల వాతావరణాన్ని సృష్టించడం ప్రభుత్వ బాధ్యత అని, ధరల పెరుగుదలకు ప్రధాన కారణం రూపాయి విలువ తగ్గింపు, అధిక పన్నులని తెలిపారు.

జనసంఘం నాయకులు శ్రీ జాఫూరి యజ్ఞనారాయణ మాట్లాడుతూ, ధరల పెరుగుదలకు కారణం అశాంతి శక్తుల పాత్ర, పన్నుల విధానంలోని లోపాలని అన్నారు.

ధరల పెరుగుదల గుంటూరు పట్టణానికి మాత్రమే గాక యావత్ భారత దేశ సమస్య అని, గనుక ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించడానికి పూనుకోవాలని ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ మల్లయ్య లింగం విజ్ఞప్తి చేశారు.

సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకులు శ్రీ తుర్లపాటి సత్యనారాయణ ప్రసంగిస్తూ ధరల పెరుగుదల నరికట్టడంద్వారా ప్రజలలో శాంతి వాతావరణాన్నినెలకొల్పాలని, అవసర వస్తువులను పేద ప్రజానీకానికి కనీస ధరలకు అందించాలని చెప్పారు.

పట్టణ మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ వై. కోటేశ్వరరావు మాట్లాడుతూ పేద ప్రజలు కనీస జీవితావసర వస్తువులైన బియ్యం, మిరపకాయలు, చింతపండు మొదలైన వాటిని కూడ కొనగలేని చేయలేని స్థితిలో వున్నారని. వీటిని సక్రమ పంపిణీ చేసేందుకు కార్యక్రమాన్ని రూపొంద

కిసాన్‌సభను ఎదుర్కొంటున్న వాస్తవాన్ని గుర్తించని శ్రీ ఎ. కె. గోపాలన్

కేంద్ర కిసాన్ కౌన్సిల్ అధ్యక్షుని లేఖకు శ్రీ జడ్. ఎ. అహమ్మద్ జవాబు

సంస్థ ఐక్యతను అన్ని మార్గాల ద్వారా రక్షించటమే తమ లక్ష్యమని స్పష్టీకరణ

అవగాహనలోనే కేంద్ర కిసాన్ సభ్యులమైన మాలో కొందరం అఖిల భారత కిసాన్ సభాధ్యక్షులు శ్రీ ఎ. కె. గోపాలన్‌కు బహిరంగ లేఖ వ్రాశాం. 1961-62 నాటికిసాన్ సంఘాలను పునరుద్ధరించాలని ఇటీవల కేంద్ర కిసాన్ కౌన్సిలు చేసిన తీర్మానాన్ని యావత్ సమస్యనూ, మేము ప్రతిపాదించిన ప్రత్యామ్నాయ సూచనలనూ తిరిగి ఆలోచించేవరకూ వాయిదా వేయాలని ఆ లేఖలో కోరాం.

ఇప్పుడా లేఖకు శ్రీ గోపాలన్ జవాబిచ్చారు. ఆ జవాబులో మా వాదనలను ఆయన పెడచెవిని పెట్టడమేగాక, ఆయనా ఆయనపార్టీవారు జైలులో ఉండగా కిసాన్ సభను మా పార్టీవశం చేసుకోవాలని ప్రయత్నించిందని మమ్మల్ని నిందించేవరకుపోయారని చెప్పడానికి విచారిస్తున్నాం.

ప్రత్యారోపణ చేయాలనే ఉద్దేశ్యంతో మేము ఆయనకు జవాబివ్వడం లేదు శ్రీ గోపాలన్ ఏమిచెప్పినా, కిసాన్ సభ సంస్థలో సంక్షోభం సామరస్య వాతావరణాన్ని నిలబెట్టాలనేదే మా తీవ్ర ఆకాంక్ష.

వాస్తవ విషయాలను గమనించాలి

ఇందుకు సంబంధించిన వారంతా, కొన్ని వాస్తవ విషయాలను ఖచ్చితంగా ఉన్నదున్నట్లుగా గమనించాలి. ఏ పక్షంవారూ వక్రభాష్యం చెప్పడాన్ని అనుమతించరాదు.

శ్రీ గోపాలన్ వాదనలోని ప్రధాన వాదనంతా "కిసాన్ సభ నాయకులలో కార్యకర్తలలో కొంతమంది జైలులో వున్నపుడు" మా పార్టీ ఆయన మాటల్లో "పోటీ మహాసభలను" ఏర్పాటు చేసిందనీ "పోటీ సంఘాలను" పెట్టిందనీ, ఈ ధోరణిని అవలంబించిన ఆయన ఇంకా ఇలా అంటున్నారు: "మీ లెక్క ప్రకారం, మీ ముగ్గురెంకొల్పిన పోటీ సంఘాలను గుర్తించకపోవడం దుష్ట వ్యతిరేకం, అనుచితం, విచ్ఛిన్నకరం." చివరికి ఆయన స్వవర్గం ఇలా ప్రకటించుకున్నారు:

"కిసాన్‌సభ సభ్యులంతా జైళ్లలో బయట ఉన్నపుడు. అందరూ పనిచేయగల్గిన స్థితిలో ఉన్నప్పుడు, అలాంటి పోటీసంఘాలు ఉనికిని ఇంకా కొనసాగించడాన్ని కేంద్ర కిసాన్ కౌన్సిల్ అనుమతించ జాలదు..."

ఈ సమస్యపట్ల శ్రీ గోపాలన్ మొత్తం ధోరణంతా దురభిప్రాయంతో కూడుకొని ఉన్నదనీ, పట్టువిడుపులు లేనిదనీ, పాక్షికమైనదనీ సుస్పష్టమే ఈ కాలంలో మా చొరవతో జరిపిన ప్రతి రైతు మహాసభా "పోటీ మహాసభ"యే. ఆ మహాసభలో ఎన్నుకోబడిన ప్రతి సంఘమూ "పోటీసంఘమే." ఈ పరిస్థితి వాస్తవమనికాని, నిబంధనావళికి అనుగుణమైనదని కాని మేమంగీకరించబోము.

పైన పేర్కొన్న సంఘాలు "పోటీ సంఘాలు"గా ఏ భావంతో పేర్కొంటున్నారు? వేటికి అవి పోటీ సంఘాలు? ఏ విధంగా అవి నియమావళికి వ్యతిరేకమైనవి? ఏ విధంగా విచ్ఛిన్నకరమైనవి? నియమావళిలో ఏ సూత్రాలను ఉల్లంఘించారు? ఎవరు ఆ సంఘాలను పెట్టారు? మొదలైన ప్రశ్నలకు సమాధానాలను ఖచ్చితంగా సరిగా నిర్ణయించాలి.

గత కొద్ది సంవత్సరాలలో ఈ విషయానికి సంబంధించిన ఆ యా పక్షాల లోని ప్రత్యేక పరిస్థితులను వివరంగా పరిశీలించడానికి ఈ సమస్యలు అవకరమౌతున్నాయి. ఈ పరిణామాలను గురించి అందనా వేయడానికి కేంద్ర కిసాన్ కౌన్సిల్ కాస్తయినా ప్రయత్నం చేసిందా? అలా చెయ్యకపోగా, "వివాదమున్న సంఘాలను చట్టబద్ధమైన వాటిగా, సక్రమంగా ఏర్పడినవాటిగా కేంద్ర కిసాన్ కౌన్సిల్ అంగీకరించజాలదు" అని తొందరపాటు తీర్మానం ఒకటి చేసింది.

ప్రతి సందర్భంలో వివాద స్వభావం ఎలాంటిది? వివాదానికి ఆధారం ఏమిటి? ఆ వివాదంవల్ల సంఘ విషయంలోకల్గిన ఫలితాలేమిటి? మొదలైన వాటిని గురించి తెలుసుకోడానికి ఏమైనా ప్రయత్నం జరిగిందా? ఏ పక్షానిది తప్పు, ఏపక్షానిది ఒప్పు అనే విషయాన్ని నిశ్చయించడానికి ఏమైనా ప్రయత్నం జరిగిందా?

అలాంటి విచారణ ఏదీ చేయకుండానే కేంద్ర కిసాన్ కౌన్సిల్‌లోని మెజారిటీ సభ్యులు, చెప్పుకోతగినంతబలమైన మైనారిటీ తీవ్రంగా ఎదిరించుతున్నప్పటికీ, మైనచెప్పిన తీర్మానాన్ని ఆమోదించడం నిరంకుశ నియంతృత్వధోరణిని ప్రదర్శించడానికి సమానమే.

ఈ పరిస్థితిలో ఆ తీర్మానాన్ని మేము వ్యతిరేకించడం ఎలాతప్పు? వచ్చిన విమర్శలన్నింటినీ కేంద్రకిసాన్ కౌన్సిల్‌ముందుంచి అందుకు సంబంధించిన సంఘాలు తమ తమ అభిప్రాయాలను తెలియ చేసేందుకు అవకాశ మిచ్చివరకు ఈ విషయంపై తుది నిర్ణయం వాయిదా వేయాలని మేము ఎంతో న్యాయమైన సూచనను చేసాం. కాని ఈ సూచనను మెజారిటీ అప్పుడే తిరస్కరించింది.

కేంద్ర కిసాన్ కౌన్సిల్ ఇప్పుడు రద్దుచేయ తలపెట్టిన రైతుసంఘాలు, సక్రమంగా జరిగిన రైతు మహాసభలలో నియమావళి కనుగుణంగా సవ్యంగా ఎన్నుకోబడినవే ఈవాదానకు శ్రీ గోపాలన్ అభ్యంతరం తెలియ చేస్తున్నారు. వారు రంగంలో లేనప్పుడు రైతుసంఘాలను మామూలుగా పనిచేసేటట్లు చూడం, వారి దృష్టిలో మేం చేసిన గొప్పనేరం.

పైన చెప్పిన రైతు మహాసభలను ఏర్పాటు చేసింది, ఎవరో కొందరువ్యక్తులుకాదు, ఏవో కొన్ని అడ్‌హాక్ కమిటీలూ కాదు 1961-62 లో ఎన్నుకోబడిన రైతు సంఘాలే ఆ రైతు మహాసభలను ఏర్పరచాయి ఆ మహాసభలలో కిసాన్‌సభ సభ్యులందరూ, కార్యకర్తలందరూ తమతమ రాజకీయ పార్టీలేవైనప్పటికీ పాల్గొనవచ్చు అనేక రాష్ట్రాలలో శ్రీ గోపాలన్ పార్టీకి చెందిన కిసాన్‌సభ కార్యకర్తలు బుద్ధిపూర్వకంగా ఈ రైతు మహాసభలను బహిష్కరించారు తాము వేరే మహాసభలను జరిపి వేరే సంఘాలను ఎన్నుకొన్నారు వాస్తవానికి ఇవే పోటీసంఘాలు. కాని పైనచెప్పిన ఈ వాస్తవ విషయాలేవీ వారిదృష్టిలో ప్రాముఖ్యమైనవికావు.

అసలు విషయం ఏమంటే, మా పార్టీకి ఖచ్చితమైన మెజారిటీ ఉన్న రైతు సంఘాలపట్ల, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీకి చెందిన కిసాన్‌సభ నాయకులు పూర్తి అసహనాన్ని పెంపొందించుకొన్నారు.

అలాంటి రైతు సంఘాలలో వారి కార్యకర్తలను కోల్పోకుండా చేసుకోవాలని మేము చేసిన సూచనను వారు తిరస్కరించారు. తమ స్వంతపార్టీ వారు, వారి సంఘాలూ లేవనెత్తిన కొన్ని వివాదాంశాలను ఆధారం చేసుకొని మొత్తంగా వాటిని నిషేధించడానికి నిశ్చయించారు.

తమ పార్టీవారు జైళ్లలో ఉండగా కిసాన్ సభను వశపరచుకోవాలని మేము ప్రయత్నించినట్లు శ్రీగోపాలన్ మమ్మల్ని నిందించుతున్నారు. ఈ ఆరోపణ పూర్తిగా తప్పనీ ఆధార రహితమనీ సుస్పష్టంగా వారివి నలుచుకోలేదు, కాని కొన్ని వాస్తవాలు నిరాకరించడానికి వీలులేనివి.

కిసాన్ సభను వశం చేసుకోవాలని మేముభావించినట్లయితే, మేంసులభంగా కేంద్ర కిసాన్ కౌన్సిల్‌ను సమావేశపరచ వలసినంత మంది సభ్యులలో రిక్విజిషన్ తీర్మానాన్ని ప్రతిపాదించి ఉండేవాళ్ళం. అలా సమావేశమైన కిసాన్ కౌన్సిల్‌లో నిర్మాణ సంబంధమైన నిర్ణయాలు చేసిఉండే వాళ్ళం. అఖిలభారత కిసాన్‌సభ కేంద్రాన్ని నెలకొల్పి యుండేవాళ్ళం.

అఖిలభారత కిసాన్‌సభ కేంద్రం పనిచేయకపోవడం మూలంగా క్రింది స్థాయిలలో ఉద్యమం అభివృద్ధి చెందకుండా తీవ్ర ప్రతిబంధకం ఏర్పడుతున్నప్పటికీ, భవిష్యత్తులో సంస్థ ఐక్యతకు నష్టం కల్గించే ఎలాంటి చర్యనూ తీసుకోరాదనే ఉద్దేశ్యంతో మేం అలాంటి చర్య తీసుకోకుండా నిగ్రహం చూపాం.

మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీకి చెందిన కిసాన్‌సభ కార్యకర్తలు, నాయకులు మా చొరవతో జరిపిన రైతు మహాసభలలో పాల్గొన్నపుడు ఐక్యత, సామరస్యం సద్భావ దోరణిని మేం ప్రదర్శించినట్లు కావలసినంత సాక్ష్యంవుంది.

ఐక్య సంఘాలు

పీహార్, ఆంధ్రరాష్ట్ర కిసాన్ మహాసభలు ఇందుకు ఉదాహరణ. ఈ రెండు మహాసభలలోనూ సంయుక్త రాష్ట్రసంఘాలు ఏకగ్రీవంగా ఉభయపార్టీలకు సంతృప్తికరంగా కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధులు మెజారిటీ ఉన్నప్పటికీ ఎన్నుకోబడ్డాయి.

సంఘ నిర్మాణ విషయమై మేము చేసిన సూచనలు అనుచితమూ, అహేతుకమూ అని శ్రీ గోపాలన్ తమ సమాధానంలో చెప్పారు. ఆయన ఉద్దేశంలో మా సూచనలు అఖిల భారత కిసాన్ సభ క్రమ శిక్షణను, కేంద్ర కిసాన్ కౌన్సిల్ అధికారాన్ని బలహీన పరచుతుందనీ అన్నారు. కేవలం సాంకేతిక, నియమావళికి సంబంధించిన కారణాలలో ఆ సూచనలను ఆయన తిరస్కరించుతున్నారు.

రాజకీయ విభేదాలు, చీలికలు నాయకత్వం కొనసాగుతూనే ఉన్నదనీ, అది తమ అనుభవమనీ శ్రీ గోపాలన్ చెబుతున్నారే అదెక్కడ అనీ మేము ప్రశ్నించుతున్నాం. గత కొంతకాలం సంవత్సరాలలో వాస్తవంగా జరిగిందేమంటే నాయకత్వం విచ్ఛిన్నమై పోవడమే

ఒక ప్రక్క అనేక రాష్ట్రాలలో నిర్మాణ సంబంధమైన వివాదాలున్నాయనీ కేంద్ర కిసాన్‌కౌన్సిల్ తీవ్రమైన క్రమశిక్షణ అమలు పరచాలని చెబుతూనే, మరొక ప్రక్క నాయకత్వం యథాతథంగా కొనసాగుతూ ఉన్నదని సంతృప్తితో మాటాడటం విచిత్రంగా ఉంది.

అఖిలభారత కిసాన్ సభ ఐక్యంగా ఉండాలంటే, పునరుజ్జీవనం కల్గించాలంటే, కిసాన్‌సభ యొక్క ప్రధాన శాఖలు, సాధ్యమైన అన్ని విధాలా ప్రస్తుత వాస్తవ పరిస్థితుల ఆధారంగా సమిష్టిగా పనిచేయడం అవసరం సంఘ నిర్మాణంలో నూతన సమాన ప్రతిపత్తి అవసరం

గత రెండు మూడు సంవత్సరాలలో, అఖిలభారత కిసాన్ సభ కేంద్రం పనిచేయని కాలంలో క్రింది స్థాయిలో జిల్లాల్లోనూ రాష్ట్రాల్లోనూ రైతు ఉద్యమం గమనించతగినంత పునరుద్ధరించబడింది. ఈ పునరుద్ధరణ దేశమంతటా సమానంగా లేకపోయినప్పటికీ అదొక కొత్త దృశ్యం చూపుతోంది. ఆ దశలో క్రింది స్థాయిలో రైతు సంఘాల పునరుద్ధరణ జరిగింది. రైతు పోరాటాలు అభివృద్ధి చెందాయి.

ఉదాహరణకు ఈ కాలంలో దేశంలో వివిధ ప్రాంతాలలో సాగించిన ప్రజా ఉద్యమాలను పోరాటాలను అవి వివిధ రకాలుగా సాధించిన విజయాలను పరిశీలిద్దాం.

* పెంచిన పన్నులను, సిస్తు రేటులను అధిక ధరలను వ్యతిరేకంగానూ, సాగుచేసే యజమాని బంజరు భూములు పంచవలసిందిగానూ, పంజాబ్ కిసాన్‌సభ పెద్ద పెట్టున ప్రజా ఆందోళనను సాగించింది. సాగుచేసేయజమానులైన పేద భూయజమానులు బిర్లాపు కర్మబెట్టాలని చూసిన ప్రభుత్వ దమన వ్యతిరేకంగా ఇటీవల అతిపెద్ద ఉద్యమాన్ని నడిపింది.

ఆహారం, జీతం, పన్నులు పేదభూయజమాని పంపకం. పేదఖర్చు మొదలగు అత్యవసర సమస్యలపైన, బీహార్‌లో కిసాన్‌సభ లక్షలాది రైతులను సమర్థవంతంగా సమీకరించింది. అతిరాహోత్పత్తి కార్యక్రమాన్ని దూరాలోచించటలోనూ అమలు పరచటలోనూ అది చురుకుగా జోక్యం కలుగచేసుకొంది

అనేక మహాసభలు

ఈ కాలంలో కిసాన్‌సభ మూడు రాష్ట్ర మహాసభలు జరిపింది. పేదభూమి వ్యతిరేకంగా మహాసభ, చెరుకు రైతుల మహాసభ. జనవరా (జూట్) రైతుల మహాసభ జరిపింది.

* అత్యవసర అవసరం భూమిపై 25 శాతాన్ని రద్దు చేయాలని, అధిక ధరలను వ్యతిరేకంగా, గ్రామీణ ప్రాంతాలలో ఆహార పదార్థాల కొరతను వ్యతిరేకంగా, నీటిపారుదల ఎక్కువ చేసినందుకు వ్యతిరేకంగా, పంచాయతీ భూములను హరిజనులకు పేదలందరికీ, ఉత్తర ప్రదేశ్ కిసాన్‌సభ లాఖిమ పెద్ద పెట్టున ప్రచారం చేస్తూ వచ్చాయి.

* భూసంస్కరణల కోసం, పంచభూములు దార్ల ఇతర కౌలుదార్ల హక్కులకోసం, గరిష్ట భూపరిమితి పరిధిలో మిగిలిన భూమి పంపకం కోసం, ఇరిగేషన్, డ్రైనేజి సౌకర్యాల కోసం బెంగాల్ కిసాన్ సభ ఆందోళన చేసింది. ఆహారసమస్య, నిరుద్యోగ సమస్యలపై గణనీయమైన వ్యవసాయ కార్మికుల ఉద్యమాన్ని నిర్మించింది.

* కరువు నివారణ కోసమూ, నూతన భూసంస్కరణల చట్టాన్ని సరిగా అమలు పరచాలనీ, ఒరిస్సా కిసాన్‌సభ ఆందోళన చేస్తోంది.

* బంజరు భూముల పంపకం, వాణిజ్య పంటల ధరలు, చేరఖర్చు, పన్నుల పెంపుదల - మొదలైన సమస్యలపై పెద్ద ప్రజా ఆందోళనా కార్యక్రమాలు మహారాష్ట్రలో జరిగాయి.

* వ్యవసాయ ఉత్పత్తిని పెంచడం, రైతులకు సరియైన ఇరిగేషన్, డ్రైనేజి సౌకర్యాలు, ఎరువులు, మంచి విత్తనాలు, రోడ్లు మొదలైన సమస్యలపై ఆంధ్ర కిసాన్ సభ తీవ్రంగా పనిచేసింది.

సమితులు, సహకార సంఘాలు పనిచేసే విధానంలో కూడ కిసాన్‌సభ సమర్థవంతంగా జోక్యం కలుగచేసుకొంది. వ్యవసాయ కార్మికులకు బంజరు భూములను, ఇండ్ల స్థలాలను, ఉపాధికల్పించాలని రాష్ట్ర వ్యాపితంగా ఆందోళన జరుపుకూ వచ్చింది.

* 25 శాతం అదనపు భూమిపై విధించిన వ్యతిరేకిస్తూ, తమిళనాడ్ కిసాన్‌సభ సమర్థవంతంగా ఉద్యమాన్ని నడిపింది.

పేదఖర్చు వ్యతిరేకంగా అది లక్షలాది ప్రజలను సమీకరించింది. తత్ఫలితంగా ప్రభుత్వం ఒక అర్డినెన్సుద్వారా పేదఖర్చును ఉపసంహరించుకోవలసి వచ్చింది. ఇదేమాదిరి భూముల సమస్యను కూడా అది తీవ్రంగా తీసుకొని, దానిపై తగినంత ఆందోళన సాగించింది. ఇదేమాదిరి ప్రాంతాలలో సహాయంకోసం, రెమిషన్ కోసం అది పోరాడింది

* రైతు కుటుంబాలను భూములనుండి పేదఖర్చు చేయడాన్ని, ముఖ్యంగా కొండ ప్రాంతాలలో పేదఖర్చును వ్యతిరేకించుతూ కేరళలో రైతు సంఘ కార్యకర్తలు అనేక పోరాటాలను జయప్రదంగా నడిపారు

ఆహారం, పౌరసరఫరాలు, గ్రామాలలో రేషనింగ్, వాణిజ్య పంటల ధరలు, ఉత్పత్తిని ఎక్కువ చేయడానికి ఇరిగేషన్, డ్రైనేజి ఎరువులు మొదలైన వాటి విషయంలో రైతులకు మంచి సౌకర్యాలు - మొదలైన వాటికోసం వారు తగినంత శక్తివంతమైన ప్రజాఉద్యమాలను నడిపారు.

పుంజుకొంటున్న కిసాన్ సభ

ఈ కాలంలో ఈ అభివృద్ధి, రైతాంగంలో పనిచేయడంమూలాన సహజంగా కిసాన్‌సభ తిరిగి కోలుకొనే దశలో పడింది ఇదివరదాకా నిస్తబ్ధంగా ఉన్న రైతు సంఘాలు క్రమంగా పునరుద్ధరింపబడటం, తిరిగి పనిచేయడం 1964 మధ్య భాగం నుండి అనేక రాష్ట్రాలలో ప్రారంభమైంది.

కొన్నిచోట్ల స్థానిక లేక జిల్లా సంఘాలు మొదట పనిచేయ ప్రారంభించాయి. వాటిమూలంగా ఆ తరువాత రాష్ట్ర సంఘం పునరుద్ధరింపబడి పనిచేయ నారంభించింది. ఇంకా ఇతరప్రదేశాలలో మొదట రాష్ట్ర స్థాయిలో కిసాన్‌సభ నిర్మాణం పునరుద్ధరింపబడింది. ఆ తర్వాత క్రింది శాఖలు తిరిగి పనిచేయ ప్రారంభించాయి.

ఈ పరిణామమే తర్వాత రాష్ట్ర, జిల్లా కిసాన్ మహాసభలను ఏర్పాటు చేయడానికి దారితీసింది. ఈ కాలంలో రైతు సంఘాలచుటూ ప్రజలు సమీకరింపబడటానికి, కొత్త ప్రజా సందలనానికి ఈ మహా సభలు కేంద్రాలయ్యాయి. నియమావళికి ఖచ్చితంగా అనుగుణంగా కొత్తగా చేర్పిన సభ్యత్వంపై ఆధారపడి ఈ మహాసభలు జరిగాయి,

1962 తర్వాత కిసాన్‌సభ సభ్యత్వం చేర్పించడం ఆగిపోయింది. ఇటీవల తిరిగి సభ్యత్వాన్ని చేర్పించడం ప్రారంభమైంది. 5 లక్షల మంది సభ్యులను చేర్పించారు. ఈమహాసభలకు వందలాదిప్రతినిధులు ఉత్సాహవంతులైన కిసాన్‌సభ కార్యకర్తలు పాతవారూ, కొత్తవారూ హాజరయ్యారు. కొత్త కార్యకర్తలను ఎన్నుకున్నారు. ఇవుడు వాటిని కేంద్ర కిసాన్ కౌన్సిల్ రద్దుచేసి తుడిచి పెట్టాలని తలుస్తోంది.

ప్రజా ఉద్యమం ఇలా బలంగా సజీవంగా పెంపొందుకుంటే, నిర్మాణం ముందుకు పోతుంటే, తాము అరెస్టు అయిన తర్వాత అంతా శూన్యమైందనీ జీవితం స్తంభించిపోయిందనీ భావించే కేంద్ర కిసాన్ సభ్యుల కలంపోటుతో అదంతా ఎలా తుడిచి పెట్టడం సాధ్యం.

ఏమైనప్పటికీ ఒక విషయం మాత్రం పొరపాటు అభిప్రాయం కలగకుండా స్పష్టం చేయదలిచాం. కిసాన్ సభలోని మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీకి చెందిన మా సహచరులు ఏమి చెప్పినా, ఏం చేసినా కిసాన్‌సభ్ల సంస్థ అంతరంగిక సంక్షోభాన్ని నిలబెట్టడానికీ, బలపరచడానికీ కష్టపడేవారైన రైతాంగ ప్రయోజనాలను కాపాడేందుకై సాగించే ప్రజా పోరాటాలలో ఐక్యతను ఏర్పరచడానికీ, కిసాన్‌సభ సంస్థలో సహనాన్ని విశ్వాసం, సహనం, సద్భావం పెంపొందించడానికీ, కమ్యూనిస్టుపార్టీకిచెందిన మేము ఓపికగా పట్టుదలగా కృషిచేస్తాం.

రూకా విలువ తగ్గింపు కనీ వినీ యెరుగని అత్యంత విద్రోహ చర్య

దేశానికిది ఏవిధంగానూ ఉపకరించదని స్పష్టీకరణ

రాజ్యసభలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేశ్ గుప్తా నిశిత విమర్శ

"రూకా విలువ తగ్గింపును స్వాతంత్ర్యంవచ్చిన తర్వాత జరిగిన జాతీయ విద్రోహ చర్యలలోకల్లా అతి కళంకితమైనదని నేనంటాను స్వాతంత్ర్యానంతరం జరిగిన ఈ అతి కళంకిత చర్యను దుష్టసలహా ననుసరించి తాను ప్రధానిగా ఉన్నప్పుడు చేశారనే సంగతిని ప్రధాన మంత్రి గమనించుతారను కొంటాను" అని రాజ్యసభలో ఆగస్టు 18 న రూకా విలువ తగ్గింపుపై చర్చను ప్రారంభించుతూ రాజ్యసభలో కమ్యూనిస్టునాయకుడు శ్రీభూపేష్ గుప్తా అన్నారు.

శ్రీ భూపేష్‌గుప్తా తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

ఈ చర్యవల్ల దీర్ఘకాలంవరకు నిలిచే రాజకీయ ఆర్థిక సామాజిక పరిణాలు సంభవించుతాయి. అమెరికాలోని వాషింగ్టన్, న్యూయార్కులలో పథకం వేసుకొని న్యూఢిల్లీలో అమలుజరుపబడిన ఒక సైనిక తిరుగుబాటు తైలో రూకా విలువ తగ్గింపుచేయబడింది. మొట్టమొదటిసారిగా ప్రధాన విధాన సమస్య ఢిల్లీలో గాక వాషింగ్టన్, న్యూయార్కులలో, కాంగ్రెస్ పాలకపక్షపార్టీమైన కాంగ్రెస్ నాయకులతో సంప్రదించిగాక మొట్టమొదటిసారిగా అమెరికాలోని విదేశీయులతో సంప్రతించి నిర్ణయించబడింది.

అందుచేత ఒక్క రాజకీయపార్టీ కూడా తిరిగి ఈ మాటను మరోసారి అంటున్నాను - ఒక్క రాజకీయపార్టీ కూడా, కాంగ్రెసుపాలకూడా పార్టీ స్థాయిలో రూకా విలువ తగ్గింపును సమర్థించలేదు....

రూకా విలువ తగ్గింపు తర్వాత భారత దేశంలోని అనేకమంది వర్తకులు బహిరంగంగా ఈ విషయమై మాట్లాడారు. ప్రకటనలు చేశారు. వారి ప్రకటనలను ఒక సారి తిరగవేస్తే, ఈ రూకా విలువ తగ్గింపును మొట్టమొదటగా అనేకమంది పారిశ్రామిక వేత్తలు వ్యతిరేకించారనేది మీకు తెలుస్తుంది. ఇక ఎలాగూ రూకా విలువ తగ్గింపు జరిగిపోయింది గనుక దేర సారాలు సాగించి దానిని తమకు బాగా ఉపయోగించుకోవాలని చూస్తున్నారు. రూకా విలువ తగ్గింపు తర్వాత వర్తకులు అనే పేరుతో వారు అన్నిరకాల రాయితీలను పొందాలని ప్రయత్నించుతున్నారు. అందుకు సంబంధించిన విషయాలను తర్వాత ప్రస్తావించుతాను. దేశంలో పత్రికాసంపాదకీయాలనుచదివితే, రూకా విలువ తగ్గింపును దాదాపు అన్ని పత్రికలు వ్యతిరేకించిన విషయం మీకు తెలుస్తుంది.

కాంగ్రెస్ అధిష్ఠానవర్గం మౌనముద్ర వహించింది. వార్తా పత్రికలు ప్రతికూల మాట అలాగుంచి అనేకమంది వర్తకులు పారిశ్రామికవేత్తలూబహిరంగంగా ఖండించడమో విమర్శించడమో చేశారు తర్వాత యావత్ దేశమూ ఆవిడంగా రూకా విలువ తగ్గింపును ఖండించింది.

రూపాయివిలువ పడిపోవడం కొత్తగాదు

రూకావిలువ తగ్గింపును సమర్థించుకూ మొట్టమొదట చేసినవాదన వాస్తవాన్నిగుర్తించాలని. అంటే రూపాయి విలువ పడిపోయిందనీ అందుచే రూకవిలువ తగ్గింపు వాస్తవ విషయాన్ని గుర్తించే స్వభావం మాత్రమేనని వారు వాదిస్తున్నారు. మొట్టమొదట నేను చెప్పదలచుకొనే దేమంటే అంతర్జాతీయ మార్కెటులో రూపాయి విలువ అనేక సంవత్సరాలుగా పడిపోతూ వచ్చింది. ఇదాకే ఏదో హఠాత్తుగా రూపాయి విలువ పడిపోలేదు. చాల కాలంగా అది పడిపోతూ వచ్చింది. ఆ విషయం ఇదివరలో ప్రస్తావింప బడింది.

సభలో ఈ విషయమై ప్రస్తావన వచ్చినపుడు టీకూడ్, హాంకాంగ్ తదితర ప్రాంతాలలో విదేశీ మారక స్థాయిలో రూపాయి తక్కువను అమ్మబడినదని చెప్పబడింది. కాని అప్పుడుకూడా ఎవరూ రూకా విలువ తగ్గింపు గురించి ఆలోచించలేదు.

దేశంలో ధరల పెరుగుదలవల్ల విదేశీ కరెన్సీకి సంబంధించి రూకా విలువ తగ్గించి వలసివచ్చినదని మీరు సమర్థించ చూసినట్లయితే, నేను ఒకవిషయం మీదృష్టికి తెస్తాను. ఇటీవలి కాలంలో అనేక పాశ్చాత్య దేశాలలో కూడా ధరలు 10 శాతం నుండి 20 శాతం దాకా పెరిగాయి. బ్రిటన్‌లో ఇటీవల ఏటా 3.5 శాతం ధరలు పెరిగాయి. సింహళం, పాకిస్తాన్, తదితర దేశాలలో కూడా ధరలు పెరిగాయి. కాని ఈ దేశాలలో వేటిలోకూడా నాణ్యం విలువ తగ్గించాలని తలచలేదు పైగా బ్రిటిష్ ప్రభుత్వం తన పౌండును శక్తివంతం ఉపయోగించిన బలపరచడానికి నిశ్చయించింది. ఈ విషయం బహిరంగంగా నర్మింప బడుతూ ఉందికూడా.....

ఇక ఇతరుల ఒత్తిడి విషయం చూద్దాం. శ్రీయుతులు అశోకమెహతా, శచీన్‌చౌధరీ తదితరులు తమపై ఒత్తిడి తేబడిన విషయాన్ని ఇప్పుడు తప్పక ఖండించేయాలి నిజమే. అలాంటి గొప్పమనుషులు ఆ దేవుని ఒత్తిడికి తప్ప మరి ఇతరుల ఒత్తిడికి లొంగుతారా?

శ్రీ టి. టి. కృష్ణమాచారి విషయం చూద్దాం. మంత్రులు సాధారణంగా పదవి నుండి బయట పడ్డాక నిజం చెప్పడం పరిపాటి. తనపై ఒత్తిడి తెచ్చారని శ్రీ టి. టి. కృష్ణమాచారి ఇప్పుడు అంగీకరిస్తున్నాడు. ఆయన మాటల్లోనే చెప్పాలంటే రెండేళ్ళు ఆయనపై "తీవ్రమైన ఒత్తిడి" తెచ్చారు.

ఇలాంటి ఒత్తిడున్నదనే విషయం గురించి తన తర్వాత అధిక మంది తికి తెలియకుండా కృష్ణమాచారి చేశారని నే నర్థం చేసుకోవాలా? ఈ మంత్రివర్గం, ఈ ప్రభుత్వం, ఈ దేశం బెదిరింపులకు, ఒత్తిళ్ళకు గురికాబడిందని శ్రీ శచీన్ చౌధరికే తప్పకుండా తెలుసు. అందుచేత ఇది హఠాత్తుగాజరిగిందికాదు. అమెరికాకు అమెరికా గుత్తవ్యాపారులకు, భారతీయ గుత్తవ్యాపారులకు లొంగుబాటు ప్రదర్శించిన విధానాల పరాకాష్ఠయే రూకా విలువ తగ్గింపు.

విదేశీమారక ద్రవ్యనిధులు మార్చి నాటికి 195 కోట్ల రూపాయలకు పడిపోయాయి. ఇలా తక్కువకు పడిపోవడం ఇది మొదటి సారికాదు. ఇదివరకు కూడా ఒకోసారి చాలా క్లిష్ట పరిస్థితి ఏర్పడింది. అలాంటి పరిస్థితిని ఎదుర్కోడానికి రూకవిలువ తగ్గింపు మార్గమని ప్రభుత్వ సభ్యులెవరైనా గాని, ఈ సభలోని ఏ పక్షానికి చెందిన సభ్యులైనాగాని ఏ మాత్రంకూడా

(మిగతా 8వ పేజీలో)



Important Document Now Available

23rd Congress of the CPSU

pp 440 Rs 0.70

Containing :

1. Report of the Central Committee of the CPSU to the 23rd congress of the CPSU Delivered by L. Brezhnev.
2. L. Brezhnev's Concluding Speech
3. Report on the Directives forthe Five-Year Economic Development Plan of the USSR for 1966 1970 Delivered by A. Kosygin.
4. A. Kosygin's Concluding Remarks.
5. Resolution of the 23rd congress of the CPSU on the report of the Central Committee of the CPSU
6. Resolution of the 23rd congress on the "Directives of the 23rd congress of the CPSU for the Five-Year Economic Development Plan of the USSR for 1966-1970."
7. Resolution of the 23rd congress on Partial changes in the CPSU Rules.
8. Statement of 23rd congresson earning US Aggression in Vietnam and others.

Postage extra : Book your order with:

Visalaandhra Publishing House

Eluru Road Centre : : Vijayawada 2

Visalaandhra Book House

Sultan Bazar : : Hyderabad.

ADMARK



సెప్టెంబర్ 4 నుండి 11 వరకు జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్‌లోని లీప్‌జిగ్‌నగరంలో అంతర్జాతీయ పారిశ్రామిక ప్రదర్శన జరుగుతుంది. 25,000 చదరపు అడుగులప్రదేశంలో 30 దేశాలు తమ వస్తువుల్ని ప్రదర్శించుతాయి. ప్రపంచంలోకెల్లా పెద్దదైన బాళీ విక్రయ భవనంలో ఈ ప్రదర్శన జరుగుతుంది. ప్రదర్శనభవనాలను ఈ చిత్రంలో చూడవచ్చు.

తర్వాత నేనింట్లో ఎక్కువగా ఉండడం మానేశాను. నాకిప్పుడు నా మేధాశక్తినుపయోగించి పరిష్కరించ దానికి సమస్యలు కావాలి. నా సమస్యా పరిష్కారానికి సమస్యలు కావాలి. క్షణం ఊపిరాడ నివ్వని పనులు కావాలి. అని కావాలంటే ఆకాశం నుండి ఊడిపడవు. నాకు వాస్తవికతా దృష్టి ఉంది. రకరకాల సమస్యలు కావాలంటే ఎన్నో సమస్యలతో సతమతమౌతున్న జనం కావాలి. అని నాకు తెలుసు. అందువల్ల అటువంటి సమస్యాగ్రస్త జీవులకోసం తీరిక దొరికినప్పుడల్లా బజార్లలో నిలబడి నిరీక్షిస్తుండేవాడిని. కన్పించిన ప్రతివాడూ తన పని తొందరలో ఎవరో తరుముకు వస్తున్నట్లు పరుగులు తీసేవాడేగాని నా దగ్గరకు వచ్చి- "మహాశయా ఈ విషయంలో నేనిలా యిలా చిక్కుకుని ఉన్నాను. ఏమిటి దారి" అని అడిగేవాడెవ్వడూ కన్పించలేదు.

అలా రోజుల తరబడి రోడ్లను సర్వే చేస్తూ తిరిగాను. నా పరిస్థితి నిలవని పేరంటంలా వుందని గ్రహించాను.

ఆశాజీవి నయిన హేతువు చేత ప్రయత్నం విరమించలేదు నేను. సఫలత చేతికందలేదని నిరుత్సాహ పడలేదు. మీదుమిక్కిలి నా ఈ సత్సంకల్పం నెరవేరక పోవడానికి గల కారణాలను తరచి చూడాను. అసలు ఎదుటివాళ్ళ హృదయాలలోనికి నడచి పోవడ మెట్లాగు? మూసి వున్న హృదయ కవాటాలను తెరిచే తాళం చెవి ఏది? బాలమందిని చూచాను. నా పాఠకేంద్ర అనుభవంలో చాలమందిని చూస్తూ ఉన్నాను. వాళ్ళలో ప్రతి ఒక్కడూ ఏ నిద్రించే వేళలోనో, లేకపోతే అటువంటి అత్యవసరమైన సందర్భాలలోనో తప్పించి మిగిలిన సమయంలో ఎవరో రెండవ వ్యక్తికో కాలక్షేపం చేస్తూవుంటాడే గాని జుంటరిగా భావాలమాలను చేతిలో త్రిప్పుకూ కూర్చుండగా ఎవరినీ చూడలేదు. అందులోనూ ఇది నిర్మానుష్యమైన ఆడపీపాయా కూడాకాదు. నేల తనినట్లని పించే జననందోహం కల పట్నం. ఇంత పెద్ద పట్నంలో నేను అవసరమని తలచే ప్రాణి ఒక్కటీలేదా? మనిషికి మనిషికి మధ్యగల సంబంధ సూత్రంలో ఎందుకూపనికిరాకుండా నేనొక ప్రక్కకు విసరివేయ బడ్డానా? అని పించేది.

ఈ తరుణంలోనే నాలో ఒక ప్రశ్న ఉదయించింది. నాకు తెలిసినవాళ్ళు చాల మంది ఉన్నారు, స్నేహితులు, చుట్టాలు, బంధువులూను, ఇందరు ఉంటుండగా నేనీ ఏ కాకినన్నాయిందు కనుభవించాల్సి వస్తున్నది? వాళ్ళనాకు దూరంగా ఉంటున్నారా? లేక నేనే వాళ్ళకు దూరంగా ఉంటున్నానా? వాళ్ళేనన్ను పట్టించుకోవడం లేదనడానికి ఇంతమందికి ఒక్కసారిగా నేనేం పాపం చేశానని ఇంతమోతాదులో నా పట్ల తృణీకార భావం జనించింది? చూడగా చూడగా నాకు తట్టిందొకటి- నేనూ నా ఆలోచనా సముద్రంలో ఈతలు కొడుతూ నా లోకంలో నేను విహరిస్తున్నానే తప్ప ఎదుటివాళ్ళ విషయాన్ని. అంతగా అవసరం లేక పోయిన పట్టించుకోవడంలేదు. అంటే అంటనట్లు, ముట్టీ ముట్టనట్లు వ్యవహరిస్తూ నా చుట్టూ ఒక ఎత్తైన ప్రాకారాన్ని నా చేతులతో నేనే కట్టుకున్నాను.

ఇన్నాళ్ళూ నే నొక సుషుప్తావస్థలో ఉన్నాను. అక్షణం నన్ను నిద్ర నుండి ఘనాలు కుదిపి లేపింది.

ఆ తర్వాత నన్ను నేను చాలమార్చుకొన్నాను. ఎవరితో వ్యవహరించే ముందు వాళ్ళ మంచి చెడ్డలు, వాళ్ళ అలవాట్లు, అరుచులు, వాళ్ళ కష్టసుఖాలు. వాళ్ళ ఒడిదుడుకులు పరామర్శించడం అలవాటు చేసుకొన్నాను,

ఆ మార్పు నాలో వచ్చిన తర్వాత నాకు మే లెంత జరిగింది, కీడెంత జరిగింది అని లాభనష్టాలను బేరీజు వేయడం లేదు. నేను ఏది జరిగినా నేనూ కొందరు వ్యక్తులను కొన్ని తరహాల సంస్థలకూ కావలసిన వాణ్ణి అయినను. విశేష మేమిటంటే నా పద్ధతిలో నేను క్రియాశీలి నయ్యానని పించుకున్న తర్వాత నలుగురి నోళ్ళలోనూ నా పేరు నానడం మొదలు పెట్టింది, నా విషయమందరూ పట్టించుకుంటున్నారు. నాకేనాడూ పరివయం లేని, నే నెన్నడూ చూడని వ్యక్తులకు కూడ నా ప్రసంగం శతథా అవశ్యక మయింది.

ఈ రోజుల్లోనే నాకొక స్నేహితుడు దొరికాడు. రాబర్ట్. అతను నాకింతకు ముందే తెలుసు. అయితే ఇంత వరకు నాకు సహ ఉద్యోగిగా మాత్రమే తెలుసు. అంతకుమించి మరేమీ తెలీదు.

ఒక సాయం సంధ్యవేళ నేను రీడింగు రూము సెంటరు దగ్గరచేపుమెంటుమీద నిలబడి ఉన్నాను, విద్యుద్దీపాల కాంతిలో కాలినడకన సైకిళ్ళ మీద, మోటార్లమీద ఇంకా రకరకాలైన వాహనాల్లో కదలిపోతున్న జనం - వాళ్ళ భంగిమలు చూస్తూ ఉన్న నాకు వెనుకనుండి ఎవరో నన్ను పేరుపెట్టి పిలుస్తున్నట్లనిపించింది. తిరిగి చూచాను. నా వెనుక కొంచెం దూరంలో రీడింగురూము ప్రహరీ గోడ కానుకుని ఉన్నాడు రాబర్టు. నన్నని ఆకారం పెరిగిన వడ్డు విగనిగలాడుతున్న గాబర్డిన్ పాంటు దృష్టిదోషానికి తగిలించిన కళ్ళద్దాలు, నున్నని గడ్డం. చిన్న నోరు, నల్లని పెదవులు నవ్వుతూ అడిగాడు - "ఏమిటండీ విశేషాలు?"

"ఏ మున్నయ్? ఏం తోవడంలేదు" అని స్వకీయం ముగించి, "ఏ మిటి క్కడ నిలబడ్డారు?" అని అడిగాను.

మనదొక సంగతి అట్లా ఉంచి ఎదుటి వాళ్ళ విషయం పోగట్టా చెయ్యడం చిత్రిగా అలవాటు చేసుకున్నానని ఇంతకుముందే చెల్పాను.

నే నడిగిన సంగతి మినహాయించి మిగిలిన ఏవేవో మాట్లాడడం. ఆఫీసు పొలిటిక్సు సమీక్షించాడు. రాజకీయాలు వట్టుకుని దులిపాడు. చర్చిలో, మత విషయాల్లో అల్లుకుంటున్న అరాచకాలను దుయ్యబట్టాడు. చివరికి అన్నాడు - అన్నీ వల్లమాలిన సమస్యలేనండి. సంతోషిద్దామంటే ఎటు చూచినా ఏ విషయం కన్పించడంలేదు "

నేను వెంటనే అంటున్నాను - "నాకూ కొన్ని సమస్యలు కావాలండీ!"

అతను చేలవంగా నవ్వాడు. "అదేమిటి లక్షణంగా పుస్తకాలూ అవీ చదువుకుంటూ పూలరంగడిలా కాలక్షేపం చెయ్యక సమస్యల కోసం వెదుకుతారేమిటి?"

"అవును. ఎందుకు అన్నది తర్వాత చెప్తాను. నా కిప్పుడు మాత్రం సమస్యలు కావాలి" అన్నాను అతనేమనుకున్నా పరవాలేదని ధీమా పడుతూ.

"బాబూ నా దగ్గర మీకు పనికివచ్చే విషయాలేముంటాయి! నేను మీకేం యివ్వగలను. నావల్లకాదు స్వామీ" నవ్వుతూ అని చేతి గడియారం చూచుకున్నాడు.

"పస్తానండీ"

"ఎక్కడికి, ఇంటికేనా?"

"కాదు. మీకు చెప్పడానికి యిష్టంలేని చోటికి" తమాషాగా అన్నాడు. నా కుతూహలం యినుమడించింది.

"నేనూ రావచ్చా!"

"మంచిది కానంటాను పెద్దలు."

ఇక్కడ ఒక సంగతి చెప్పాలి. రాబర్టు నా లోటి ఉద్యోగి. ఒక గుమస్తా. నాకు తెలిసిన చాలమంది ఉద్యోగులలో అంటే గుమస్తాలలో పెద్ద చెడ్డవాళ్ళ నెవరినీ చూడలేదు. స్వయంకృతావరాధాలతో భగ్న జీవితాలు గడుపుతున్న వాళ్ళెవరూ నాకు తగలలేదు. అలా అని మెరవలా మెరుస్తూ ఘనకార్యాలు సాధించిన వాళ్ళూ అరుదు. అందరూ ఆఫీసు పనులు, ఇంటి పనులు చూచుకోవడం. అడపాతడపా ఏ అరమైలో షికార్లు కొట్టడం. డబ్బులుంటే సినిమాలు చూడడం - ఇవి ఇటువంటివి తప్ప మరేన్యూనమైన పనులు గాని - ఉత్కృష్ట కార్యాలు కాని చేసి ఉన్నట్లు కన్పడదు. అసలా పనులు చెయ్యడానికి ఉత్సాహం, తీరిక కావాలి. అవి రెండూ ఆఫీసులకు ఖర్చవుతుంటాయి. పోగా ఏ పని చెయ్యతలపెట్టినా డబ్బు కావాలి. అదీ గాక ఈకాలంలో చెడ్డవాళ్లకావటమంటే మరీ ఖర్చుతోకూడిన పని. అందువల్ల వాళ్లం దరూ దాదాపు మంచివాళ్ళు, సాధుజీవులు దైనిక జీవితంలో పై చెప్పిన పనులు తప్ప మరేమంచి పనులుగాని, చెడ్డవిగాని చెయ్యకపోవడానికి కారణం డబ్బు. తీరిక, ఉత్సాహము తగుమాత్రం లేకపోవడమే.

ఇకపోతే నాది చిన్నపిల్లల మనస్తత్వం "నీకు చెప్పటానికి కిష్టంలేనిచోటికి" అని మర్మగర్భంగా ఎవరైనా మాట్లాడినపుడు ఆ గోప్య విషయాన్ని భేదింపజేయాలని అనుకోకుండా ఉండటం అసంభవం. నేనతనిని అనుసరించకుండా ఉండలేను, అందుకే అన్నాను - "పరవాలేదు." అని.

రాబర్టు ముందూ, నేను వెనుకా నడుస్తున్నాము. నా మనసు ఉత్సాహంతో ఉరకలు వేస్తున్నది. నేను బ్రతుకు తెరువులో కొన్ని ముఖ్యమైన మలుపుల్ని చూడబోతున్నాను, రాబర్టు మాటల్లో పెద్దలు మంచిదికాదు అనే ఒక నిగూఢ స్థలాన్ని దర్శించబోతున్నాను. ఆ స్థల మేమై ఉంటుందా అని ఆలోచిస్తూ కాలం వృథా పుచ్చలేదు. సహజపు కృతక ప్రకాశానికి దూరంగాఉన్న ఏ చీకటి ప్రదేశమో కావచ్చు. అయినా నాకు జంకూ, కొంకూ లేదు. నాకు కావలసింది అనుభవాలు. ఇది ప్రతి వ్యక్తికీ పరిచితమే. ప్రతివ్యక్తి అందుబాటులోనూ ఉండే అనుభవాలంటే భిన్నమైనదని మాత్రం తెలుసు. అది రాబర్టు మాటలలోనే ధ్వనించిన అర్థం. అందువల్లనే నేను జిజ్ఞాసాయుతుడైన బాలుడు వినోద యాత్రకు మాష్టరును వెంబడించినట్లు రాబర్టు వెనుక నడిచాను.

మెయిన్‌రోడ్డు చివరినుండి పోర్టువైపు తిరిగి నాలుగైదు చిన్న చిన్న సందులు మారి ఒక మేడముందు ఆగాడు రాబర్టు. మేడ రెండంతస్తులది, క్రింది భాగంలో దీపాలులేవు. రోడ్డువైపునున్న చిన్న ద్వారం మాత్రం కన్పిస్తున్నది. తలుపుతీసి రాబర్టు ముందుకు వెళ్ళాడు. చీకటిలో మెట్లెక్కి ఇద్దరం పైకి వచ్చాము.

అక్కడ—

విశాలమైనగది. గోడలు సంస్కారం లేక ఎఱ్ఱబారాయి. నేలమీద తేలిక ఖరీదు చాదరు పరచివుంది. ఫాను తిరుగుతున్నది. రేడియోనుంచి సన్నని స్వరం వెలువడుతున్నది. గదిలో రెండు ఇనుప పెట్టెలు, నాలుగయిదు కొయ్యపెట్టెలూ దూరదూరంగా పెట్టి వున్నాయి. వాటి మధ్యభాగంలో గోడకు దగ్గరగా నల్లరంగులోని గదిలో పడుచుకున్నట్లు పక్కలు సర్దివున్నాయి. గది మధ్యలో పెద్ద వళ్ళెరం మాంసాహారం దాని చుట్టూ కోడి పిల్లలలా మూగి భోజనం చేస్తున్నారు కాబూలీ ఖానులు. బలువైన శరీరాలు. పెరిగిన కండలు. ఇంకా పెరిగిన గడ్డాలు. పేకముక్కలు చాదరుమీద వెదజల్లి ఉన్నాయి. వీళ్ళకు దూరంగా కూర్చుని ఏదో పుస్తకం చదువుకుంటున్న చిన్నఖాను మన్మథుండుగా మమ్మల్ని చూచాడు. నాకు ఉర్దూ వచ్చును. కాని అతను ఏదో భాషలో వాళ్ళతో మాట్లాడాడు. అందరి తలలూ మావైపు తిరిగాయి. అందులో ఒక ముప్పైయేళ్ళ యువకుడు ద్వారం దగ్గరకువచ్చి ఎదమచెయ్యి చాపాడు. అంత గత్తిరించిన జుత్తు, విశాలమైననుదురు, కొసదేరినముక్కు, ఎత్తైన చెక్కిళ్ళు కొనదేరిన మీసాలు నున్నని గడ్డం, మంచి స్ఫురద్రూపి, పాలపిట్ట రెక్కల రంగుగ్రుడ్లు రాబర్టు చెయి కూడా నిదంగానేతింది, రూపాయలవాగిశాలు చేతులు మారాయి.

"తన నెల కాస్త కటువుగా వుంది. మిగిలిన డబ్బు తర్వాతిస్తానయ్యా ఖానూ!"

కాలంలో నా ఆర్థ పెరిగిపోతున్నది, మనూరిలో జీవరాశుల్ని మనకళ్ళముందు ఎటునుండి నయాపైన రావడంలేదు. పోగా చేతి డబ్బు ఖర్చు. ఈ వ్యాపకాల ఒత్తిడిలో నేను ఆర్థికంగా కొన్ని ఇబ్బందులకు గురిఅయాను.

ఈ తరుణంలోనే నా దృష్టి అతి ముఖ్యమైన అంశంమీదకు మరలింది. అదే డబ్బు. ఈ రోజుల్లో పట్నవాసంలోని నాగరిక జీవితానికి జీవనాడి రూపాయలు. ఏ కాలంలో నైనా మరెక్కడయినా మనిషి డబ్బునే వదార్థపు అవసరం ననేమిరా లేకుండ మనగల్గి ఉండ వచ్చునని కార్యార్యం కాదు. కాని ఇప్పుడు ఏదికావలసివచ్చినా, ఏది ఇవ్వవలసి వచ్చినా రూపాయలనే మాధ్యమం ద్వారానే జరగాలి. మన అవసరాలు రూపాయలలో కొలవబడుతున్నాయి. జీవితాల విలువలు రూపాయలలోనే. అట్లా చూచినపుడు నా విలువ - నా వ్యక్తిత్వపు పటుత్వం యొక్క విలువ, ఇరవైఅయిదు సంవత్సరాల ప్రాయంలో ఉన్న నా కండబలం, గుండెబలం, మేధోశక్తి ఇవన్నీ కలసి సృష్టిస్తున్న సంపదయొక్క విలువ - ఈ దేశపు గడ్డమీద నేను నిర్వహిస్తున్న కార్యకలాపాల విలువ - ఒక్క రెండువందల రూపాయలు. ఆ రెండువందల రూపాయలూ నాకు చాలడం లేదు, మరో విధంగా చేస్తే వాటిలో, ఆ రెండువందల రూపాయల పరిధిలో నేను నన్నూ, నా అభిరుచులనూ కుదించుకోవడం లేదు, నేను చాలా పనులు చెయ్యాలి. నాలో ఉరకలు వేస్తున్న పేదిరక్తం ఉంది. అది 'యింకా చెయ్యి యింకా చెయ్యి' అని క్షణక్షణం నేనత్యంలో గొంతెత్తి అరుస్తున్నది.

ఒకనాడు ఇదే విషయం నా మిత్రులతో - అంటే నేను క్రియాశీలినయిన తర్వాత సంపాదించుకున్న మిత్రులలో అతిసన్నిహితులతో ముచ్చటించాను.

"పనం యువకులం. ఉత్సాహవంతులం ఎన్నెన్నోపనులు పనిపండికి పనికి వచ్చేవి చేయాలి. చేసీ చూపించాలి అని పనందరికి ఉంది కాని ఏమిచెయ్యడానికి ధనాభావం అడ్డు వస్తున్నది. ఈ రోజుల్లో మనుష్యుల గుండెలు ఛాతీక్రింద కాదు, జేబుల్లో కొట్టుకుంటున్నాయి. హృదయగతి సవ్యంగా ఉన్నదీ లేనిదీ తొమ్ముల మీద స్టెతస్కోపు పెట్టి చూడనక్కర్లేదు. జేబెంత బరువుగా ఉన్నదీ చూస్తేచాలు. ఇట్టి క్లిష్టాతిక్లిష్టపరిస్థితులలో ఏ రంగంలో కాలాని ముందుకు పోవాలన్నా ఆర్థికమాధ్యమన్న విషయం సంకెళ్ళలా కాళ్ళను కదలనీయడం లేదు. అందువల్ల ఇహపరాలు దక్కే విధంగా మనమన్నిషిని ఇతర విధాలైన బహుళార్థ ప్రయోజనాలతోబాటు ఆర్థిక ప్రయోజనమన్న విషయంకూడ మిళితంచేసి చూచుకోగల్గి నదిగా మలచుకోవలసిన అవసరం ఎంతేనా ఉన్నది. ఇంతవరకూ మనం డబ్బుపెట్టి అభిరుచులను పోషించాలనుకుంటూ వచ్చాం. డబ్బు ఖర్చుచేసి కార్యక్రమాలు చేస్తూ వచ్చాం. ఇక ముందు డబ్బుకోసం కూడ చెయ్యాలి, చెప్పండి ఏం చేద్దాం?" అన్నాను.

అందరూ ఆలోచనలో పడ్డారు. ధనమనే అందాలదేవికి దాసులేమిటా అని లోలోన తర్జన భర్జన పడుతున్నారు. తలలు వంకించారు. చేతులు విదిల్చారు. మెడలు సారించారు. ఒళ్ళు విరుచుకున్నారు.

ఆ సాయంత్రం, చీకటిలోకి నడచింది. మా దాబా మీద సముద్రం వైపునుండివస్తున్న చల్లనిగాలి దొంతరల మధ్య కూడ అందరి మేనిని చెమట-మేధస్సు కరిగి నీరుగా మారిన చెమట పొడగట్టకుండా వూరుకోలేదు.

చివరికి నేనే అన్నాను - ఇది ఈ క్షణాన పరిష్కరింపబడగల సమస్య గాదు. మన చుట్టూ ప్రపంచాన్నుచూచి సంపాదించిన అనుభవజ్ఞానానికి మన తెలివితేటల్ని కూడజోడించి ఏమి చెయ్యాలో నిర్ణయానికి వద్దాం. ఏమైనా చెయ్యాలి అనేది మాత్రం స్పష్టం. ఏమి చెయ్యాలి, యెట్లా చెయ్యాలి అనే విషయంలో త్వరగా ఒక నిర్ధారణకువచ్చి కార్య రంగంలోకి దిగాలి. ఇది ఈ క్షణాన కాకపోయిన వచ్చేటి త్వరగా మాత్రం జరగాలి. ఎందువల్లనంటే యిటువంటి విషయాలు అసలు కార్యరూపంలోనికి రాకుండానే మనోవేదన అనబడే అవస్థలోనే కొన్ని కొన్ని జీవితాలను, కొన్ని తరాలను మ్రింగి కూర్చునే ప్రమాదం ఉంది" అని చెప్పి వాళ్ళను వీడ్కోలిచ్చాను.

నా మిత్రులకు నామీద గురివుండి త్వరలోనే కొన్ని సూచనలు అందజేశారు. నాటకో కొన్ని నాటకసమాజం స్థాపించి నాటకాలాడటం, స్టూడియో పెట్టడం, పుస్తకాలు వ్రాసి అచ్చువేయించడం.

ఆ వ్యవధిలో నేనూ తీవ్రంగా ఆలోచించాను. డబ్బునేది ప్రాణం. నాకు కన్పిస్తున్నదే నెరిగిన. నేను మెలగుకున్న వ్యక్తులు అందరూ ఏ వరాకులోనూ, నిద్రావస్థలోనో తప్పించి జాగ్రదావస్థ యావత్తూ ధన సంపాదన విషయంలోనే ఖర్చు చేస్తున్నారు. వారాలోచించేది, మాట్లాడేది, తిరిగేది, చూచేది, చేసేదీ అన్నీ ధనంగురించి, వారు నిద్ర అదే మినహాయింపులకు కూడ ఒక మినహాయింపు ఉంది. ఎందువల్ల నంటే పరిస్థితులు, ఒత్తిడి అసమయాలలో కూడ కలలరూపంలోనో, కలవరింతల రూపంలోనో మనిషిని అంటిపెట్టుకునే ఉంటున్నాయి. రూపాయల చింత నీడలా మనిషిని అనుసరిస్తున్నది. చూడగా చూడగా బ్రతుకు బ్రతుకుకోసం కాదు. రూపాయల కోసమన్నట్లు మారింది. ఇది సాధారణ సత్యం.

ఇక నా విషయం. నా అవసరాలు నాకు నిజం. ఎవరి దృష్టిలో కల్పితమయినవైనా అవి నాకు నిజాలు, అతి సహజవిషయాలు. ధనార్జనకు కొన్ని మార్గాలు మా వాళ్ళు సూచించారు. కొన్ని నేనుగ్రహించాను మనిస్థానాన్ని మథించి మథించి, అయితే అవన్నీ ఒక బిందువు నుండి మాత్రమే ముందుకు సాగుతున్న ఆలోచనా రేఖలు. ఆ బిందువు పెట్టుబడి. పెట్టుబడి అంటే డబ్బు. ఆడబ్బుడబ్బునుండి సంపాదించగలదు. మానవశక్తిఅమాయకీ అవసరమే. అయినా పెట్టుబడి చేసే పని ఎక్కువ. కొంత పెట్టుబడి ధనార్జనకుగల రకరకాల మార్గాలలో ఏ మార్గంలోనైనా పెట్టి దానికి కావలా కాస్తూ సాధారణ జ్ఞానం ఉపయోగించి ఏమరుపాటు లేకుండా కళ్ళప్పగించి ఆ మూల ధనాన్ని అసలు గల్లంతు కాకుండా చూస్తూ కూర్చుంటే చాలు కనీస ప్రయోజనాన్నయినా సాధించి తీరుతుంది. బజారులో బుట్టలో పళ్ళుపెట్టుకుని అమ్ముకునే వ్యక్తి దగ్గరనుండి మేడలు మిద్దెలు కడుతున్న వ్యాపారుల వరకూ ఈ సూత్రం మామూలుగా వర్తిస్తుంది.

కాని భళీ చేతులతో మనిషి మనిషిగా సంపాదించుకోగల మార్గం ఏది?

పుస్తకాలెన్నో తిరగవేశాను. ప్రపంచ జ్ఞానమున్న మిత్రులూ, పరిచితులూ ఉన్నారు, ఆ పుస్తకాల వల్ల ఆ మిత్రుల వల్ల అనుభవం వల్ల తెలిసింది తెలుసుకోగల్గింది ఒకటి- కేవలం మనిషిని పెట్టుబడిగా పెట్టుకుని చేస్తున్న వ్యవహారాలేమీ లేవు. దీనికి మినహాయింపు ఉన్నప్పటికీ మగవాణ్ణి నా కిప్పట్లో ఉపయోగించదు. శ్రమను మార్చుకుని సంపాదించుకుంటున్న వారు శ్రమజీవులు ఉద్యోగులు కార్మికులు వగైరా.

మరల నేను మొదటికే వచ్చాను. నేను ఇప్పటికే ఉద్యోగిని.

ఇక ఆ చేసేని డబ్బుతో ప్రమేయం లేనిని చెయ్యకూడదా అని ఆలోచించాను కూడ. నయాపైన ఖర్చుకాకుండ చెయ్యగల కార్యక్రమాలేమిటా అని తరచిచూస్తే కొన్ని దొరికినట్లే దొరికాయిగాని తీరా చెయ్యవలసి వచ్చేటప్పటికీ వాటికికూడా ధనరూపంలో పెట్టుబడి ఉండాలి - ఉండితీరాలి, అన్నది స్పష్టమయింది.

చివరికి నేనొక నిర్ణయానికి రాక తప్పలేదు. మరీ సీరస భావాలతో సతమతమౌతూ చేతులు ముడుచుకుని కూర్చోవడం దేనికి? కావలిస్తే నాలుగు వందలు ఎక్కడైనా తీసుకుని కార్యసాధనలోనికి దిగకూడదా? నిర్మాణాత్మక కార్యనిర్వాహణలో ఎన్నెన్ని ఒడుదుడుకులో పడవలసి ఉంటుంది. వాటిలో ఇది ఒక అతి స్వల్పాంశం అని.

ఈ పైసలా జరిగిన తర్వాత మిత్రులకు తెలియజేశాను. మంచి నాటకం ఒకటి చూచి ఆడదామని.

నాటకం నలుగురితో కూడినపని. దానితో పాటే నేను నేనుగా చెయ్యవలసిన పని కూడా చేపట్టాను, కలం విదిలించి కాగితాలను నల్లబరచడం నాకు చిన్నతనంనుండీ తెలుసు. ఒక అవసరంగా గ్రహించడం మాత్రం ఇప్పుడే జరిగింది.

రిహార్సులు సాగుతున్నాయి. బాగా తర్ఫీదైన తరువాత వ్యాపార సరళిలో నాటకాలాడాలని అభిలాష. శక్తి సామర్థ్యాలను వినియోగించి వాటికి రావలసిన పూర్తి ఆదరణ, విలువలను పొందాలని సంకల్పించుకున్నాను. నేను ఎక్కువశ్రమ చేస్తాను. ఎక్కువగా కృషి చేస్తాను. ఆ ఎక్కువ శక్తి ఖర్చుచేస్తున్నందుకు నాకు ఉచిత రీతిలో ప్రతిఫలం రావాలి. అవకాశాలలోపం నన్నొక అనామకుణ్ణిగా చేయడానికిపిల్లెట్టు. మాటలు మాత్రం అతి స్పష్టంగా విన్పించాయి.

నేనా రాత్రే ఇంతకు ముందు చూచిన మేడకు వెళ్ళాను. రోడ్డుమీద జన సంచారం లేదు. మేడ ఎదుట స్కూటరొకటి నిలబెట్టి ఉంది. మెట్లెక్కుతూ ఉన్నపుడు నేనీ వలయంలో కాళ్ళతంగా ఇరుక్కు పోనుగదా అని కాస్త తటపటాయించాను. కాని మరుక్షణంలో నాలో ఏదొక శక్తి ఆ వేళపూరిత స్వరంలో అరచింది.." చెళ్ళు ముందుకు చెళ్ల - నీ లక్ష్యాన్ని చేరుకోవడానికీ ప్రపంచంలోని ప్రతి వ్యక్తినీ ప్రతి వస్తువునీ నీకు కావలసిన విధంగా ఉపయోగించుకో" అని నేను రెండవ అంతస్తు అడుగుపెట్టేటప్పటికీ ఒకవ్యక్తి నలభైసంత్సరాలుండవచ్చు. పెరిగిన్ షర్టుఉచెన్ పాంటులతో ఎదురయ్యాడు. చేతిలో లెదర్ బాగ్ వుంది. నేను గదిలోకి వెళ్ళిన కొద్ది క్షణాలలో క్రింద స్కూటరు కదలిన శబ్దం విన్పించింది.

రాబర్టు పరిచితుడైన కాబూలీవాలాతో అన్నాను. "నన్ను గుర్తుపట్టావనుకుంటాను".

"చెప్పండిబాబూ! మీరు నాకు తెలుసు. ఆఫీసులో కూడ చూచాను," చిలుకపలుకులూ వున్నాయి మాటలు

"నాకు డబ్బు కావాలి".

చుట్టూ గోడల కానుకొని కూర్చున్న ఆప్తుల కళ్ళకో వెదికా డతను. అన్నాడు "ఎంత?"

"మూడు వందలు"

"ఏమి చేస్తారు అంత డబ్బు?"

"అంతకంటే ఎక్కువసంపాదించేందుకు పెట్టుబడి."

అంతా పకపక నవ్వారు.

"ఇప్పుడు నా దగ్గర లేదు. ఇప్పుడే కంట్రాక్టరు వచ్చి తీసుకు పోయాడు."

నేను లేచాను.

"రేపు కనబడండి. బ్యాంకులో తీసిఇస్తా".

సరే నన్నాను.

మర్నాడు వెళ్ళాను. బాండు వ్రాయిస్తూ అన్నాడతను-

"మీరు మంచి మనుషులు. మర్యాదస్తులు. కొంతమంది మాకు చాల పరేశాని యిస్తారు. ఫస్టుకు వడ్డీ డబ్బులు లేవాలి. అసలు ఇచ్చినీ బాండు మీరు తీసుకోవచ్చు."

ఆరువందలకు వ్రాశాను. వ్రాసిన వడ్డీ రూపాయకు రెండు నయాపైసలు రెవినూ, స్టాంపు అంటిందాడు. సంతకంచేశాను. డబ్బు లెక్కచూచాను" సరిగా రెండు వందల రెబ్బై అయిదు రూపాయలున్నాయి.

"రూపాయి బాండు ఖర్చు" అన్నాడు నే నేమీ అడగకముందే,

ఆ డబ్బు జేబులో పెట్టుకుని సరాసరి రాబర్టుదగ్గరకు వెళ్ళాను, అరవై రూపాయలకని జేబులో కుక్కుతూ అన్నాను — "ముందు మందు తిను,"

"ఎక్కడి దింత డబ్బు?"

"కాబూలీవాలా దగ్గర తీసుకున్నాను."

"మంచి పని చెయ్యలేదు." అని కొంచె మాగి మళ్లీ అన్నాడు— "ఎటుకల బోనది. దూరదాని కేగాని బయటపడడానికి దారి ఉండదు."

"రాబర్టు! అది అందరికీ కాదు. నువ్వే చెప్పావు. వడ్డీ ఇంత ఇవ్వగలం అని వడ్డీనే దృష్టిలో ఉంచుకుని ఎక్కువ మొత్తం తీసుకునేవాళ్ళు అసలు తీర్చలేకబాధలు పడతారు. మనం తీర్చలేనిన అసలును మనములో పుంచుకుని తెచ్చుకోవాలి. అదలా వుండనివ్వు. ఇదొక వ్యాపారం ప్రపంచంలో జరుగుతున్న కోటాను కోట్లు. వ్యాపారాలలో ఇదొక తరహా వ్యాపారం. వ్యాపారదృష్టి గలవాళ్ళే ఆ గడప త్రొక్కాలి. అవసరాలకనీ, ఖర్చుకోసం వెళ్ళకూడదు. వ్యాపారస్థులూ, కంట్రాక్టర్లూ తెస్తున్నారంటే వేలకు వేలు లాభాలకోసం కొన్నివందలూ వేలూ వడ్డీల క్రింద పారేసి సమయానికి డబ్బును ఉపయోగించుకుంటున్నారు. ఉద్యోగులు, శ్రమజీవులూ అటు వెళ్ళనేకూడదు. నేనూ అందుకే తీసుకువచ్చాను. నాటకా లాడడానికీ, పుస్తకం ప్రింటు చేయించడానికీ తెచ్చాను."

ఆ తర్వాత కొంతకాలం నేను కాబూలీవాలా సంపర్కంలో ఉన్నాను, వాళ్ళను గురించి చాలమందికి తెలిసిన దానికంటే ఎక్కువగా గ్రహించినదేమీలేదు. కాని ధనసంపాదన కోసం దేశంకాని దేశంవచ్చి తాము నివసిస్తున్న సమాజంలో డబ్బు అనే సంబంధం తప్ప మరే సంబంధంలేని జీవితం గడపడం ఎంత దయనీయమైన విషయమో అలోచించే క్షణాలలో వీళ్ళు చాల దురదృష్టవంతులు. ఒక్క డబ్బుకోసం జీవితంలో మిగిలినవన్నీ వదులుకుని బ్రతుకుతున్నారు అని అనిపిస్తుంది.

ఈ రోజుల్లోనే నేను మరొక విషయం గమనించాను. చిన్న ఉద్యోగులు కాని పెద్ద ఉద్యోగులుకాని కార్మిక జనులుగాని ఏళ్ళ వంతాలలో ఇరుక్కున్న వాళ్ళు చాలమంది ఉంటారు. వారందరి వడ్డీలలో వీళ్ళ బ్యాంకు బాలెన్సులు పెరుగుతూ ఉంటాయి. వాటిలోనే వీళ్ళకు పుష్టికరమైన మాంసాహారం లభిస్తుంది. ఈ గర్హనీయమైన వాతావరణంలో చిక్కుకు పోవడానికి చాల కారణాలుంటాయి. ఈ ఋణగ్రస్తుల కందరికీ అదే సొంతఊరై ఉండదు. దాదాపు అదంతా పై ప్రాంతాలనుండి పొట్టకోసం వచ్చిన వాళ్లే. పెద్దగా చెప్పుకోదగ్గ ఆస్తిపాస్తులుండవని అవసరాలుండకమానవు, అవకాశం నిగ్రహాన్ని కవ్విస్తుంది. నగలు నాణ్యాలు ఉపయోగించిన తర్వాత వచ్చే అవసరాలకు కాబూలీవారి నాశ్రయించడం జరుగుతుంది. జీవరోపాధిని చూచి సంతకాన్ని తాకట్టు పెట్టుకొని రొక్కం చేతిలో పెట్టేదైర్యం ఇతరత్రా తక్షువగా కన్పిస్తుంది.

జంపుతూ జంపుకూనే ఈ గిరిలో అడుగు పెడతాడు, పెట్టిన తర్వాత గిలగిల కొట్టుకుంటున్న ప్రాణాలతో నెలనెలా శరీరాన్ని కోసి ఇచ్చినట్లు చెమటోడ్చి సంపాదించిన డబ్బు వడ్డీలక్రింద కట్టక తప్పదు.

ఈ వాక్యాని కనవాదుగా నాకు తెలిసిన వ్యక్తి ఒకడున్నాడు శకరాంత్. అతనూ నూటపాతికో ఎంతో సంపాదిస్తున్నాడు. కాబూలీ సాంగత్యం కొంచెం ముదిరిన తర్వాత నెలనెలా వాళ్ళ గడప త్రొక్కడమే మిటని ఒకేసారి కోర్టుకు వెళ్ళాడు. కోర్టు తీర్పు ఇచ్చింది. జీతంనుండి వడో వడికోనో ఋణదాతలకు ముట్టుతున్నది.

నేను ఒకసారి రాబర్టుతో అదే అన్నాను. "శకరాంత్‌లా ఎందుకు చెయ్యవు? ఏనాటికైనా అసలు తీరుతుంది కదా?

"ఇప్పుడు మన బందారం ఎవరికి తెలీదు కనుక?"

"ఈ దారి వేరు. ఇంతవరకూ వాళ్ళెవరైనా నలుగురిలో నన్ను అడగగా చూచావా"

"రాబర్టు! నీకుతెలియనిదీవాళ్ళకుతెలిసినదీ ఒక విషయంపుంది. నీవూ, నీలాంటివాళ్ళు మర్యాద అనే పరిధిలో పడికొట్టుకుంటున్నారు. దానినుండి నిన్ను వాళ్ళెనాడూ బయటకి లాగరు. వరుపు పోయిందని ఒప్పుకున్నవాడు మనిషి ఉక్కుముక్కలా గట్టిపడతాడు. అందువల్ల అది వాస్తవంగా లేకపోయినా, ఉన్నదన్న భ్రమలోనే నిన్ను బ్రతకనిస్తారు. అంతకాలం నీవు నీ కష్టార్జితం వాళ్ళ కాళ్ళదగ్గర వైవేద్యం పెడుతూనే ఉంటావు. కోర్టుకు వెళ్ళనందువల్ల వాళ్ళకీ ప్రయోజనం ఈ లాభం ఉండవు. నీకేనాటికైనా విముక

సాహితీస్రవంతి

సీరియల్

అడవి

మూలం: అప్టన్ సింక్లెయిర్

సంక్షిప్తీకరణ: "హితైషి"

పూర్వకథ

చికాగో భూతలస్వర్గమని భ్రమించి జర్గిస్ సకుటుంబంగా అక్కడికి వెళతాడు. కాని అతని ఆశలు నిరాశలయ్యాయి. కుటుంబం విచ్ఛిన్నమైంది. పిల్లలు, భార్యా తలా ఒకచోట నివసిస్తున్నారు. తన భార్య, వ్యభిచారానికి దిగింది. తనకు జైళ్లు, నిరుద్యోగం ప్రాప్తించాయి.

చివరకు జర్గిస్‌కు బందిపోటు దొంగలతో పరిచయమైంది. యజమానులకు ఎన్నికల్లో ఉపయోగపడే రౌడీ జీవితం కూడా చూచాడు. కాని ఒకరోజున తన భార్యను చెరచినవాడు కనిపించగా అతనిపై బడి నానా హంగామా చేశాడు కాని అతడు బందిపోట్లకు సాంఘిక వ్యతిరేకశక్తులకు అధిపతి. తిరిగి జర్గిస్ వీధినపడ్డాడు. చెల్లెలుకూడ వ్యభిచారవృత్తి స్వీకరించిందని తెలుసుకున్నాడు, అక్కడినుండి ఒక ధ్యేయం లేకుండా వెళుతుండగా, కార్మికుల సభ జరుగుతున్న ఒక హాలులో ప్రవేశిస్తాడు. కార్మికనాయకుడు ఉపన్యాసం ఇస్తున్నాడు...

క్రొవ్వొత్తిదీపం క్రీనీడలో బల్లకూర్చు మురికిగదిలో ఆకలితై ఏడ్చి అలిసివచ్చిన పసిపాప ఎగరేసే దోక్కలు చూస్తూ కళ్ళనీళ్ళు క్రుక్కుకొంటూ మౌనంగా ఆ తల్లి చేస్తున్న ఆర్తనాదం నా గొంతు త్వని... కుక్కిమంచంమీద పీనుగులావరుంది దగ్గలేక దగ్గుతూ దిక్కులేని భార్యాబిడ్డల పోషణకై దిగులుపడి ఎగదొప్పుతూ అబరికొవాన తీయ ప్రయత్నించే కార్మికసోదరుని నన్నని మెలుగు నా తంరవం.

ఈ చీకటిరాత్రిలో గడగడ వణికించే ఈ మంచులో ఉండడానికి గుడినెలేక, తన ఉనికి తిండిలేక మాన సంరక్షణానికి అళ్ళాగమా: ప్రాణరక్షణకై మాన మమ్ము కోవడమా అని సానివాడలో తర్జనభర్జనపడే దిక్కులేని వరుచుపిల్ల నన్ను ప్రోత్సహిస్తుంది. స్వార్థమనే జగన్నాథరథంక్రింద నలిగిపోతున్న మానవజాతి నన్ను రెచ్చగొడుతుంది... విముక్తికై ఎదురుచూచే వారి గొంతుక యీ నాగొంతు."

అగనికళ్ళ వెంబడి అశ్రువులు ధారలుగా ప్రవహిస్తున్నాయి. గొంతుక మెలుగు రాసీడు. ఊపిరాడక ఒక నిమిషం ఆటే ఉండుకుతున్నాడు. సభ కల్లోలం. ఆ మహా సముద్రంలో ఒక పెద్ద కెరటం వచ్చి పోయి నట్లయింది. అందరూ దీర్ఘమైన ఆలోచనలో మునిగి ఉన్నారా అనిపిస్తుంది.

జర్గిస్ ఏడీ? ... ముందుకుర్చీ దగ్గరికి స్టోయారు. తదేకధ్యానంలో వింటున్నాడు. అతని పెదవులు కంపిస్తున్నాయి. బుగ్గలు ఎర్రపడ్డాయి. కళ్ళనీళ్ళు విద్యుద్దీప కాంతికి తళతళ లాడుతున్నాయి. అతని శరీరమంతా వణకుకొంటుంది.ఒంట్లోరక్తం ఉబుకుతూంది... ఉపన్యాసకుడు చేతులు పైకెత్తాడు. సభ అంతా నిశ్శబ్దమైపోయింది. ఉపన్యాసకుడు మళ్ళీ ప్రారంభించాడు.

"మీ అందరినీ ప్రార్థిస్తాను. ముఖ్యంగా కార్మిక సోదరులతో వాదిస్తాను. నేచెప్పే ఈ సంగతులన్నీ వారి దైనందిన జీవితంలోని సత్యాలు. ఇది వారి కాళ్ళకు సంకెళ్లు. వీపుపైన కొరడా దెబ్బలు గుండెపైనమ్మెబోట్లు ఇవి వాస్తవ సంఘటనలు. అందు చేతనే నా కార్మికులారా! మిమ్ము మరల మరల ప్రార్థిస్తాను...మేడలుకట్టేది,గనులుత్రవ్వేది, వంటలు వండించేంది చాకిరీ చేసేది అంతా మీరే... మీ శ్రమ లేకపోతే రైళ్లు ఆగిపోతాయి, మోటార్లు శకడలవు. ఓడలు లంగరు వేస్తాయి. ప్రపంచమే స్తంభించిపోతుంది, అయితే ఈ శ్రమ అంతా ఎందుకు? ఎవరి కొరకై? మీరు కుక్కలా! వందులా? మురికిగుండ్లలో దొళ్ళడానికి? వంచిన నుమెత్తకుండా అధికారుల ఆజ్ఞలు సహించడానికి? మీ చీము నెత్తురుపిండి ధనికుల సంపులో బంగారపు ప్రవర్షంకురిపించడానికి! అయ్యో ఎంతఘోరం ఎట్టి త్యాగానికి ఎట్టి బలిదం! ఇంత అమాయకత్వానికి ఎంత దోపిడీ"

"ఇదంతా నేనూ అనుభవించాను.అందుకే మీతో నాబాధ చెప్పుకోవడానికి వచ్చాను... నాకూ తెలుసు మిల్లుగేట్ల దగ్గర కొట్లాడుకోవడమూ, సారాదుకాణం దగ్గర పోట్లాడుకోవడమూ, చెత్త దబ్బాల దగ్గర ఎంగిలి మెతుకుల కొరకై పడిగాపులు గాయడమూ, నాకూ తెలుసు నిరుద్యోగమంటే ఏమిటో! ఆకలి జ్వాలల తీవ్రత, దారిద్ర్యపు కొరడా దెబ్బలు నేనూ అనుభవించాను...అంతే కాదు...కార్మికుడు దైన్యం సంపాదించుకుంటే ఎన్నిదారులకు గురికావలసి వస్తుందో అన్నీ, ఆ జైలు బాధలు, ఆ లాఠీ పోట్లు అవన్నీ తెలుసు, ఆ విజ్ఞాన సంపాదనకు నా జవసత్వాలు ధారపోశాను. ప్రాణమే సమర్పిస్తాను."

"అందుచేతనే ఈనాడు నా సుఖమయ స్వప్నాన్ని మీకు చూపించడంలే, నూత్న సమాజ దృశ్యం చూపించబోతే మీరు విస్తుపోవడం, గాభరాపడడం నాకు అర్థమౌతుంది. నన్ను వెంటనే నమ్మరని నాకు తెలుసు. కాని నాగుండె జారిపోదు. నా ధైర్యం చలించదు. కారణం: మీపై నాకుగల పూర్తి విశ్వాసమే ఈనాడు కాకపోయినా, మరునాడైనా. కొన్ని దశాబ్దాలకైనా మీరు నావలె తెలుసుకుంటారని నమ్ముతాను. మీరంతా ఎన్నాళ్ళీ కటిక దారిద్ర్యానికి గురిఅవుతారో, అధికార దౌర్జన్యమనే సుత్తి దెబ్బలు పడుతుండాలో అంతవరకూ మీరే నాకు విశ్వాసమున్నది. మీ ఓర్పు. సహనం ఎన్నడో బద్దలు తెంచుకోక మానవు."

"ఇప్పుడీ సభలోనే అనేకులు నన్ను మాటలాడనికి తమాషాగావచ్చియుండవచ్చును. లేదానన్ను వెక్కిరించడానికి కంకణం కట్టుకొని యుండి యుండవచ్చును. కాని ఒక్కడైనా...కనీసం ఒక్కడైనా...ఎంతమొద్దుకానీయండి...ఘోరాతి ఘోరమైన బాధలకు గురియై, నిరాశాపూరితుడై సర్వం పరిత్యజించిన భగ్నజీవి! ఆకస్మాత్తుగా లభించిన ఈ అవకాశంవల్ల నా మాటలు దీక్షగా వింటూ ఉండి ఉండవచ్చు ... అతని ఎడదలో నా మాటలు నాటుతాయి. అతని లోని చీకట్లు ఈ మెరుపుముందు విచ్చిపోతాయి. అతని అనుమానాలు పటాపంచలయిపోతాయి. గాలిదుమారానికి మబ్బుతునకల్లాగు. సందేహాలు, సమస్యలు అన్నీ పరిష్కారం అయిపోతాయి. ఆతనొక్కడంటేని, ఒక్క లేకతో దాన్య విముక్తుడవుతాడు. అతని బలిష్టమైన చేతులు శృంఖలాలను విదిలించి, యిసించి త్రెంచివేస్తాయి నిస్సహాయ, నిరాశాపూరిత భగ్నహృదయం మహత్తుంగతరంగ సంక్షుభితమైన మహాసాగరమౌతుంది. ఎందిపోయిన అతని ఎదపట్టి చిగురిస్తుంది. ఈ సూత్న చైతన్యం పొందిన అతను ఊరుకోడు. నా పలికే అతనుకూడా తన సోదరులకు బోధచేయువానికై వారికడుపు నిప్పుడానికై కంకణం కట్టుకుంటాడు. స్వాతంత్ర్య సందేశం వారి చెవులకు వినిపిస్తాడు. వారిని స్వాతంత్ర్య రుద్రవీణానాదంతో ఉరూతలూగిస్తాడు."

"సోదర కార్మికులారా! ఓ నా సోదర కార్మికులారా! మీ కళ్ళు విప్పండి. తరతరాల నుండి బానిసత్వంలో మ్రగ్గి మిమ్ములను మీరు మరచిపోయినారు. ఆకలిపేడి మీ ఇంద్రియాలను మొద్దుబారచేసింది. మీ హృదయ సౌకుమార్యం అడుగంట త్రొక్కబడింది. సౌమనస్యం అధఃపాతాళానికి త్రొక్కబడింది. లేవండి,ఇకనైనా లేవండికండ్లగంతలు తొలగించుకొని మీ నగ్నదేహాలు చూచుకోండి. మీ చెమటకంపు గుర్తించండి, చింపిరి జుట్టూ, దుమ్ము కొట్టిన ఒళ్ళూ, మీకురోతగా లేదూ...

"సోదరులారా! తెలుసుకోండి ఈ నాటి రాత్రి యూరపు ఖండమంతా యుద్ధజ్వాలల్లో మ్రగ్గుతోంది. రాక్షస ప్రభుత్వాల దారుణ చర్యలవల్ల లక్షలకు లక్షల సైన్యం. ప్రజలు దాంబుల పాలవుచున్నారు. బహ్మాండమైన శత్రు సైన్యాలు కనివిని యెరుగని మారణాయుధాలతో ఒకరినొకరు హతమార్చుకుంటున్నారు. బాంబులవలె విమానాలు ఆకాశంలో స్వైరవిహారం చేస్తున్నాయి. రాక్షస వాహనాలవలె మరటాంకులు ప్రళయతాండవం చేస్తున్నాయి ... ఇదంతా ఇరవయ్యో శతాబ్దంలో! శాంతియుతమైన పందొమ్మిది శతాబ్దాల తదుపరి, పందొమ్మిది వందల సంవత్సరాల జ్ఞాన ఫలితం! నాగరికతా సభ్యతా ఫలితం. మన విద్యాలయాలు, శాస్త్రవేత్తలు, కార్మికులు, వేదాంతులు వర్ధిస్తూనే ఉన్నారు. పరిఢవిల్లుతూనే ఉన్నారు. కాని ఈ భయంకరరాక్షసి పెరుగుతూనే ఉంది. మారణవ్యాధి విరవిహారం చేస్తూనే వుంది... దీన్నే యుద్ధమంటున్నాం. ఊపుపంటున్నాం. ఏదో మామూలు సంగతిగా పోనిస్తున్నాం. నాలో రండి. మీకు కూడా చూపిస్తాను. అదిగో, ఆ ఏడేళ్ల బాలక విమానం దప్పుకుకు దారితెలియక పరుగెత్తుతూంటే, ప్రక్కనే రానుకుని బాంబు పడింది ఆకాశం నుంచి, ఒక క్షణంలో ఆ అమాయకప్రాణం ఎగిరిపోయింది. అదిగో! ఆ తుపాకీ చప్పుడు ఒడలు ఝల్లుమంటున్నది. మరో ప్రక్క నగం కాలుతెగి రక్తసిక్తమైన మొండెం ధూళిలో పొరలాడుతుంది. తెగిపోయిన ఆ కాలి మాంసం ముక్కపట్టుకుని చూడండి. వేడిగాలేదూ? ఇంకా రక్తం పారుతూనే ఉంది. ఆ ప్రక్కన ఇంకా గుండె కొట్టుకుంటూనే ఉంది...అమ్మయ్యో! ఇది ఒక్కటే కాదు. వందలు, వేలు, లక్షలుగాజుకు మరణిస్తున్నారు... ఇదంతా ప్లాను ప్రకారం అలోచించి అందనా వేయబడి జరుగుతూంది ... ఇదంతా మనకు తెలుసు. మనపత్రికలు వ్రాశేస్తూనేఉన్నాయి. కానివాటినిఆపివేయటంలా. మతాధికార్లు మొరపెట్టుకూనే ఉన్నారు. కాని దేవాలయద్వారాల మూత బడలా. ప్రజలూ వింటూనేఉన్నారు. కాని వారిలో నంచలనంలేదు.

"అవును. యూరపుదేశం మీకు చాలా దూరం...కాని నా వద్దకురండి. మన చికాగోలోనే... యీ రాత్రిపూటే, జరిగే ఘోరదృశ్యాలు చూడుదురుగాని, ఇరవై వేల మంది కార్మికులు మిల్లు గేట్లముందు మంచులోపడి ఆకలి బాధతతో కొట్టుకుంటున్నారు. హరికిండ్లూ, వాకిళ్లూలేవు. తిండి వస్త్రాలు లేవు. కటిక దారిద్ర్యం. ఈ చికాగోలోనే పది లక్షల మంది ముసలివాండ్లు కొటికాళ్ళు జాచుకుని ఉన్నారు. వారిని పాలిపెట్టే దిక్కు గూడా లేదు. ఇంకో పదిలక్షల తల్లులు చేతిలో గవ్వలేక పిల్లల పోషణకై దుర్భర యమయాతనలు భరిస్తున్నారు. ఇంకో నూరులక్షల బాలబాలికలు.త్రిప్పుపుట్టు ఒక్క రొట్టెముక్కకోసం చావకుండాబ్రతుకడానికి ఇరవై నాలుగు గంటలు దేహమ్ము కొనడానికి సిద్ధంగా ఉన్నారు. ఆకలి దృక్కులతో వేచియున్నారు ... ... అటు చూడండి ... అటు చూడండి ... ... ఆ ప్రక్కన వేయిమందో అంతకంటె కొంచెం హెచ్చు తగ్గునాగో ధనాఢ్యులున్నారు. వారిదే ఈ సంప్రదాయం. వారే ఈ పెద్దలు యజమానులు. వారే ఈ చికాగో (ప్రపంచానికి) నాయకులు ... వారు డబ్బు అడగనక్కర్లా. దానంతట అదే వస్తుంది. వారి పని అది ఖర్చుపెట్టటం

రీడిజగ్ అంతర్జాతీయ "వాణిజ్య ప్రదర్శన వస్తు" ప్రచార చిత్రం. వెనుకఉన్నది కొత్త టౌన్‌హాలు. ఇందులో ఈ అంతర్జాతీయ ప్రదర్శన సందర్భంగా వచ్చిన విదేశీ అతిథులకు వసతి కల్పించ బడుతుంది.

రూక విలువ తగ్గింపు

(8 వ పేజీ తరువాయి)

సూచన చేయలేదు. అందుచే ఇదిని దేశీ మారక ద్రవ్యనిధుల విషయం తర్వాత పుట్టిన ఆలోచన. ఈవాదనను మేము అంగీకరించాలం...

ఇక ప్రభుత్వ వాదనలను చూద్దాం. వారి మొదటి వాదన; రూకవిలువ తగ్గింపు ఎగుమతులను ప్రోత్సహించుతుందని. రెండవ వాదన. దిగుమతులను అది తగ్గించుతుందనీ, దిగుమతులకు ప్రత్యామ్నాయాన్ని ప్రోత్సాహపరచుతుందనీ, వారి మూడవ వాదన. వర్తక సమతూక పరిస్థితిఅభివృద్ధి చెందుతుందని. ఈ వాదనలను గురించి ఆలోచించాలి.అందుకు నేను ప్రయత్నిస్తాను. ఇవన్నీగాక, అమెరికా సహాయం గావాలంటే, రూక విలువ తగ్గింపు అవసరం అని కూడా ప్రభుత్వం అంటున్నది. దీని అర్థం ప్రభుత్వం ఒత్తిడి, బెదరింపు ఎత్తుగడలకు గురికాబడిందని అంగీకరించడమే. ఈ విషయాన్ని ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఆర్థిక మంత్రియో, ఆర్థిక మంత్రిత్వశాఖయో పెట్టదించినట్లు నాకు జ్ఞాపకం.

ఈవాదనలను పరిశీలించదాం. అలా పరిశీలించడానికిముందు జాతీయ ఆర్థిక వ్యవస్థపై రూకవిలువ తగ్గింపు ప్రభావం గురించి కొంత చెబుతాను. మొట్టమొదట నే నొక విషయం చెప్పాలి: మన ఆర్థికాభివృద్ధి కొన్ని స్వతంత్ర ధోరణులను కల్గియుంది, మనది పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థయేకాని, ఆర్థికాభివృద్ధి కొన్నివిధాల స్వతంత్ర పంథాలో పెంపొందుతోంది. కాని ఇపుడు రూకవిలువ తగ్గింపు, ఆర్థికాభివృద్ధి యొక్క స్వతంత్ర ధోరణిపై పరిగానెత్తిన కొడుతోంది. దాని ఫలితంగా స్వతంత్ర పైఖరి అనే అంశం నాశనమైంది.

ఇప్పుడేదేశరుణాల విషయం తీసుకుందాం. రూక విలువను తగ్గిస్తూ చేసిన ఒక్క కలం పోటుతో మన విదేశీ అప్పులు రు. 2733 కోట్లనుండి రు. 4102 కోట్లకు పెరిగాయి. రు. 1369 కోట్లు పెరిగాయన్నమాట.

అంటే ఒక పూర్తి సంవత్సరం దిగుమతులకు ఈ పెరుగుదల సమానం అన్న మాట, మరొకరకంగా చెప్పాలంటే, మొత్తం జాతీయ ఆదాయంలో 10 కంటె తక్కువ లేదా 8 నుండి తొమ్మిది శాతంతో ఇది సరిపోతుంది. అందుచేత ఒక్క కలంపోటుతో దేశరుణం ఇంతమేరకు పెరిగిందనే విషయాన్ని గౌరవ సభ్యులు గమనించాలి, ఈ మొత్తాన్ని తీర్చేభారం ప్రస్తుత తరాలవారిపైనేగాక, ఇంకా పుట్టబోయే తరాలవారిపైన కూడా పడుతోంది. ఇంతమేరకు జాతీయ ఆర్థికవ్యవస్థ అమెరికన్లకు తదితరులకు తనఖా పెట్టబడింది,

స్టెర్లింగు అప్పులను తనివేస్తున్నాం

ఈ ప్రభుత్వం ఇదివరకే చేసినఅప్పుల మొత్తానికి, వడ్డీకిగాను రూకవిలువ తగ్గింపు మూలంగా, రు 88 కోట్లు అదనంగా 1966-67 లో మనం చెల్లించవలసి యుంటుందని నేను చెప్పదలచుకొన్నాను. ఇది ఇంకా పెరుగుతూనే ఉంటుంది.

మనం కొంత వెనుదిరిగి చూదాం. 1947 ఆగస్టు 14 న.ఇపుడు మనం 1966 ఆగస్టులో ఉన్నాం. 19 ఏండ్ల క్రితం. భారత దేశపు స్టెర్లింగ్ అప్పులు రు. 1200 కోట్లు ఉన్నాయి. ఇందులో పాకిస్తాన్ వంతు చేర్చలేదు. పాకిస్తాన్ వంతు కూడా చేర్చితే, అంటే అవిభక్త భారతదేశపు స్టెర్లింగ్ ఋణాలు రు. 1500 కోట్ల దాకా వున్నాయి.

"1950-51 లో మొదటి పంచవర్ష ప్రణాళిక ప్రారంభములో మన విదేశదుణం రు. 32 కోట్లు వుండి. ఇపుడు రూకవిలువ తగ్గించిన తర్వాత మన విదేశీ రుణం రు. 4102 కోట్లు. ఇందులో కొంత భాగం మన ఆర్థిక వ్యవస్థకు ఉపయోగించు కొన్న మాట నిజమే. ఆ విషయం నేనర్థం చేసుకోగలను. కాని ఈ రెండింటికి గలతేడా రూకవిలువ తగ్గింపు పరిస్థితులలో అర్థం చేసుకోవాలి. భారత దేశ కంపెనీల విదేశ రుణాలు ఇపుడు 57.5 శాతం పెరుగుతాయి. వడ్డీ 7 శాతం నుండి కనీసం 9 శాతం వరకు ఈ ప్రయివేటు కంపెనీల ముఖ్య విదేశీ రుణాలకు పెరుగుతుంది.

ఈ దేశంలోని కొన్ని ప్రయివేటు కంపెనీలు రూక విలువ తగ్గింపు దృష్ట్యా తమ అప్పులకు తిరిగి విలువ కట్టాలని కోరుతున్నాయి, ఇటీవల శ్రీ జె. ఆర్. డి. టాటా ఒకచోట మాట్లాడుతూ, టాటా బిరన్ అండ్ స్టీల్ కంపెనీ అప్పులకూ విదేశీ ఋణాలకూ, విదేశీ అప్పులకూ లంకె ఉన్నదికాబట్టి వాటికి తిరిగి విలువ కట్టాలనీ, అంటే వాటి విలువ పెంచాలనీ కోరారు...

విదేశీ రుణాలపై ఆధారపడ్డ మన పారిశ్రామిక పథకాలు ఆలస్యమవుతాయి. అలాంటి పథకాలకు కోత తప్పదు, లేదా వాటిని కుదించడమో, నిరుత్సాహ పరడమో, జరుగుతుంది. ఈ పథకాలకు కావలసిన విదేశీ భాగాలకు సంబంధించిన వరకు ధరలు పెరుగుతాయి. ఈ విషయాన్ని మనం అర్థం చేసుకోవచ్చు. ఉక్కుపథకాలకు రూక విలువ తగ్గింపుకు పూర్వం కంటె మరో రు. 200 కోట్లు ఎక్కువ కావచ్చునని అంచనా.

దిగుమతుల నిర్వహణకు అయే భారీ ఖర్చుల సమస్యను కూడా మనం ఎదుర్కోవలసి వస్తోంది. రూకవిలువ తగ్గింపు తర్వాత ఈ దిగుమతుల నిర్వహణ పని ప్రారంభం కావడంతో ధరలపై దాని ప్రభావం పడుతుంది. అంతేగాదు. చిన్న, మధ్యరకం పరిశ్రమలపైకూడా దాని ప్రభావం పడుతుంది, చిన్నవీ, మధ్యరకమూ పరిశ్రమలనేకం పెద్దవాటితో తీవ్రమైన పోటీకి తట్టుకొని తమను నిలబెట్టుకొనే పరిస్థితిలో ఉండవు. విదేశ యంత్ర విడిభాగాలకుఎక్కువ రూపాయలను ఖర్చు చేయవలసివస్తుంది...

వ్యవసాయ కార్యక్రమం సంగతిఏమిటీ? వ్యవసాయంలో పాంద్రవ్యవసాయ పథకం గురించి శ్రీసుబ్రహ్మణ్యం చాలాసార్లుచెబుతూ వచ్చారు. ఈ సందర్భంలోకూడా రూక విలువ తగ్గింపు తర్వాత మనం దిగుమతి చేసుకొనే ప్రతిదాని ఖరీదూ 57.5 శాతం పెరుగుతుంది. శ్రీ అశోకమెహతా ఒక ఉపన్యాసంలో 20 లక్షల టన్నుల ఎరువులు రు. 12 కోట్లపుతాయని అన్నారు. అవి ఇపుడు సహజంగా రు. 20 కోట్లపుతాయి. వచ్చే బడేం ఖర్చులో అంటే 4 వ పంచవర్ష ప్రణాళికలో పెద్ద పథకాలు మొదలైనవి పనిర్వర్తించేందుకు,ఎరువుల ఫ్యాక్టరీల వగైరాలకు మనకు రు 450 కోట్లు అవసరమని అయన అన్నారు. ఇపుడు ఆ మొత్తం రు 600కోట్లకు పైగా గారపోయినా, కనీసం ఆ మొత్తమైనా అవుతుంది. అందుచేత ఈ పథకం, సాంద్ర వ్యవసాయ పథకం, దేశానికి అందుబాటులోలేదు. అవసరాలను భరించే శక్తిలేదు. అప్పుడే ఈ పథకం బుట్టదాఖలా చేయబడింది.

ప్రస్తుత ప్రభుత్వ విధానాలను గమనించినట్లయితే, రూకవిలువ తగ్గింపు, మన వ్యవసాయ,కర్మాగార వ్యవస్థకు వినాశకరమైనదెబ్బ. సంవత్సరాలుకొలదీ జాతీయ ఖజానాలో దీనికి భారం ఎక్కువైంది. దేశభవిష్యత్తు తాకట్టు పెట్టబడింది.

రూక విలువ తగ్గింపు ఎగుమతులను ప్రోత్సహించుతుందనే వాదనను పరిశీలించదాం. అంతర్జాతీయ మార్కెటులో మన ఎగుమతుల ధరలు ఎక్కువగా ఉన్నట్లు చెబుతున్నారు. కాని మా దృష్టిలో ఇది నిజం కాదు. 1965-66 వాణిజ్యమంత్రి నివేదికలో 80 నుండి 82 శాతం వరకు మన ఎగుమతులు, అంతర్జాతీయ స్థాయిలోనే దాదాపు జరుగుతున్నాయని ఉంది. అందుచేత మన ఎగుమతుల ధరలు ఎక్కువగా ఉన్నాయనే వాదన నిల్వదు. ఎందువల్లనంటే పై నివేదికే ఆ విషయం సరికాదని తెలియజేసింది. 18 నుండి 20 శాతం వరకు మాత్రమే ప్రభుత్వ సబ్సిడీలఅవసరంవుంది. అందుచే పై వాదనంతా తప్పు.

రూక విలువ తగ్గింపు తర్వాత భారత వాణిజ్య మండలి పరిశ్రమల సమాఖ్య ఒక ప్రకటన చేసింది. అందులో. రూక విలువ తగ్గింపు తర్వాత మన ఎగుమతుల లక్ష్యాలను నిలబెట్టుకోగలమా? అని సందేహం వెలిబుచ్చింది. రూక విలువ తగ్గింపుకు పూర్వము ఉండే రు. 5100 కోట్ల ఎగుమతులనైనా నిలబెట్టుకోగలమా? అని సందేహం వెలిబుచ్చింది. ఆ విధంగా వాణిజ్య మండలి పరిశ్రమల సమాఖ్య సందేహాన్ని వెలిబుచ్చింది.

రూక విలువ తగ్గింపు తర్వాత ఎగుమతుల లక్ష్యం రు. 8000 కోట్లకు ఉండుండవి ప్రభుత్వం మనకు చెప్పింది. పాత రూపాయి విలువలో చెబితే ఇది రు. 5100 కోట్లతో సమానమే. ఇపుడు రూపాయి విలువ పడిపోయింది.

రూక విలువ తగ్గింపునకు పూర్వపు రూపాయలలో చెప్పాలంటే,ప్రభుత్వం నిజంగా ఎక్కువ ఆదాయాన్నేమీ ఆశించడంలేదు పరిస్థితి దాదాపు యథాతథంగానే ఉంటుంది. ఇపుడు కనపడే తేడా రూపాయివిలువ తగ్గింపువల్ల ఏర్పడినదే.

మన ఎగుమతి వస్తువులలో 75 శాతం విస్తరింప వీలులేనివి. ఇది అన్ని అధికార నివేదికలలోనూ అంగీకరింపబడింది. జూట్ (జనపనార) దూది, తేయాకు, తోళ్ళు మొదలైనవి ఇవి. ఈ సందర్భంలో కూడా ఎగుమతి వర్తకం విస్తరించడానికి అవకాశం చాలా పరిమితమైనది. వాస్తవానికి తేయాకు ఎగుమతి 1956 లో 52 కోట్ల 90 లక్షల పౌనులుకాగా, 1965లో 44 కోట్ల పౌనులకు పడిపోయింది. అది దిగజారుతున్న పరిస్థితి. దానిని అభివృద్ధిచేయడం సాధ్యమని నేను భావించను...

ఒకవేళ దీనికి గిరాకీ పెరుగుతుందనే అనుకొందాం. అపుడుమనం ఉత్పత్తిచేసే స్థితిలో ఉన్నామా? తోటలలో ఉత్పత్తిని పెంచడం సాధ్యమా? తేయాకు యోజనభవనంలోగాని, ఆర్థికమంత్రి లేక ప్రధాని నివాసంలోగాని పెరుగదు. అది మనదేశం తోటల్లో పెరుగుతుంది. పెరుగుదల అంత సులభంగా జరగదు...

జనపనార, తేయాకు ఎగుమతులతో సంక్షోభం

దేశంలో ముడి జనపనార కొరత వుంది. ఇటీవల కొన్ని జూట్‌మిల్లులు మూతపడటం సంభవించింది. ఆ సమయంలో భారత జూట్ మిల్లు యజమానుల సంఘానికీ, ప్రభుత్వానికీ మధ్య జూట్ మిల్లులు పాక్షికంగా మూతపడటం గురించి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయి. రూకవిలువ తగ్గింపువల్ల ఎక్కువ జనపనార ఉత్పత్తి అవుతుందనేలాంటి కబుర్లు ప్రభుత్వం చెప్పడంవల్ల లాభంలేదు. జనపనార పరిశ్రమను కొనసాగించడమే సాధ్యంకాని కాలం ఉంది. అటువంటప్పుడు రూక విలువ తగ్గింపువల్ల జనపనార ఉత్పత్తి ఎక్కువవుతుందని ప్రభుత్వం చెప్పడంవల్ల ప్రయోజనంలేదు.

అందుచేత అవసరపు ఎగుమతులనేది మిథ్య రూక విలువ తగ్గింపువల్ల అవసరపు ఎగుమతులు బరిగేమాట వట్టిది...

రూక విలువ తగ్గింపువల్ల గుత్త వ్యాపారులలోకొద్దిభాగం పురోగతనినులయ్యే మాట నిజమే. వారుఒక డాలర్‌కు ఎక్కువ రూపాయలు సంపాదించుతారు. ఈ విషయంలో సందేహంలేదు. మీకు ఎక్కువ డబ్బుండవచ్చు. కాని అది ఆర్థిక వ్యవస్థకు ఎలా ఉపయోగపడుతుంది. మనం ఎక్కువ వస్తువులు పంచవలసి ఉంటుంది గనుక ఆర్థికవ్యవస్థ దెబ్బ తింటుంది. ఇక్కడి ఎగుమతిదారులనికి, ప్రయివేటు ఎగుమతి దారులనికీ లాభం వుంటుంది. అతడు ఎక్కువ సంపాదించగలడు, ఎక్కువ వ్యయం చేయగలడుకూడా. కాని దేశం మాత్రం అలాంటి దాలర్‌ను సంపాదించడానికి కష్టపడి పని చెయ్యాలి. దీనికి కారణం అతి సామాన్యమైనదే. మనం ఒకటిన్నర రెట్లు అందే ఎక్కువ వస్తువులు ఎగుమతి చెయ్యాలి. అందే ఆ వస్తువులను మన కార్మికులు ఉత్పత్తి చేయవలసి ఉంటుంది.

రూకవిలువ తగ్గింపువల్ల అమెరికా లో ఉత్తమ చికిత్స

డాక్టరు ఎ. పూర్ణచంద్రరావు, N.D.F.N.F.U. (Ceylon) R.A.M.
నెర్వు స్పెషలిస్టు.
P.W.D. క్వార్టర్సువద్ద, మ్యూజియంరోడ్డు
గవర్నరుపేట, విజయవాడ-2.

నారసింహలేహ్యం

బంగారు వంటిది. మేహము, నిక్కాక నిస్సత్తువను హరించి బలమును, రక్త వృద్ధిని కల్గించును. 20 తు. డబ్బీ రు. 4-50.

రోజాపుష్ప లేహ్యము

అజీర్ణం, గర్భవాతం, మలబద్ధకం, హరించి, చక్కగా విరేచనమును, జీర్ణశక్తిని కలిగించును. 15 తు. డబ్బీ రు. 1-75. పోస్టేజి రు. 1-30. మా క్యాటలాగు, క్యాలండరు ఉచితం.

పి.సి.ఏ. అండ్ కో: ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరు జిల్లా.

EDUCATIONAL

Account Test (Andhra Pradesh) for Executive Officers, Subordinate officers, Parts: I, II; P. W. D., Headmasters, Deputy inspectors Test, Zilla parishad account Test, Postal Tuition offered. Prospectus Free. Apply to:—

Account Test Institute,
Egmore, MADRAS—8.

వాటర్‌బరీస్ కాంపౌండ్

ఎఱ్ఱ లేబిలు

త్రాగి జలుబును దగ్గును ఎదుర్కోండి



వాటర్‌బరీస్ కాంపౌండ్ దగ్గు, జలుబు, శ్వాసనాళపు అస్వస్థతలు, ఉబ్బసపు అసౌఖ్యములను నివారించుటకు శక్తిని కలిగించును.

వార్నర్-హిందూస్తాన్ లిమిటెడ్, బొంబాయి

శపథం

— శ్రీ గొట్టుముక్కల కృష్ణమూర్తి

యోగాలకు ఉప్పిపోను -
భోగాలకు పొంగిపోను,
రాగాలకు లొంగిపోను,
రోగాలకు కృంగిపోను.
ఏల నన్ను వంచింపగ -
ఏమేమో కలగందురు?
ఏల వృథా - జయమందరు!
పొగడి పొగడి, పొంగింపగ,
ఉరు పథమ్ము కుప్పింపగ
తెగడి తెగడి దిక్కురంగ
బలి పదమ్ము పట్టంగ
ఏల నన్ను మభ్యపెట్ట
ఏమేమో కల్పింతురు?
ఏల వృథా - శ్రమగొందురు!
ఆకాశపు టంగి దొడగి
అధికారపు గద్దెలెక్కి
నలువు కొంగజపము గుట్టు -
చేతు జగము లంత రట్టు
ఏల నన్ను జడిపించగ -
ఏమేమో వూహింతురు?
ఏల వృథా - నశియింతురు
నన్నొంచవు నన్నుంచవు,
మురిపించవు మరిపించవు,
రంజించవు భంజించవు
బాధించవు సాధించవు
ఏల నన్ను తనియింపగ-
ఏమేమో ఊహింతురు?
ఏల వృథా - తపియింతురు!
మేకవన్నె మెకరాజులు;
గుహదాగిన గుర్తించెద!
దేశభక్తో ద్రోహయుక్తో
ప్రజనోటనె పలికించెద!
ఏల వీవు వెనుక నక్కి
ఏమేమో సకిలింతురు!
ఏల వృథా - ఇగికింతురు!
ఆర్త జనుల ఆక్రందన -
పీడజనుల పరివేదన
కవనమల్లి కంఠమెత్తి
గర్జించెద నిర్జించెద
ఏల నన్ను ఉడికింపగ -
ఏమేమో తలగొందురు!
ఏల వృథా - బలియౌదురు!
ఇంటిపేర నింక నింక
నధికారము లాక్రమించి
ప్రజలకంట కొట్టికార
మెగిరి నిక్కి నీలుచున్న
పెద్దన్నల పీఠికీర్తు
ఏల నన్ను బెదరింపగ-
ఏమేమో యత్నింతురు?
ఏల వృథా - ఏల వృథా!

అణుపు.

అందరూ "మన చికాగో, అని కేకలు వేస్తున్నారు. అరుణ పతాకాలు విద్యుత్కాంతితో మెరుస్తున్నాయి. చల్లనిగాలికి అల్లలనాడుతున్నాయి. వైరి దీన హృదయ విదారణంగా కార్మిక చిహ్నం తళతళ మెరుస్తూంది.

కార్మికులంతా, సభికులంతా ఊరేగింపుగా బయలుదేరారు. ఆ నిశీథాత్రిలో, ఆ గాఢాంధకారంలో, శరీరాన్ని ఘనీభవింపచేసే ఆ చలిలో - ఎగరకొట్టే చలిగాలిలో - పోతున్నారు నినాదాలతో - పతాకాలతో - నూత్న సమాజ స్థాపనానికి - ఆ మొండి ధైర్యంతో, అనంచ

తనయుగాక, రుక్మిణికి పారిజాతాన్ని యిచ్చినందుకు అలిగిన సత్యభామ (జమున)ను లాలింప జూస్తున్న శ్రీ కృష్ణుడు (రామారావు)

శ్రీకృష్ణతులాభారము

నాటకాల ద్వారా నైతేనేమి, ఇదివరకు తీసిన చలన చిత్రాల వల్లనేమి 'శ్రీకృష్ణ తులాభారము' ఎంతో ప్రసిద్ధిచెందిన పౌరాణిక గాథ. చలన చిత్ర నిర్మాణం అరంభమైన తొలిదశలో, 1935 లో, ఈ చిత్రం నిర్మింపబడింది, తిరిగి శ్రీ సి. ఎస్. రావు దర్శకత్వాన శ్రీ రాజరాజేశ్వరీవారు సుమారు పదేళ్ల క్రితం శ్రీకృష్ణ సత్యభామ రుక్మిణీ నారద వసంతకులుగా వరుసగా రజనీరామయ్య, ఎస్. వరలక్ష్మి, శ్రీరంజని (జూనియర్) పి. సూరిబాబు, రేలంగి నటించగా 'శ్రీకృష్ణతులాభారము' మరొకసారితీశారు.

నిర్మాణం : సురేశ్ ప్రొడక్షన్స్
నిర్మాత : డి. రామానాయుడు
దర్శకుడు : కె. కామేశ్వరరావు
కథనం : సముద్రాల
పాటలు : సముద్రాల, శ్రీ శ్రీ, దాశరథి, ఆరుద్ర, కొసరాజు
సంగీతం : పెండ్యాల
ఛాయ : అన్నయ్య
కళ : రాజేంద్రకుమార్
నృత్యం : కె. ఎస్. రెడ్డి
కూర్పు : మార్తాండ్
విడుదల : విజయా

నేపథ్యగానం: ఘంటసాల, మాధవపెద్ది సత్యం, పిఠాపురం, వెంకట్రావు, పి. లీల, పి. సుశీల, వసంత, స్వర్ణలత.

నటీనటులు : రామారావు, జమున, అంజలీదేవి, కాంతారావు, రాజనాల, ఎస్.వరలక్ష్మి, పద్మనాభం, వాణిశ్రీ, ఎల్. విజయలక్ష్మి, కృష్ణకుమారి, అనూరాధ, మీనాకుమారి, యువ్యేంద్రమణి, జయంతి మొదలగువారు.

పౌరాణిక గాథ కనుక నేటి ప్రముఖ నటులతో మరింత భారీ స్థాయిలో సురేశ్ ప్రొడక్షన్సువారు ఇంకొకసారి నిర్మించారు.

విశేషమేమంటే ప్రతివారికి దాదాపు కంఠస్థమైనంతగా ప్రచారం పొందిన "ఎలే మంచిచొకబేరమూ", "మీరజాలగలడా నా యానతి" వంటి పాటలతోపాటు, "సర్వేశ్వరుండగు శౌరి..."వంటి పద్యాలను, అలనాటి ఆంధ్రభోజుని ఆస్థానకవి తిమ్మన రచించిన కమ్మకమ్మని కవితలను గూడా కలుపుకొన్నారు. ఈ పద్యాలు ఈ చిత్రానికి వన్నెలు చిన్నెలు తెచ్చాయి. వాటి కవితా సౌందర్యం, వర్ణనా వైచిత్ర్యమట్టిది. ఇక సంభాషణకర్త (ఆ రూపేణా కథాసంవిధాన కర్తకూడ) శ్రీ సముద్రాల వారి సంభాషణలు, వారి భాషావైదుష్యాన్ని చాటుతాయి.

ఇక వెంటనే పేర్కొనవలసిన వారు కళాదర్శకులు శ్రీ రాజేంద్రకుమార్. సత్యామందిరాన్ని, అమరేంద్రుని సభామందిరాన్ని నందనోద్యానవనాన్ని, సుందర శిల్పంతో ఆయన సొగసుల తీర్చినారు. వేషధారణలో కూడా అందాలు దిద్దినారు.

* * *

నరకాసుర సంహారానంతరం ద్వారకకు సత్యాసమేతుడయి వచ్చిన శ్రీకృష్ణుని స్వాగతంతో కథ ఆరంభమౌతుంది. అందవతినని, ఐశ్వర్యవతినని అనలే స్వాతిశయంగల సత్యభామ నరకాసుర సంహారం తనవల్లనే సాధ్యపడినట్లు భావించుకొని మరింత గర్విష్టి అయింది. ఆమె గర్వభంగం సాధింపటానికై శ్రీకృష్ణ నారదులు ఒక నాటకాన్ని ఏర్పరచుకొన్నారు.

అభినందన సూచకంగా నారదుని మూలంగా శ్రీకృష్ణునికి ఇంద్రాణి (ఎస్.వరలక్ష్మి) పంపిన పారిజాత సుమాన్ని రుక్మిణీదేవి తలలో శ్రీకృష్ణుడలంకరించడంతో సత్యభామ ఉగ్రురాలై కోపగృహాన్ని అలంకరించింది. ఆమె సననుయించుటానికై సత్యప్రియుడు పారిజాత వృక్షాన్నే తెచ్చియిచ్చుటకు ఆమెతోసహా అమరావతికి వెళ్ళాడు. అక్కడ అభ్యర్థించి గాక అభిశపించి సత్యభామ, ఇంద్రుని ఇంద్రాణిని కించపరచి, మగనిచే పారిజాత వృక్షాన్ని తెప్పించి తన ఉద్యానవనంలో నాటించింది.

రుక్మిణి పుట్టినరోజుననే, తన పెట్టిన రోజంతా సత్యభామ పోటీ చేరంటం పెట్టింది. ఎట్టకేలకు కృష్ణుడు రుక్మిణి విందు సంగీకరించడంతో సత్యభామ ఖిన్నురాలయింది. నారదుని ప్రేరణపై భర్తృవశంకరమైన వ్యూహక ప్రణాళిని ఆమె సంకల్పించి తన ఐశ్వర్యరాశిచే శ్రీకృష్ణుని తులలో తూచలేకపోయింది. ఏనయ సౌజన్య మూర్తి రుక్మిణి తులసీ దళ మాత్రముననే భర్తను తూచడమూ, తత్ఫలితంగా సత్య సిగ్గుపడ్డ కావడమూ మొదలగు కథా విశేషము లందు తెలిసినట్టిదే.

* * *

ఇక నటులు : శ్రీకృష్ణునిగా రామారావు, సత్యభామగా జమున, రుక్మిణీగా అంజలీదేవి, నారదునిగా కాంతారావు వసంతకునిగా పద్మనాభం ప్రళంసనీయంగా నటించారు. అందులోనూ సత్యగా జమున శృంగార దుఃఖరసాలను చక్కగా అభినయించగా, రుక్మిణీగా అంజలీదేవి అసమానంగా నటించింది.

దేవేంద్రునిగా మిక్కిలినేని, శచిగా ఎస్. వరలక్ష్మి, అదితిగా ఋష్యేంద్రమణి, నళినిగా వాణిశ్రీ, మాలతిగా మీనాకుమారి, రంభగా ఎల్. విజయలక్ష్మి, తాంబులతిగా కృష్ణకుమారి, తదితరులు తమ తమ పాత్రలను అవధులమేరకు చక్కగా నటించారు.

పెండ్యాల సంగీతం కూడా శ్రావ్యంగా శ్రవణసుఖదంగా వుంది.

రుక్మిణీ సత్యభామల ఇష్టసఖులైన నళినీ వసంతలను, కృష్ణుని ప్రియ సఖుడైన వసంతకునికి ముడిపెట్టి హాస్య కల్పనకు పూనుకొనడం శోచనీయం. అసలు రాణుల ఇష్టసఖీమణులు ఇలాంటి సామాన్య స్థాయివాడు కాదు. వారు వినయశీల వతులైన శుద్ధాంతకాంతలు. ఇక హాస్యచాతుర్యవిద్యా విశేషతకలిగినట్టివారూ, మంత్రులంతటిస్థాయి గలిగినట్టివారూ అయిన వసంతకుని వంటి వయస్కులు ఇట్టి చవకబారు హాస్యపనులూ కాదు. వారు కించిత్ హాస్య ప్రియులైనా నిశిత సమస్యల నళువుగా పరిష్కరించజాలిన మంత్రాంగాలోచనా నిపుణమతులు గదా! అలాంటివారికి ప్రేమలు ముడిపెట్టి ఆ పాత్రలను వాడటం మాత్రం బాగుండలేదు. పైగా శ్రీకృష్ణుడంతటివాడు సత్యామందిరానికి వస్తుండగా, సత్యచెలికత్తె నళిని కించిద్వినయమైనా లేకుండా మరింత భీష్మించి వహరా తిరగడం ఏమి ఉచితం!

శ్రీకృష్ణునికి ఇంద్రసభలో స్వాగతమిస్తూ రంభ పాడిన పాట చక్కగా వుంది. కాని ఆ పాటను మరింత ఉదాత్తశైలి నృత్యాన్ని మరింత సాత్వికాహార్యాన్ని నృత్య కళాదర్శకులు రూపొందియుండవలసింది.

ఏదో సామాన్యాభిరుచి సంతృప్తికై అక్కడక్కడ యిటువంటి ఒకటి అరా లోపాలువున్నా, మొత్తంపైన దర్శకుడేమి రచయిత యేమి కావ్యపురాణాది విషయాలలో అనుభవజ్ఞులు గనుక కనువిందుగా, చిత్రాన్ని తీర్చినిద్దారు.

— యశోధర

కత్తిపోటు

జ్ఞానవద చిత్రాలలో కొట్లాటలకు, రుచులకు కారణం, కాంత, రాజ్యకాంతలు తప్ప ఇంక వేరే ఏమంటుంది? ఇందులో కూడా ఆ రెండే కథకు నడుపుతాయి.

ఆ రాజ్య నేలాధిపతి ప్రచండుడు (ఉదయకుమార్) తన ప్రియురాలు కళావతి (వాణిశ్రీ) ద్వారా రాజుకు విషప్రయోగం జరిపించి తానే రాజ్యాన్ని స్వాధీన పరచుకొంటాడు. అప్పటినుండి రాణిని బంధించి రాజకుమారి

నిర్మాణం: మంజులా సినీ సిండికేట్; నిర్మాత: యు. విశ్వేశ్వరరావు; దర్శకుడు: వై. ఆర్. స్వామి; మాటలు: మహారథి; పాటలు; వట్టాని; సంగీతం: పామర్తి. ఉపేంద్ర కుమార్; విడుదల: ప్రీమియర్.

వాసంతి (ఉదయ దంపతిని) చేపట్టాలనే యత్నంలో వుంటాడు.

మరొకవైపక్క మహారాజుకు విధేయుడైన మంత్రి, మరికొందరు ప్రచండునికి వ్యతిరేకంగా పనిచేస్తుంటారు. అలాంటివారిలో "కత్తిపోటు" అను మారుపేరుగల విజయుడు (రాజకుమార్) ఒకడు. తనకు తీవ్రప్రతిద్వంద్వి అయిన విజయుని మట్టుపెట్టాలని ప్రచండుడు జరిపిన ప్రయత్నాలు విఫలమై, చివరకు అతని చేతుల్లోనే చస్తాడు. యువరాజురాజ్యాభిషిక్తుడు కావడం రాజకుమారిని విజయుడు చేపట్టడం అంతా మామూలే.

"మహావీరుడు" అన్న కన్నడ చిత్రం "కత్తిపోటు"గా అనువదింప బడింది.

'అడుగు జాడలు'లో రామారావు, జమున

సినిమా

రూపాయి వెల తగ్గింపువలన నిర్మాతలు సినిమాల నిడివిని నాల్గోవంతు తగ్గించుతారా?

రూపాయి విలువ తగ్గిన ఫలితంగా విదేశాలనుండి, చలన చిత్ర పరిశ్రమకు అవసరమై, తెప్పించుకొనబడుతున్న సరుకుల ధరలు ముఖ్యంగా, ముడిఫిలిం ధర 100కి దాదాపు 50 వంతులు పెరిగింది. ఇది నిర్మాణంలో చాల పెద్దబరువైనందున, ఇకనుండి చిలన చిత్రాల నిడివిని నాలుగువేల మీటర్లకు (సుమారుగా 13వేల అడుగులకు) తగ్గించుకోవాలనిని నిర్మాతలునిర్ణయానికివచ్చినట్లు తెలుస్తున్నది అంటే ఇప్పుడు సుమారుగా సగటున 16-17 వేల అడుగులుండే సినిమాలలో నాల్గవవంతు తగ్గుతుందన్నమాట

దీనిమూలంగా పనికిమాలిన సన్నివేశాలూ, అవసరంలేని నృత్యాలు మొదలయినవి తగ్గి కథలు సూటిగా నడిచే వీలుందనీ, ఆ విధంగా యిది, ఒక విధంగా మంచికే వచ్చిందనీ అంటున్నారు.

'సుగంధమాల' షూటింగ్ అరంభం

శ్రీపతి మూవీస్‌వారి "సుగంధమాల" షూటింగ్ ప్రారంభోత్సవము ఆగస్టు 27 న ప్రకాష్‌స్టూడియోలో జరిగింది.

దీంలో నూతన నటీనటులు మాస్టర్ దశరథ్, డి. యస్. మూర్తి సి. హెచ్. అప్పారావు శర్మ, డి. వెంకటేశ్వరరావు, దిలీప్ కుమార్ రత్నశ్రీ శ్రీలతలతో పాటు అంజలీదేవి, పుష్పవల్లి, రాజశ్రీ ఉదయం దండ్రిక రఘురామయ్య, యస్. వి. రంగారావు, నల్లరామమూర్తి, వగైరాలు పాల్గొంటున్నారు.

దర్శకుడు: దయానంద, మాటలు పాటలు: విద్వాన్ మల్లాది సత్యనారాయణ, ఛాయ: చంద్రశేఖర్, కళ: శ్రీనివాసరావు, నిర్మాత: సి. డి. రామయ్య.

జగపతివారి 'అస్తిపరులు'లో నాగేశ్వరరావు, జయలలిత

కథా ప్రధానమైన కుటుంబ చిత్రం "మా అన్నయ్య"

సాంఘిక చిత్రాలంటూ పాక్కుల్లో అబ్బాయి అమ్మాయిల పాటల చిత్రాలు వస్తున్న నేటి పరిస్థితుల్లో ఇటువంటి చక్కని కుటుంబ కథా చిత్రం, లేదా సాంఘికచిత్రం అది తమిళం నుండి తెలుగులోకి అనువదించబడినదైనా సరే - రావడం హర్షణీయంకాక తప్పదు.

ఇందులోని ప్రతి ముఖ్య పాత్ర భిన్న స్వభావాలకు సంకేతం. మంచితనానికి కృతజ్ఞతకు సారథి; గుణవంతురాలైన ఆడపిల్లలు సుమతి; చేతిలోని డబ్బులో లోకాన్ని హింసిస్తూ, రోజు రోజుకు కొత్తమోజులను కోరే ప్రవృత్తున్న రౌడీలవు మధు; మహా చక్కని బ్రతుకు బ్రతుకుతూ అవరగిరీశంలా మెలిగేవాళ్లకు "రాజ్ బహద్దూర్"; ధనంకన్నా గుణానికి విలువ నిచ్చేవారికి పరబ్రహ్మం; తనకు చదువులేకున్నా తనభార్య చదువును, తనకు చిన్నతనమని భావించక, ప్రోత్సహించగల్గిన ఉదారులకు బ్రహ్మయ్యపాత్రలు సంకేతం.

అంతకంటే ముఖ్యం, తనకంటె తక్కువ చదివినవారిని పెండ్లిచేసుకొనడమే న్యూనతగా ఎంచబడే సమయంలో, దాదాపు నిరక్షరకుక్షి అయిన భర్తతో అరమరలులేక కాపురం చేసుకుపోవటానికి అభ్యంతరపడని యువతిగా కథకుడు సుమతిని మలచటం.

అయితే ఈలాంటి భర్తనుఅమెకోరి చేసుకోని మాట నిజమే, పరిస్థితుల ఒత్తిడి మూలంగా విధిలేక చేసుకొన్న మాటా నిజమే. కాని చేసుకొన్న తర్వాత యిబ్బంది పడకుండా భర్త తక్కువ చదువు ఒక అనర్హతేమీ కాదనుకొనగలిగిన యువతులకు సుమతిని

నిర్మాణం: ఓ. పి. రాల్టన్స్
నిర్మాత, దర్శకుడు: ఓ పి. రాల్టన్
ఆలోచన: అక్తర్ ఉల్ ఇమాన్
సంగీతం: రవి
పాటలు: షకీల్
మాటలు: అహ్సాన్ రిజ్వి
కళ: శాంతిదాస్
నృత్యం: సోహన్‌లాల్, సూర్యకుమార్
ఛాయ: నారిమన్. ఎ. ఇరాని
నేపథ్యగానం: రఫీ, ఆశా
విడుదల: శ్రీవెంకటరమణపిక్చర్స్
నటీనటులు: మీనాకుమారి, ధర్మేంద్ర, శశికళ, లలితాపవార్, జీవన్, మదన్‌పురి, మన్ మోహన్‌కృష్ణ, సుందర్, టున్‌టున్, మధుమతి, రాణి, లక్ష్మీబాయి, సరోజ్, బేబీ ఫరీదా మొదలగువారు

నిర్మాణం: షా ఫిలిమ్సు, దర్శకత్వం: భీమ్‌సింగ్, కథ: గిడుతూరి సూర్యం, మాటలు: మహారథి, పాటలు: వట్టాని, సంగీతం: రాఘవులు, విడుదల: పూర్ణా.

సంకేతంగా చూపించి కథకుడు సాంఘికంగా కొంత సాహసమే చేశాడని చెప్పాలి.

* * *

తల్లి మరణించగా దిక్కులేని స్థితిలో పెంచిన రంగమ్మ కూతురు సుమతి (విజయకుమారి)ని, సారథి (శివాజీ గణేశన్) తన స్వంత చెల్లెలుగానే ఏలోటూ కల్గనీకుండా, తాను మామూలు రైల్వే డ్రైవరు అయినా, అప్పు తెచ్చి ఎం. బి. బి. ఎస్. చదివిస్తూవుంటాడు. సుమతిపై మధు అనే నంపన్న కుటుంబానికి చెందిన రౌడీ కన్నువేశాడు. పన్నాగం పన్ని సుమతిని పెండ్లి పీటలమీద అవమానింప జేశాడు. ఆ స్థితిలో తనకు బావమరిది అయిన బ్రహ్మయ్య (ఎస్. ఎస్. రాజేంద్రన్) అనే పల్లెటూరి వ్యక్తికిచ్చి అదే ముహూర్తంలో సుమతికి సారథి పెళ్లిచేశాడు. చదువులేకున్నా గుణానికి లోటులేని, బ్రహ్మయ్య సుమతిని ఎం. బి. బి. ఎస్, పూర్తిచేయించటాడు. రౌడీ మధు తన ప్రయత్నాలన్నీ విఫలంకావడంతో, సుమతిని దౌర్జన్యంగా ఎత్తుకుపోవాలని ప్లాన్ వేశాడు. కాని విఫలమైంది. ఇదే ప్రయత్నంలో ఈ సుమతా రైలులో వస్తున్న బ్రహ్మయ్యను తమ దొంగవ్యాపారపు రికార్డు దొరక్కుండా వుండేందుకు, రైలును ప్రేల్చివేయాలని చూశారు. దాన్ని విఫలం చేయడంలో సారథి చనిపోయాడు.

* * *

ముఖ్య పాత్రధారులందరూ చక్కగా నటించారు. 'రావుబహద్దూర్'గా ఎం. ఆర్. రాధా చక్కులమారి నటన దాగుంది. నాగేశ్ హాస్యమూవుంది. పాటలు తక్కువే అయినా-7- కథా ప్రవాహంగా నడిచేచిత్రంలో మూడు పాటలూ అవసరంగా రోచాయంటే కథ మాత్రమే వేగంగా నడవటాన్ని ప్రేక్షకులు ఎలా కోరుతారో తెలిపేందుకు చాలు.

— యశోధర

"హూల్ బార్ పత్థర్"లో రీటాగాశశిక

ఫూల్ బార్ పత్థర్

పువ్వులవంటి మృదు హృదయం వుండవలసిన బాల బాలికలు, తగిన పోషణ ఆదరణ లేక రాతిగుండెలవారుగా మారుతున్నారు. తమ స్థితిపట్ల వారికి గల విచార భావం లోకంపట్ల కసిగా మారుతున్నది. అందుకే అటువంటివారు. ఇతరుల దృష్టికి పరమరాక్షసంగా కనిపించే ఘోరకృత్యాలను నిర్బిడంగా చేస్తుంటారు.

ఇలాంటివాడే "హూల్ బార్ పత్థర్" (పువ్వులూ-రాళ్ళు)లోని శాకా (ధర్మేంద్ర). చిన్నతనంలోనే శాకాకు సాంఘిక దుర్లక్షణాలు అన్నీ అబ్బుతాయి. పెద్దయిన తర్వాత మాంచి చెయ్యి తిరిగిన రౌడీగా, దొంగగా, హంతకుడుగా తయారయ్యాడు.

గుండె రాయిగా మారిపోయిన ఇలాంటి వారిని మార్చాలంటే సాధ్యమా? ఆలన పాలన, మన్ననలు గల గుణవంతులయితే ఇది సాధ్యమేనని కథకుని అభిప్రాయం.

ఇలాంటి లక్షణాలన్నీ ఉన్నట్టి శాంతి (మీనాకుమారి),

వీరి కలయిక చిత్రంగా ప్రారంభమై, శాకాలోసంపూర్ణమైనమార్పుకుతోవతీస్తుంది.

శాకా అంటే, అతని బాస్(మదన్‌పూరి) కి ఎంతోయిష్టం. క్లబ్‌డ్యాన్సర్ రీటా(శశికళ)కు శాకా మరీ యిష్టమైనవాడు. అతనికి కావలసిన మదిర, మరికాక్షి, మహాభోగాలు అన్నీ అమరివున్నాయి.

ప్లేగ్ మూలంగా అందరూ ఇల్లూ వాకిలీ విడిచిపోయిన పరిస్థితులు దొంగలకు మంచి వాటమేగదా? అలాంటిస్థితిలో దొంగతనానికి వెళ్ళిన శాకాకు ఒక భవనంలో ఒక యువతి మూలుగు వినిపిస్తుంది. ఆమె మంచితనానికి తనకు తెలియకుండానే శాకా ఆకర్షింపబడ్డాడు ఆమెకు సపర్యచేసి స్వస్థతపరచాడు.

అత్తమామలచే ఈసడింప బడుతున్న శాంతికి మరిది అత్యాచారం కూడా ఎదురయ్యింది. ఆ పరిస్థితిలో శాకా కాపాడి తన యింటికి ఆమెను తీసుకెళ్ళాడు.

అమ్మలక్కల మూతి విరుపుల, ముక్కు విరుపుల మధ్య అక్కడ శాంతి చాలా చాలా శాంత సహనాలతో మెలిగింది. ఈ సందర్భంలోనే ఒకసారి ఒక వ్యక్తిని శాకాదండపోటుగా శాంతి నివారిస్తుంది. అప్పటినుండి శాంతిపట్ల ఆ వీధిలో కొంత సద్భావ మేర్పడింది.

దొంగతనం మానాలని శాంతి చెవినిల్లు కట్టుకొని పోరసాగింది. పది లక్షల డబ్బు వచ్చే ఒక దొంగతనాన్ని ఆఖరుసారి చెయ్యనీయమంటూ శాంతిమాటను త్రోసేసివెళ్ళాడు.

త్రోవలో అగ్నిప్రమాదంలో చిక్కుపడిన ఒక బాలికను కాపాడటంలో అతనికి మంచిగాయాలుతగిలాయి. కష్టంపైబడితికాదు.

శాకా ప్రవర్తన వాళ్ళబాస్‌కు దొరుకుండలేదు. ముఖ్యంగా రీటాను మరీ ఇబ్బందుపెడుతుంది. తనపోటీ వచ్చిందని శాంతి నెత్తుకొని రావటానికి కుట్ర పన్నింది. ఆ సందర్భంగా పోరాటంలో బాస్ చేతిలో రీటా, శాకాచేతిలో వాళ్ల బాస్ గుటుక్కుమన్నారు.

ఆఖరుకు, విధవశాంతి, శాకాలివిహాహానికి వీధిఅంతా సంబరం చేసుకొంటుంది.

* * *

నటనలో శాకా ధర్మేంద్ర నటనను ప్రత్యేకంగా పేర్కొనవలసివుంటుంది ఈ చాలా హుషారుగా నటించింది.

ఛాయ చెప్పేందుకులు. అంతమైన ప్రింటింగు. చక్కని ఛాయాగ్రహణం విశేషాన్నిస్తాయి. కేవలం విశేషమేగాక, నృత్యవర్తనగూర్చిన కథకూడా వుండటం దీని విశేషం.

మొత్తానికి విశేషానికి విశేషమూ, పాయింటుకు పాయింటూ అన్నీ ఇమిడేలా కథకుడూ, దర్శకుడూ చూశారు:

—యశోధర.

"లేతమనసులు"లో జమున జేమీపద్మిని

"లేత మనసులు"

ఏ. వి. ఎమ్. ప్రొడక్షన్సువారు అతి త్వరలో విశాలాంధ్రకు సమర్పించు తెలుగు చిత్రం "లేత మనసులు" విమర్శనాత్మకమైన కథా వస్తువుతో కరుణ రస ప్రధాన మంటున్నారు.

రెండు లేత మనసుల ప్రేమానురాగాలకూ, మన సంస్కృతికి చెందిన కథ యిది.

ఇందులో జమున, హరనాథ్, రేలంగి. జి. వరలక్ష్మి, పద్మనాభం, గీతాంజలి, కనకం. బేబీ పద్మిని మున్నగు తారాగణం నటించింది. బేబీ పద్మినిచే అక్క చెల్లెళ్ళుగా ద్విపాత్రపోషణ జరిగింది.

కథ: డావర్ సీతారామన్, పాటలు: దాశరథి, ఆరుద్ర; మాటలు డి. వి. నరసరాజు. స్వరకల్పన: ఎం. ఎస్. విశ్వనాథం, ఛాయాగ్రహణం: విన్‌సెంట్, సుందరం, దర్శకత్వం: కృష్ణన్‌పంజు.

ఈ చిత్రం సెప్టెంబరులో విడుదల కావచ్చు.

సర్కస్ పిల్లగా బి. సరోజాదేవి

తమిళ - హిందీ - తెలుగు చిత్రాల దక్షిణాది అందాలతార బి. సరోజాదేవి. తొలిసారిగా ఒక తమిళ చిత్రంలో సర్కస్ ఫీట్లు చేస్తున్నది. ఈ రంగుల చిత్రం అచి ఎం. జి. రామచంద్రన్‌తోపాటుసర్కస్‌పిల్లగా నటిస్తున్నది. ఇదివరకూ సర్కస్ కంపెనీకి చెందినవారే. చిత్రంపేరు పదుక్కం తాలై (ఎగిరేపిల్ల) దర్శకుడు శ్రీ టి.ఆర్.రామన్న.

రూక విలువ తగ్గింపు

(5 పేజీ తరువాయి)

21 శాతం ఉన్నాయి: పారిశ్రామిక ముడి వస్తువులు 56 శాతం ఉన్నాయి. శ్రీ అశోక్ మెహతా ప్రకటనల ప్రకారంహూతా, నాల్గవ ప్రణాళికక్రింద మన యంత్రాలకు, పరిశ్రమలకు అవసరమైన విడిభాగాలను దిగుమతి చేసుకునేందుకై రు 900 కోట్లు ఖర్చుపెట్టవలసి యుంటుంది. స్పేర్‌పార్టులకు రు 600 కోట్లు ఖర్చు పెట్టాలి. మొత్తం రు 1500 కోట్లవుతుంది. ఈ మొత్తం ఇప్పుడు రూకవిలువ తగ్గింపు మూలంగా రు. 2200 కోట్లకు పెరుగుతుంది.

అనేక వస్తువులకు ధరలు పెరుగుతాయి. వీటి ధరలు కొంత అలస్యంగా పెరగవచ్చు. కాని అన్నుదేధరలు పెరగడం ప్రారంభమైంది. ఉదాహరణకు ఆహారపదార్థాలు తీసుకోండి. గతసంవత్సరం మీద రు. 300 కోట్ల ఆహార పదార్థాలను దిగుమతి చేసుకొన్నారు. రూక విలువ తగ్గింపు తర్వాత ఇది రు. 455 కోట్లకు పెరుగుతుంది. 140 లక్షల టన్నుల ఆహార పదార్థాల ఓడ కిరాయి బిల్లులు రు. 50 కోట్లనుండి రు. 80 కోట్లకు పెరుగుతుంది. ఆహార పదార్థాలకు, ఎరువులకు, తెగుళ్ళ నివారణ మందులకు సబ్సిడీలిస్తామని అంటున్నారు. సీటిలకన వచ్చే నాల్గయిదేండ్లలో రు. 250 కోట్లనుండి రు. 300 కోట్లు ఖర్చవుతుంది.

ఇక ఎగుమతుల దిగుమతుల వర్తకం చూశాం. 1965 లో రు. 1400 కోట్ల విలువ చేసే వస్తువులు దిగుమతి చేసుకొన్నాం. మన ఎగుమతులు సుమారుగా రు. 800 కోట్లున్నాయి. అంటే లోటు రు. 600 కోట్లన్న మాట. ఈనాడు మనం అంతే ఎగుమతులు అంతే దిగుమతులు చేసుకొన్నట్లయితే, రూక విలువ తగ్గింపు మూలమూ వాటి విలువ ఎంత వుంటుంది? అవే దిగుమతుల విలువ రు. 1,400 కోట్లకు బదులు. రు. 2,200 కోటు ఉంటుంది. మనం అవే ఎగుమతులు చేస్తే రు. 800 కోట్లకు బదులు రు. 525 కోట్లు మాత్రం వస్తుంది.

అంటే రూకవిలువ తగ్గింపునకు పూర్వంవున్న రు. 600 కోట్ల లోటుకు బదులు రు. 1075 కోట్ల లోటు వుంటుంది ఇతర విషయాలు సమానంగానే వుంటాయి దిగుమతుల తగ్గింపు కూడా చాలా కష్టమైంది. ఇప్పటికే దిగుమతులపట్ల ఉదారవైఖరి అవలంబిస్తున్నారు, దిగుమతి లైసెన్సు లిస్తున్నారు రు. 140 కోట్ల పరిమితి వరకు ఈ లైసెన్సులున్నాయి, భాగస్వామ్య (కొలాబరేషన్) ఒడంబడికలను ప్రోత్సహించుతున్నారు. ప్రయివేటు కంపెనీలతో గుత్త వ్యాపారులస్థాయిలో భాగస్వామ్యం ప్రోత్సహింపబడుతూంది.

మన తలపరి సగటు ఆదాయం 0.4 శాతం మాత్రమే పెరిగి స్తబ్ధత కొనసాగుతున్న సమయంలో, 30 శాతం లక్ష్యం పెట్టుకోగా 12.7 శాతం మాత్రమే మూడవ ప్రణాళికలో జాతీయ ఆదాయం పెరిగిన సమయంలో ఇవంతా జరుగుతూంది. కడుపు మాడ్చుకోడం ఎక్కువయే సమయంలో, విని మయ వస్తువులను తగ్గించుకొంటున్న సమయంలో, విదేశద్రవ్యమారకంకోసం శ్రామిక శక్తి ఎక్కువ వ్యయ అవుతున్నసమయంలో ప్రజాసామాన్య జీవన స్థాయిలపైన దాడి జరుపుతూ తద్వారా మన ప్రణాళిక విధానంలోని సామాజిక లక్ష్యాలను నెమ్మదిగా వదులుకొంటున్న సమయంలో, ఇదంతా జరుగుతున్నది.

ఈ రూక విలువ తగ్గింపు ఎందుకు వచ్చిందో, దానిపై మా అభిప్రాయాలన్నీ నేను తెలియచేస్తాను; భారతీయ, విదేశగుత్త వ్యాపారులకు రాయితీ లివ్వడం. గ్రామసీమల్లో భూసంస్కరణలను వ్యతిరేకించే అర్థ — భూస్వామ్య వ్యక్తులతో రాజీ చేసుకోడం - పెట్టుబడిదారీ అభివృద్ధి వంటా. ఇది పెట్టుబడిశం వల్లనే, రూక విలువ తగ్గింపునకు దారి తీసింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత గత కొలది సంవత్సరాలలోను మనం రు. 2200 కోట్ల విలువగల ఆహార పదార్థాలను దిగుమతి చేసుకొన్నాం. అది మన తీవ్రమైన లోపాలలో ఒకటి.

విదేశీ సహాయంపై ఆధారపడటం

విదేశీ సహాయంపై ఆధారపడడం ఎక్కువైంది. మూడవ ప్రణాళికలో మొత్తం ప్రణాళికలో 25 వ శాతం విదేశీ సహాయంపై ఆధారపడ్డాం. ఇప్పుడు అంతకంటె ఎక్కువ మనం ఆధారపడుతున్నాం.

మన విదేశీ వర్తకంలో 90 శాతం పాశ్చాత్య దేశాల మార్కెట్టుకు ముడిపేయబడింది. దాని ఫలితంగా మనం దారపడవలసి వస్తుంది. పోటుబడ్జెటు కూడా పెరుగుతుంది, మూడవ ప్రణాళిక చివరి సంవత్సరంలో మొత్తం ప్రణాళిక లక్ష్యం రు.500 కోట్లలో 400 కోట్లదాకా లోటు బడ్జెటువుంది. అందుచే పథకేతరవహాయమూ, తదితర విషయాలు ప్రైవేటు రంగంలోని ఎగుమతులను ప్రోత్సహిస్తాయి. ఆర్థిక క్రమశిక్షణ అనేది ఏదీ ఉండదు.

నాశనమయ్యే పంథాను ప్రతిపుంటం దానికి మామూలన ఒకటే! తక్షణం విదేశీ వ్యాపారాన్ని జాతీయం చేయాలి; విదేశ రుణాలు వడ్డీని అసలూ చెల్లించకుండా మారటోరియం ప్రకటించాలి. విదేశీ గుత్తవ్యాపారుల పెట్టుబడులకు చెల్లింపులకు తీవ్రంగా కోత పెట్టాలి, ఉదాహరణకు కమీషనులు, డివిడెండ్లు. రాయల్టీలు మొదలైనవి; సోషలిస్టు దేశాలతోను, పాశ్చాత్య దేశాల కూటమిలో భాగంగాని సామ్యవాద ప్రపంచ మార్కెటు దోపిడీలను గురికాని ఆఫ్రో-ఆసియా దేశాలతోనూ, ఎక్కువ వర్తకం పెంపొందించుకోవాలి. సహాయం అనే స్థితినుండి తీవ్రంగా బయట పడి వర్తకానికి దిగాలి. మన ఆర్థికాభివృద్ధికి సహాయంపై ఆధారపడటం నాశన హేతువు. అందుచే మనచూపు వర్తకంపై ఉండాలి. ఆ వర్తకం మన అభివృద్ధికి దోహదం చేస్తుంది.

బ్యాంకులు, నూనె పరిశ్రమ, గుత్తవ్యాపార రంగంలోని కొన్ని ఇతర పరిశ్రమలు, జాతీయం చేయాలి. అనేక దుష్టకార్యాలకు కారకులయిన 75 గుత్త వ్యాపార కుటుంబాలను (వాటిని గురించి గుత్త వ్యాపార సంస్థల విచారణ కమిషన్ తెలియచేసింది.) బ్రద్దలు కొట్టడానికి తక్షణం తగు చర్యలు తీసుకోవాలి. అవి అలాగే ఉండి, బ్యాంకులపై పెత్తనం కొనసాగించుతూనే ఉంటే, రూక విలువ తగ్గింపు తర్వాతికాలం మన జాతీయ ఆర్థిక వ్యవస్థకు మరింత నాశనకారి అవుతుంది. మన ప్రజల బాధలు మరింత హెచ్చిపోతాయి

ధరల పెరుగుదల ఆరికట్టాలి. అందుచే గుత్తవ్యాపార ధాన్యసేకరణ తీసుకు దేశానికి జీవన్మరణ సమస్య అయింది. శ్రీ సి.వి రామన్ స్వయంశక్తిపై ఆధార పడవలసిన అవశ్యకతను గురించి చెప్పాడు. ఈ సమస్యను గురించి మనం తప్పక ఆలోచించాలి. సాంకేతిక పరిజ్ఞానం సాధ్యమయినచోట్ల విదేశాలపై ఆధార పడటం మానివేయాలి. విదేశీ ప్రయివేటు రంగంతో భాగస్వామ్య ఒడంబడికలను, దోపిడీ సాధనాలను వదలుకోవాలి. విదేశీయుల ఒత్తిడిని తొలగించుకోవాలి.

తీవ్ర భూసంస్కరణలు అమలు జరపాలి. దున్నే వారికే భూమినివ్వాలి.

విదేశీ ఎరువులపైన, తెగుళ్ళ నివారణకు విదేశ మందులపైన విదేశీ ఎరువు పరిశ్రమలపైనఆధారపడటానికి బదులుగా, మన శ్రామిక శక్తినీ దేశీయ వనరులను ఉపయోగించుట ద్వారా వ్యవసాయ రంగంలో పెద్ద మార్పు తీసుకురావాలి. మొట్ట మొదటి విషయం దీనికి "స్వదేశీ" ఉద్యమానికీ ఎట్టి సంబంధంలేదు. రెండవది అలాంటి పెరిగిన ధరలను భరించే శక్తి మనకులేదు. అందుచే వ్యవసాయ రంగానికి ప్రమ

అవిశ్వాస తీర్మాన ప్రతిపాదనను అడ్డగిస్తూ కాంగ్రెసువారి అల్లరి

దీనిపై, పశ్చిమ బెంగాల్ శాసనసభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు స్పీకరు ప్రకటన

కలకత్తా, సెప్టెంబరు 1

పశ్చిమ బెంగాలు మంత్రి వర్గంపై ప్రతిపక్షం తెచ్చిన విశ్వాసరాహిత్య తీర్మానంపై నేడు శాసనసభ సమావేశంలో చర్చ జరగకుండా కాంగ్రెస్ సభ్యులు అల్లరి చేయగా స్పీకరు సభను నిరవధికంగా వాయిదా వేశారు.

నిన్నటి సమావేశంలో రాష్ట్ర ఆహార పరిస్థితిపై ముఖ్యమంత్రి సమాధానాన్ని ప్రతిపక్ష సభ్యులు కొనసాగ నివ్వనందుకుమాటగా నేడు కాంగ్రెసు సభ్యులు విశ్వాస రాహిత్య తీర్మానంపై చర్చను సాగనివ్వలేదని పి.టి.ఐ. వార్తాసంస్థ తెలుపుతున్నది.

నిన్న సభ వాయిదా పడేటప్పటికి ముఖ్యమంత్రి శ్రీ సేన్ ప్రసంగం పూర్తి కాని విషయం పాఠకులకు విదితమే.

నేటి సమావేశం రెండు రోజులు వాయిదా పడినప్పటికి పరిస్థితి మెరుగు కాలేదు.

ఈ సందర్భంగా ఇద్దరు కాంగ్రెసు సభ్యులకు స్పీకరు హెచ్చరిక చేశారు.

బల్లలు గుద్దడం, చప్పట్లు చరవడం, గోల చేయడంద్వారా ప్రతిపక్ష నాయకులు శ్రీ జ్యోతిబాసును చర్చను ప్రారంభించడానికి అనుమతించ కూడదని కాంగ్రెసుపార్టీ నిశ్చయించి గందరగోళాన్ని తోడ్పరచింది.

అడ్డు సవాళ్ళు లేకుండా తమ ప్రసంగాలను కొనసాగిస్తామని ప్రతిపక్షం హామీ యివ్వాలని కాంగ్రెసు సభ్యులు డిమాండు చేశారు.

ఈ గందరగోళ పరిస్థితిలో స్పీకరు సభను నిరవధికంగా వాయిదా వేశారు.

పార్లమెంటరీ ప్రజాస్వామికానికి ప్రమాదమని 9 మంది ప్రతిపక్ష నాయకుల ప్రకటన

కాంగ్రెస్ సభ్యుల అల్లరి కారణంగా శాసన సభను నిరవధికంగా వాయిదా వేయడం పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి ప్రమాదమని పశ్చిమ బెంగాల్ శాసన సభలోని ప్రతిపక్షాల నాయకులు 9 మంది నేడిక్కడ విడుదలచేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

మంత్రి వర్గంపై ప్రతిపక్ష నాయకులు శ్రీ జ్యోతిబాసు ప్రవేశపెట్టిన విశ్వాసరాహిత్య తీర్మానంపై సర్వజనామోదం గల సభ ఉపనాయకులు శ్రీ జతీంద్రనాథ్‌దాస్‌గుప్తా, ఇతర మంత్రులతో సహా కాంగ్రెసు సభ్యులు పదుస్సార్లు అటంకం కల్పించిన కారణంగా సభ నిరవధికంగా వాయిదా పడిందని ఆ ప్రకటనలో తెలిపారు.

పార్లమెంటరీ ప్రజాస్వామ్య చరిత్రలో ఇది విషాదకరమైన ఇది పార్లమెంటరీ ప్రజాస్వామికానికి పెద్ద ప్రమాదమని ఆ ప్రకటనలో హెచ్చరించారు.

ఆహార వాణిజ్య సంస్థ బియ్యాన్ని ఎక్కువ ధరకు అమ్మడం లేదు

మెనేజింగ్ డైరెక్టర్ ప్రకటన

హైదరాబాద్, సెప్టెంబరు 2

ఆహార వాణిజ్య సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కృష్ణస్వామిరావు ఇ.హెచ్.ఇ. ఇక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ధాన్యవ్యాపారుల ధరలకన్నా ఆహారసంస్థ సరఫరాచేసే ధాన్యం ధరలు ఎక్కువగా వున్నాయనే వార్తలలోనిజం నిరాధారమని అన్నారు.

ఆహార వాణిజ్య సంస్థ కొనుగోలు చేస్తున్న ధరకు, అమ్మకం ధరకు మధ్య పెద్ద వ్యత్యాసం లేదని ఆయన అన్నారు. కార్పొరేషన్ పరిపాలనా వ్యయం క్వింటాల్‌కు ఒక రూపాయికన్నా ఎక్కువ లేదని ఆయన అన్నారు.

పత్రికా రంగంలో గుత్తాధిపత్యం పెరుగుదల

గుంటూరు సెప్టెంబరు 2

ప్రస్తుతం పత్రికా రంగంలో నెలకొల్పిన గుత్తాధిపత్యాన్ని తొలగించాల్సిన అవసరమున్నదని ఈ నెల 31వ తేదీన ఇక్కడ రోటరీ క్లబ్బులో జరిగిన పాత్రికేయుల సభలో ఆంధ్రప్రదేశ్ పాత్రికేయుల సంఘాధ్యక్షులు శ్రీ టి. సోమయాజులు ఉద్ఘాటించారు.

ఆంధ్రప్రదేశ్ పాత్రికేయులసంఘసూతన అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ సోమయాజులు తనకు సన్మానం జరిగిన సందర్భంగా పైవిధంగా అన్నారు.

స్వాతంత్ర్య సముపార్జన రోజులలో పత్రికలు ప్రజలకు సేవజేశాయని, స్వాతంత్ర్య సిద్ధి అనంతరం పత్రికారంగంలో గుత్తాధిపత్యం ప్రబలి పత్రికలు వ్యాపార సాధనంగా వినియోగింప బడుతున్నాయని ఆయన విమర్శించారు. (పిఎ)

ఇరాన్ రాయబారితో విదేశాంగ మంత్రిత్వశాఖ కార్యదర్శి భేటీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2

ఢిల్లీలో మంత్రిత్వశాఖ కార్యదర్శి ఇరాన్ రాయబారి హుస్సేన్‌తో నేడిక్కడ పాకిస్తాన్ కిచ్చిన ఆయుధాల సమస్యపై చర్చించారు.

స్వర్ణకారుల నిరసనదీక్ష విరమణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2

శ్రీమతి ఇందిరా గాంధి ఈ ప్రకటనచేసిన గంటలోపల పార్లమెంటు భవనంముందు నిరాహారవ్రతం సాగిస్తున్న అఖిల భారతీయ స్వర్ణకారసంఘ సభ్యులు తమదీక్షను విరమించారు నేడు పార్లమెంటు భవనం ముందు మూడువేల మంది స్వర్ణకారులు నిరశన దీక్ష సాగించారు.

పార్లమెంటు బంగారు కంట్రోలు ఉత్తర్వును ఆమోదించి తత్పర్యవసానంగా ప్రభుత్వం సంబంధించిన ప్రభుత్వ మూల విధానాన్ని హర్షించకపోవడం ఆచరణసాధ్యంకాని అర్థికమైన ప్రత్యక్ష సంబంధమైన హామీ ఏదీ దేశంలో రాలేదని ప్రభుత్వం ఈ సమస్య పరిశీలనకై నియమించి కమిటీ అభిప్రాయ పడింది.

ప్రభుత్వం ఈ నిర్ణయంతో ఏకీభవించింది. "అయితే శతాబ్దాలుగానున్న సంప్రదాయాలను అలవాట్లను మార్చివేయడానికి ఉద్దేశించిన సాంఘిక ఆర్థిక సంస్కరణలు కొద్దికాలంవర్తించాలి పూర్తిగా ఫలితం జరపలేనేదిగ కనిపించాయి" అని శ్రీమతి ఇందిరా గాంధి తన ప్రకటనలో చెప్పారు.

రాజ్యసభలో ప్రకటన

రాజ్యసభలో శ్రీమతి ఇందిరాగాంధీ తన ప్రకటనను నవమం పూర్తిచేయుగానే, ఆ ప్రకటనలోని కొన్ని అంశాలను స్పష్టీకరించవలసిందిగా కోరినందుకై శ్రీ భూపేష్‌గుప్త లేచాడు

అయితే అధ్యక్ష పీఠంపై వున్న శ్రీమతి వయొలెట్ అల్వా సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. "ఇది చాలా అన్యాయం" అని శ్రీ గుప్త బిగ్గరగా కేకవేశారు.

అఖిల భారతీయ స్వర్ణకార సభ ప్రధాన కార్యదర్శి శ్రీ అనిల్‌కుమార్, ఉపాధ్యక్షుడు జస్వంత్‌సింగ్ మరో 17 మంది ప్రస్తుతం వైఎల్‌లో నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. వీరుకూడా తమ నిరశనదీక్షను విరమిస్తారు. వీరిలో కొందరు ఆగస్టు 9 నుండి నిరాహార దీక్షసాగిస్తున్న విషయం పాఠకులకువిదితమే.

బంగారు కంట్రోలు ఉత్తర్వు పరిశీలనకై ప్రభుత్వం నియమించిన కమిటీలోగల తయారీపై విడించినఅంశములపరిశీలనగానిసిఫార్సు చేసింది. ఈ సిఫార్సును ప్రభుత్వం నిరాకరించింది. అయితే మూడు బంగారంపై అది సూచించిన అంశములను, బంగారు పరిశ్రమ యొక్క ఉనికి అవసరమైనదిగా ఉండాలనే సూచనను ప్రభుత్వం అంగీకరించింది.

బంగారు కంట్రోలు మొదట 1963 లో, అప్పటి ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయి ప్రవేశ పెట్టారు. సరఫరాపై ప్రజలమీదా తగ్గించడం విదేశీ మారక ద్రవ్యాన్ని కాపాడడం మరియు ద్రవ్యాన్ని కాపాడడం మొదలగు లక్ష్యాలతో ఈ చట్టం ప్రవేశపెట్టబడింది.

ఎన్నికలు ధనాఢ్యులకు అనుకూలంగా తయారవుతున్నాయని, ఇటీవలి ఉపఎన్నికలు ప్రకాశ్యమ్య సూత్రాలకు విరుద్ధమని చెప్పారు.

పార్లమెంటుసభ్యుల విదేశీ పర్యటనలకు ప్రభుత్వ ఆటంకాలు

రాజ్యసభలో విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3

పార్లమెంటు సభ్యులు తాము కోరిన దేశాలు సందర్శించడానికి వీలు లేకుండా ప్రభుత్వం ఆటంకాలు కల్పిస్తున్నదని రాజ్యసభలో స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ దయాధన్ పటేల్ నేడు ఆక్షేపణ తెలిపారు.

అయిదుగురు సీనియర్ పార్లమెంటు సభ్యులు నేపు ఒక దేశానికి బయలు దేరవలసి వున్నప్పటికీ, యింకనరకు వారికి ప్రభుత్వ అనుమతి లభించలేదు ఆయన అన్నారు.

కమ్యూనిస్టు పక్ష సభ్యులు శ్రీ భూపేష్ గుప్తా తన స్కాండినేవియా పర్యటనకు సంబంధించడానికి వీలులేకుండా అప్పుడే తలపెట్టారని. ఇది ప్రభుత్వం ఏక పక్షంగా తైకొన్నవర్యా అని విమర్శించారు. చైనా సందర్శించవలసిందీ. లేదీ తాను నిర్ణయించుకోవలసిన విషయమనీ. చైనాతో దౌత్యసంబంధాలు కొనసాగుతున్నంతకాలం భారత పౌరులలో ఎవరైనా ఆ దేశాన్ని సందర్శించవచ్చునని శ్రీ భూపేష్ అన్నారు.

ఈ విషయమై ప్రభుత్వం త్వరలో ఒక ప్రకటన చేసేటట్లు తాను చూస్తానని సభాధ్యక్షులు శ్రీ జాకీర్‌హుస్సేన్ అన్నారు.

అంతకుముందు శ్రీ దయాభాయ్ పటేల్ ప్రభుత్వ చర్యను విమర్శిస్తున్న సందర్భంలో కొంతమంది సభ్యులు మధ్యలో జోక్యం కల్పించుకొని, "వారు సందర్శించగోరేది పార్కోజాన్ దీవినే గదా?" అని ప్రశ్నించారు.

"అవును పార్కోజాన్, ఇక్రాయిల్ దేశాన్నో సందర్శిస్తాం. విదేశాలను స్వేచ్ఛగా సందర్శించే హక్కు పార్లమెంటు సభ్యులకు లేదా అని శ్రీ దయాభాయ్ పటేల్ అన్నారు.

నాగార్జునసాగర్‌కు కేంద్రం నుండి కోటి రూపాయల రుణం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2

1966-67 సంవత్సరానికిగాను నాగార్జున సాగర్ ప్రాజెక్టు వ్యయానికై కేంద్ర నీటి పారుదల, విద్యుచ్ఛక్తికాల ఆంధ్రప్రభుత్వానికి కోటిరూపాయల రుణం మంజూరుచేసింది.

దీనితో 55 తర్వాత ఈ ప్రాజెక్టుకుగాను కేంద్రం ఇచ్చిన రుణం 108 కోట్ల 45లక్షల రూపాయలకు పెరిగింది.

నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రిందపారుకు వచ్చే భూములపై అభివృద్ధి పన్నువిధించి, తద్వారా వచ్చిన ధనాన్ని కేంద్రానికి వడ్డీతో సహా రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది.

లోక్‌సభలో ధనాఢ్యుల పెత్తనం పెరిగే ప్రమాదం

లోక్‌సభలో కాంగ్రెసు, ప్రతిపక్ష సభ్యుల హెచ్చరిక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2

ఎన్నికల ఖర్చు పెరగడం ఫలితంగా లోక్‌సభలో ధనాఢ్యులు, లేదా వారి ప్రతినిధుల ప్రాబల్యం పెరిగే ప్రమాదమున్నదని నేడు లోక్‌సభలో కాంగ్రెసు, ప్రతిపక్ష సభ్యులు హెచ్చరించారు.

ప్రజా ప్రాతినిధ్యచట్ట సవరణను పార్లమెంటు ఆమోదించి సెలక్టు కమిటీకి నివేదించడానికి న్యాయశాఖామంత్రి తెచ్చిన బిల్లుపై అసహనంగా చర్చజరిగింది.

స్వతంత్ర సభ్యులు శ్రీ సి. కె. దాస్ ప్రసంగిస్తూ, దామాషా పాతినిధ్య పద్ధతిని ఆమోదించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఆ పద్ధతి మాత్రమే ప్రజల వాంఛను ప్రతిఫలం చేస్తుందని అన్నారు. అనేక రాజకీయపార్టీ లుండటం ధారతదేశ దురదృష్టమని, సక్రమమైన ఎన్నికల చట్టాల ద్వారా రాజకీయపార్టీల సమీకరణను తీసుకరావాలన్నారు.

కాశ్మీర్ నుంచి లోక్‌సభకు సభ్యులు ప్రత్యక్ష ఎన్నికవిధానాన్ని అభినందిస్తూ శాశ్వత నివాసులకు మాత్రమే ఓటు హక్కు ఉండుం దనే విధానను ఆయన విమర్శించారు.

రాజకీయ పార్టీలకు వాణిజ్య సంస్థలు విరాళాలిచ్చే పద్ధతిని నిషేధిస్తే ఎన్నికలలో అసమరిస్తున్న అవినీతి పద్ధతులు నిలుపుదలవుతాయని మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ సభ్యులు శ్రీ ఆర్. ఉమానాథ్ తెలిపారు.

ఎన్నికలలో పోటీనుంచి ఉన్నత ఆదాయ వర్గాలను తప్పించాలని కాంగ్రెస్ సభ్యురాలు శ్రీమతి సుభద్రా జోషి పేర్కొన్నారు. అలాంటి నిషేధం లేకుండా సమాజంలోని పేదవర్గాల ప్రాతినిధ్యం పెరగదని అన్నారు.

ప్రస్తుతం అభ్యర్థులు లేదా వారిపార్టీలుచేసే పంపిణీచేస్తున్న ఓటర్ల చీట్లదాయకతను ప్రభుత్వం స్వీకరించాలని అభ్యర్థులు తాని తాను కూడ ప్రచురించాలని ఎన్నికల ఖర్చులను తగ్గించే మార్గంపై ప్రసంగిస్తూ ఆమె అన్నారు.

ప్రజా ప్రాతినిధ్యంలో మార్పులపై ఎన్నికమీషన్ చేసిన ముఖ్యమైన సిఫార్సులను న్యాయ మంత్రిత్వశాఖ అంగీకరిస్తున్నదని, ద్వితీయ ప్రాముఖ్యత వున్న సిఫారసులను మాత్రమే ఆమోదించలేదని కాంగ్రెసుసభ్యులు ప్రాధేయపడి. సి. సి. శర్మ విమర్శించారు.

ఎన్నికలు ధనాఢ్యులకు అనుకూలంగా తయారవుతున్నాయని, ఇటీవలి ఉపఎన్నికలు ప్రకాశ్యమ్య సూత్రాలకు విరుద్ధమని చెప్పారు.

పి. సి. సి. సభ్యుల జాబితా పరిశీలన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2

ఆంధ్రప్రదేశ్, కాంగ్రెస్ కమిటీసభ్యుల జాబితాను కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ ఆలీ నేడిక్కడ పరిశీలించడం ప్రారంభించారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వర్గానికి చెందిన శ్రీ వి. బి. రాజు (ప్రదేశ్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు) శ్రీ సిద్దారెడ్డి (ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి) మంత్రి చెన్నారెడ్డి అఖిల భారత కాంగ్రెసు పార్టీ కార్యదర్శి శ్రీసాదిక్ ఆలీకి తమ వాదనలను వినిపించారు.

రేపు శ్రీరఘురామయ్య, శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి వర్గానికి చెందిన వారి వాదనలను విన్న అనంతరం, శ్రీ సాదిక్ ఆలీ సభ్యుల జాబితా పరిశీలనను పూర్తి చేయగలరని తెలుస్తున్నది. మంత్రి సుబ్బారెడ్డి ఈ పనిమీదే నేటి సాయంత్రం ఢిల్లీకి చేరుకున్నారు.

దక్షిణ భారతదేశ పర్యటనానంతరం శ్రీ నాదాలాల్ రేపు ఇక్కడకు రానున్నారు. పి. సి. సి. సభ్యుల విషయంలో వచ్చిన అభ్యంతరాలపై నిర్ణయాలు ఆయనలాంఛన ప్రాయంగా ప్రకటిస్తారని భావించబడుతున్నది.

తెలిపారు.

రాజకీయపార్టీలు ప్రత్యేకించి అధికారపార్టీ ప్రయోజనాలు సంస్థల విరాళాలపై ఆధారపడే విధానానికి స్వస్తి చెబితే ఎన్నికల ఖర్చులు తగ్గుతాయని కమ్యూనిస్టు సభ్యురాలు శ్రీమతి రేణూచక్రవర్తి అన్నారు.

ఓటర్లకు ఎన్నికల చీట్లను దూరి చేసే పద్ధతికి ఆమె తన అనుకూలతను వ్యక్తం చేశారు.

లక్కదీవి, అండమాన్ దీవులలో నామినేషన్ పద్ధతికి స్వస్తిచెప్పి, ప్రతినిధులను ప్రత్యక్షంగా ఎన్నుకోవాలని ఆమె అన్నారు.

కాశ్మీర్‌లోని అన్ని ప్రాంతాల ప్రజలకు సమాన ప్రాతినిధ్యం ప్రత్యేకంగా కేటాయించాలని కాంగ్రెసు సభ్యులు శ్రీ రఘునాథసింగ్ అన్నారు.

దీనిపై చర్చ తిరిగి రేపు జరుగుతుంది.

ప్రణాళిక పథకాల పరిశీలన అవసరం

జాతీయ ప్రణాళిక మండలి సమావేశం సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2

చతుర్థ ప్రణాళికలోని పథకాలను ముఖ్యంగా నిర్వహించ వలసిన ప్రధాన పథకాలుగాను, వనరుల పరిస్థితి దృష్టిలో వుంచుకొని నిర్వహించ వలసిన ఆప్రధాన పథకాలుగాను విభజించాలని జాతీయ ప్రణాళికామండలి నేడు సూచించింది.

ప్రణాళికామండలి చతుర్థ ప్రణాళిక ముసాయిదాను వివరంగా పరిశీలించింది.

ఈమండలి నేడిక్కడ కేంద్ర ప్రణాళికా మంత్రి శ్రీ అశోక్ మెహతా అధ్యక్షతన సమావేశమైంది.

వనరుల అందుబాటును దృష్టిలోపుంచుకొని ఒకపేజీది, ఆ పిమ్మట ఆప్రధాన పథకాలకు ఇతోధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఈ సమావేశం సూచించింది.

ఈ మండలిలో ప్రవీణులు, వివిధ రంగాలలో నిష్ణాతులైన అధికార, అనధికార ప్రముఖులు సభ్యులుగా వున్నారు

నేటి సమావేశంలో భారత అణుశక్తిసంస్థ ఛైర్మన్ డా॥ విక్రంసారాభాయి, యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ ఛైర్మన్ మున్నగు వారు ఉన్నారు.

ధరల పెరుగుదలను అదుపులో పెట్టడానికి ఒక కోటినుండి కోటియాభైలక్షల టన్నులమేరకు ఆహార ధాన్యాలను సేకరించాలని ఈ సమావేశంలో ఒక సభ్యుడు సూచించారు.

వ్యవసాయ కార్యక్రమంలో భాగంగా భూసమతాల సమీకరణ, పంటలపై రుణాలివ్వటంతోపాటు పంటల భీమాసత్వకాలు అనులు, గ్రామీణ విద్యుదీకరణను పెంపొందింపచేయటంలాంటి పథకాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కూడా ఈ సమావేశంలో సూచించారు.

దేశరక్షణ, కుటుంబ నియంత్రణ పథకాల విస్తృతి, నత్రజని ఎరువుల ఉత్పత్తికి ప్రాధాన్యం ఇవ్వాలని మరొక సూచన వచ్చింది. నాల్గవ ప్రణాళికా కాలంలో పెట్రోలియం ఉత్పత్తుల వినియోగంపై పరిమితి విధించాలని కూడా ఆ సభ్యుడు సూచించారు.

జాతీయ పరిశ్రమలలక్ష్యాలను పునఃపరిశీలించాలనీ, దేశీయంగా లభించే ఖనిజసరకులను సూలంగ ఎక్కువగా వినియోగించాలని సూచించారు.

ప్రతి పథకాన్నీ కనీస వ్యవధిలో పూర్తి చేయాలనీ, అ విధంగా ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలనీ మరొక సభ్యుడు సూచించారు. సాంప్రదాయక ఎగుమతులతోపాటు, ఆధునిక సాంకేతిక ఉత్పత్తుల ఎగుమతిని కూడా పెంచాలని కోరారు.

గత మూడు ప్రణాళికా కాలాలలో నీటిపారుదల, విద్యుత్ పథకాలను గురించి సమీక్షిస్తూ దేశంలో లభ్యమయ్యే నీటిపారుదల వసతులను, విద్యుత్ శక్తినీ పట్టిస్థంగా వినియోగించు కొనడానికి మరొక సభ్యుడు అనేక సూచనలుచేశారు.

శ్రీ అశోక్ మెహతా ప్రసంగిస్తూ ఈ ముసాయిదాలో పేర్కొన్న అలోక విధాన సమస్యలను పూర్తిగా రూపొందించవలసి వున్నదన్నారు.

ఈ ముసాయిదాను వివిధ స్థాయిల్లో పార్లమెంటులోనూ, వెలుపల పరిశీలించడంజరిగిందన్నారు. దీనికి అదనంగా రాష్ట్ర ప్రభుత్వాలూ, కేంద్ర పాలక ప్రాంతాలూ అనేక కార్యక్రమాలు ప్రతిపాదించాయన్నారు.

ఈ ముసాయిదాకు తుదిరూపం ఇవ్వడంలో విధానాలకు సంబంధించిన విషయాలను, దేశంలో జరిగిన చర్చ లన్నింటి దృష్ట్యా నిర్దిష్టంగా రూపొందించడం జరుగుతుం దన్నారు.

కాకినాడ రేవు అభివృద్ధికి చర్యలు

హైద్రాబాదు, సెప్టెంబరు 3

కాకినాడ రేవు అభివృద్ధికి చర్యలు గైకొనబడుతున్నాయి. ఈ రేవులో సరకులు రవాణా శక్తిని, ప్రత్యేకించి దుక్కఇసుము రవాణా శక్తిని పెంచడానికి కృషి జరుగుతున్నది.

ఈ రేవులో ప్రస్తుతం రోజుకు 4 వేల టన్నుల సరకులను రవాణా చేసే అవకాశం వుంది. దీనిలో 1500 వందల టన్నులమేరకు దుక్క ఇసుము రవాణాఅవుతున్నది. ప్రస్తుత రవాణా శక్తిని మరో 15 వందల టన్నుల మేరకు పెంచాలనేది ప్రస్తుత లక్ష్యమని అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

పని లేదనే సాకుతో పనివారికి ఉద్వాసన

పరదీప్ రేవులో స్థితిపై మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3

ఒరిస్సా రాష్ట్రంలోని పరదీప్ రేవు నిర్మాణం పని పూర్తిఅయింది. అందుకని పనివారి రిట్రెంచిమెంటు అవసరమైంది అని నౌకా, రవాణాశాఖల సహాయ మంత్రి శ్రీ పురాణా నేడు లోక్ సభలో, కమ్యూనిస్టు సభ్యులు శ్రీ ఇంద్రజిత్ గుప్తా అడిగిన ఒక స్వల్ప వ్యవధి ప్రశ్నకు సమాధాన మిచ్చారు.

తగ్గింపు నోటీసు లిచ్చిన 630 మందిలో రామ్మారి మందికి వేరే ఉద్యోగాలు చూపడం జరిగింది. మరో 15 మందినిగూడా అలానే చేయడానికి అవకాశం వుంది అని ఆయన చెప్పారు. మిగతా వారికిగూడా వేరే పనులు చూపెట్టేందుకు ప్రయత్నిస్తున్నాం అన్నారాయన.

అతుల్యఘోష్ ఆరోపణలు

(1 వ పేజీ తరువాయి)

అతనికి అనుమతి ఇచ్చారంటే, శ్రీ ఘోష్‌కు పోలీసులపైన, జోక్యాలపైన ఎంతటి పలుకుబడియుందో తెలుస్తుంది.'

సభా హక్కులకు శ్రీ ఘోష్ భంగం కలిగించారనే ఆరోపణను విచారించడానికి అనుభవం కలిగిన పార్లమెంటు సభ్యులతో ప్రత్యేకకమిటీని నియమించాలని శ్రీ మమలి మాయే అన్నారు.

అతుల్యఘోష్ ప్రకటన

ఈ వాగ్వివాద సందర్భంలో శ్రీ అతుల్య ఘోష్ జోక్యం కలిగించుకొని ఒక ప్రకటన చేశారు.

తను ఆగస్టు 18 న లోక్‌సభలో చేసిన ప్రకటనలో కొన్ని పొరపాట్లు దొర్లాయని అయన అంగీకరించారు.

"సునీల్‌దాస్ ఇల్లు సోదాచేసి నప్పుడు ఎ.బి.సి.సి. ఉద్యోగిగా అతను నాకు ఆ విషయం చెప్పాడనీ ఈ ఉపన్యాసంలో పలికాను సలహా తీసుకోవలసిందిగా నేను అతనికి సలహా యిచ్చానని అనాను చెప్పాను.

కాని అది సరికాదు పోలీసులు సునీల్ దాసను అతని యింట్లో ప్రశ్నించినప్పుడు అతను నా కా విషయం తెలియజేశారు. ఈ విషయమై వకీలు సలహా తీసుకోవలసిందిగా నేను అతనికి సలహా యిచ్చాను".

శ్రీ మన్యాన్ సవాలు విసరడంతో సభలో గందరగోళం ఏర్పడింది.

స్పీకరు తన రూలింగ్‌ను సోమవారంనాడు యిస్తానని ప్రకటించాక శ్రీ మన్యాన్ సభలో మాట్లాడటమేమిటని ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నించారు.

శ్రీ మన్యాన్ మాట్లాడడానికిఅవకాశమివ్వాలని కొందరు కాంగ్రెస్ సభ్యులుపట్టుబట్టారు.

తన అనుమతి పొందకుండా సభ్యులు పరస్పరం కేకలు వేసుకోవడాన్ని స్పీకరు నిరసనగా విమర్శించారు.

అటు తరువాత శ్రీ మమలిమాయే సభలో తన ప్రకటన చదవడానికి అనుమతికోరారు. అందుకు కాంగ్రెసు సభ్యులు అభ్యంతరం తెలిపారు. ఆ ప్రకటనను సభముందుంచితే సరిపోతుందని కాంగ్రెసుసభ్యులు వాదించారు.

తదుపరి స్పీకరు శ్రీ హనుమంసింగ్ శ్రీమమలిమాయే తన ప్రకటనను చదవడానికి అనుమతించారు.

సభాకార్యక్రమానికిఅంతరాయంకల్పించ వద్దని శ్రీ కృపలానీ కాంగ్రెసు సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

నాగార్జునసాగర్‌కు ఈ ఏడాది స్వల్ప మొత్తం కేటాయింపు

శ్రీ కె. ఎల్. రావు వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఈ ఏడాది కేటాయించిన నిధులు స్వల్పమేనని కేంద్ర నీటిపారుదల శాఖామంత్రి శ్రీ కె. ఎల్. రావు నేడు రాజ్యసభలో అంగీకరించారు.

సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం చెబుతూ నాగార్జున సాగర్ ప్రాజెక్టు పని ఇంతవరకూ సుందగింపలేదని హామీ ఇచ్చారు. కుమారి మేరీరాయుడు, శ్రీమతి సి. అమ్మన్న రాజా అడిగిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు, ఆంధ్ర ప్రాంతపు సభ్యులు అనేక మంది అడిగిన అనుబంధ ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ తమ ఏడు నాగార్జున సాగర్‌కు కేటాయించిన నిధులు ప్రాజెక్టు అవసరాలు వినియోగించగల దానికంటే చాలా స్వల్పమే నని అంగీకరించారు.

అదనపు నిధుల కేటాయింపుకై ఆంధ్ర ప్రభుత్వం చేసిన అభ్యర్థన పరిశీలనలో వున్నదని చెప్పారు. దానిపై నిర్ణయం ఇంకా జరగనప్పటికీ ప్రాజెక్టు తక్షణావసరాలకై అగస్టు 30 వ తేదీన ఒక కోటి రూపాయలను మంజూరు చేయడం జరిగిందన్నారు.

కేంద్ర ఆహారమంత్రి వద్దకు ఆంధ్రప్రదేశ్ చెరకు ఉత్పత్తిదార్ల ప్రతినిధులరాయబారం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3

కిర్లంపూడి పంచదార మిల్లుల చెరకు ఉత్పత్తిదార్ల అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కె. వి. కొండలరావు నాయకత్వాన ఆంధ్రప్రదేశ్ చెరకు ఉత్పత్తిదార్ల సంఘ ప్రతినిధి వర్గం ఒకటి మొన్న ఇక్కడ కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం, ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ షిండేను కలుసుకొని చెరకు ధర టనుకు రు 2.25 పైసలుగా నిర్ణయించాలని కోరారు.

ఎరువుల ధరలు పెరుగుదల ప్రభుత్వ సుంకాల పెట్టుబడిపై వడ్డీరేటు ప్యాక్షరీపద్ధ పంచదార రేటు పెరుగుదల వాటన్నింటి దృష్టిలో పుంచుకొని 66-67 సంవత్సరానికి ప్రస్తుతం పంచదార రేటు చెప్పకనుండా చూడాలని వారుకోరారు. 58-59, 59-60 సంవత్సరాలకు చెరకు ఉత్పత్తిదార్లకు చెల్లించవలసిన బోనస్ విషయమై అఖిలభారత పంచదార మిల్లుల అసోసియేషన్ చేసిన రాజీ ప్రతిపాదనలపై సైతం ఈ ప్రతినిధి వర్గం తన అభిప్రాయాలను మంత్రులకు తెలిపింది. మంత్రులు ప్రతినిధివర్గం చెప్పిన విషయాలను సావధానంగావిని, ప్రస్తుతం రూకవిలువ తగ్గింపుదృష్ట్యా చెరకుధర రోగడ పథంగానే వుంటుందనీ, అయితే చెరకు ఉత్పత్తిదార్లకు ఇతోధిక సౌకర్యాలు కూర్చడం జరుగుతుందనీ తెలియజేశారు.

ఈ ప్రతినిధి వర్గంలో నాగపట్లలోని చెరకు ఉత్పత్తిదార్ల అసోసియేషన్ కార్యదర్శి శ్రీ పెన్న సూర్యారావు, ఆంధ్రప్రదేశ్ చెరకు ఉత్పత్తిదార్ల అసోసియేషన్ కార్యదర్శి శ్రీ యం. భావనారాయణ వున్నారు.

మధ్యప్రదేశ్‌లో ఆకలిచావులు

భోపాల్, సెప్టెంబరు 3

మధ్యప్రదేశ్‌లో ఆకలి చావులు సంభవించాయని తన 15 రోజుల పర్యటనలో తెలుసుకున్నానని ప్రజా సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రేమభాసిన్ నేడిక్కడ పత్రికా గోష్ఠిలో వెల్లడించారు

ఆయన మధ్యప్రదేశ్‌లోని కరువుప్రాంతాలలో 15 రోజులపాటు పర్యటించి నేడిక్కడకు వచ్చారు.

వాస్తవంగా ఆకలి వలన మృతి చెందిన 5 గురి పేర్లను సేకరించి ఒక సంఘాన్ని సర్వజన్ తమకు తెలియ చేశారని, అందులో ముగ్గురు పిల్లలని ఆయన అన్నారు.

ఈనెలదాది జూన్-ఆగస్టు నూపాల సుధ్య ఆకలి చావులు సంభవించాయని తెలిపారు.

లెవీ విధానాన్ని తక్షణమే రద్దుచేయాలని ఇంకా కేడుతూ ఆకలి జిల్లాలమధ్య ఆహారధాన్యాల సరఫరాలపైవున్న నిషేధం ప్రజలను బాధలకు గురిచేస్తున్నదని ఆయన అన్నారు.

పంజాబ్‌లో దొంగ వర్తకుల అరెస్టుపట్ల నిర్ణీత ధరకు సరకులు లభ్యమౌతున్నట్లు

లోక్‌సభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3

పంజాబులో రాష్ట్ర వ్యాపితంగా దొంగ వ్యాపారులను అరెస్టుచేసిన నందువల్ల కలిగే సత్ఫలితాలు ఇప్పుడు గోచరిస్తున్నాయని ఈ అరెస్టుల ఫలితంగా జీవితావసర సరకులను రాష్ట్ర వ్యాపితంగా వారు నిర్ణీత ధరలకు అమ్ముతున్నారని కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ మనూభాయ్‌షా నేడు లోక్‌సభలో చెప్పారు.

శ్రీ హోమీదాజీ అడిగిన అల్పవ్యవధి ప్రశ్నకు శ్రీ షా సమాధానమిస్తూ ఆగస్టు 21వ తేదీ వరకూ పంజాబ్‌లో 1247

రేడియో

సోమవారం—సెప్టెంబరు 5

శక 1888 ★ భాద్రపద 14

విజయవాడ

857.1 మీ. (840 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం, కటోకయం, ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని: హైదరాబాదీ; 6.40 అం. వా; 6.45 సూక్తిముక్తావళి; 6.50 బజారు ధరలు; 7.00 తె. వా; 7.15 హైద్రాబాద్ వలె; 7.45 సంగీతశిక్షణ. సీనియర్లకు; 8.00 అం. వా; 8.15 హిం. వా; 8.30 హైద్రాబాద్ వలె; 9.00 సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 ఉన్నత పాఠశాలలకు; 12.05 లలిత సంగీతం; 12.20 స్వరచిత్రం; 12.30 కార్మికులకు: 1.00 తె. సుబ్రహ్మణ్యం. వయొలిన్; 1.30 అం. వా; 1.40 హిం. వా; 1.50 తె.వా; 2.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 లలిత సంగీతం, పద్యపఠనం; 6.00 అం. వా; 6.05 వాద్య బృందం; 6.15 ప్రాం. వా; 6.25 ముఖ్య ప్రకటనలు; 6.30 వంట సీసలు; 7.00 తె. వా; 7.15 దీక్ష; 7.30 హైద్రాబాద్ వలె; 7.45 మారుతున్న సంఘంలో ఉపాధ్యాయుల పాత్ర; 8.00 విశ్వ విద్యాలయాలకు; 8.30 తూర్పాదంలో ఆటలసమీక్ష; 8.45 నాదస్వరం; 9.00 అం. వా; 9.15 వార్తలు; 9.30 హైద్రాబాద్ రిలే; 9.45 రసమయి; 10.00 భక్తిరంజని; 10.30 అం. వా; 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం, కార్యక్రమ వివరణ; 6.10 భక్తిరంజని; 6.40 అం. వా; 6.45 సూక్తిముక్తావళి; 6.50 వాద్యగోష్ఠి; 7.00 తె. వా; 7.15 వి. జయమణి; 7.45 సితార్; 8.00 అం. వా; 8.15 హిం. వా; 8.30 సితార్; 9.00 సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 ఉన్నత పాఠశాలలకు - విజ్ఞానశాస్త్రం 9 వ తరగతికి; 12.50 ప్రసార సమాప్తి.

12.30 కార్మికులకు; 1.00 హిందీలో స్త్రీల కార్యక్రమం; 1.30 అం. వా; 1.40 చిత్ర పథ్ సే; 1.50 తె. వా; 2.00 వాతావరణసూచన; 2.10 ఉ. వా; 2.20 మరాఠీ పాటలు; 2.30 ఉన్నత పాఠశాలలకు 11 వ తరగతికి; 2.50 ప్రసార సమాప్తి;

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 లలిత సంగీతం; 5.50 పద్యపఠనం. 6.00 అం. వా; 6.05 ప్రాం. వా - ఉర్దూ. (హైద్రాబాద్, కడపలు మాత్రమే) 6.15 ప్రాం. వా; 6.25 ముఖ్య ప్రకటనలు; 6.30 వ్యావసాయిక విషయాలు; 7.00 తె. వా; 7.15 దీక్ష; 7.30 అభిజ్ఞుల అభిప్రాయం; 7.45 చిత్రసీమ; 8.00 విశ్వ విద్యాలయాలకు - తెలుగు నాట స్వాతంత్ర్యోద్యమము చివరి దశ - ప్రసంగం; 8.30 ఆటల సమీక్ష; 8.40 చిత్రసీమ; 9.00 అం. వా; 9.15 ఉ. వా; 9.30 భావి పౌరులు - ఉపాధ్యాయుల బాధ్యతలు; 9.45 రసమయి; 10.10 గురు రాజ్ దేశ్‌పాండే. ఖయాల్; 10.30 అం. వా; 10.35 హిం. వా; 10.40 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (బి)

కడప

333.3 మీ. (900 కిలో సై.)

సాయంత్రం 5.30 నుండి రా॥ 10.35 వరకు

శనివారములు మాత్రము

(సా॥ 5.30 నుండి రాత్రి 11.05 వరకు)

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥ 5.30 నుండి రా॥ 10.35 వరకు

89.42 మీ. (3355 కిలో సై.)

[హైద్రాబాద్ మాత్రమే]

ఉదయం: 6.00 హైద్రా. ఎ. వలె; 7.45 సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8.00 హైద్రా. ఎ. వలె; 8.30 ఎమ్. సీతారామానుజాచారి; 9.00 ప్రసార సమాప్తి.

42.02 మీ. (7140 కిలో సై.)

[హైద్రాబాద్ మాత్రమే]

11.45 హైద్రా. ఎ. వలె; 12.05 సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 హైద్రా. ఎ. వలె; 1.00 వి. జయమణి; 1.30 హైద్రా. ఎ. వలె; 2.10 గానసుధ; 2.20 హైద్రా. ఎ. వలె; 2.50 ప్రసార సమాప్తి.

60.12 మీ. (4990 కిలో సై.)

సాయంత్రం: 5.30 హైద్రా. ఎ. వలె; 7.00 తె.వా; 7.15 హైద్రా. ఎ. వలె; 9.15 వార్తలు; 9.20 విరామసంగీతం; 9.30 హైద్రా. ఎ. వలె; 10.00 క్లారినెట్; 10.30 హైద్రా. ఎ. వలె; 10.40 వాతావరణసూచన - జన గణ మన. ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై)

ఉదయం: 6.00 వందేమాతరం, మంగళ గానం; 7.00 తె. వా; (193.5 మీటర్లపై గూడా); 7.15 ఇతైక్కోలం; 7.30 సంగీతామృతం; 8.00 అం. వా; 8.15 సమాప్తి.

మధ్యాహ్నము: 11.55 ప్రాంతీయ తెయిదినగళ్; 1.00 పాశ్చాత్యసంగీతం: 1.30 అం. వా: 1.40 హిం. వా; 1.50 తె. వా; 2.00 ప్రసార సమాప్తి.

(5.30 నుండి 6.40 వరకు 60.98 మీ. పైగూడ)

సాయంత్రం: 5.30 పాశ్చాత్య సంగీతం. 6.00 అం. వా; 6.05 ప్రాంతీయ తెయిదినగళ్; (193.5 మీటర్లపైగూడా) 6.20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు; వాణిజ్యవార్తలు; కార్యక్రమ వివరణ; 6.40 మైసూర్ ఎమ్ కృష్ణమూర్తి; 7.00 తె. వా; (193.5 మీటర్లపై గూడా) 7.15 చిత్రగానం: 7.30 గీతమాలిక; 8.00 ఆంగ్లం; 8.15 వాద్య సంగీతం; 8.30 వయొలిన్; 8.45 విరామ సంగీతం; 9.00 అం. వా; 9.15 వార్తలు; 9.20 విరామ సంగీతం; 9.30 ఆంగ్లమున; 9.50 సాతత్రవిత్రాయతే - నాటిక; 10.20 భక్తిరంజని: 10.30 అం. వా; 10.35 వాతావరణసూచన, జన గణ మన ప్రసార సమాప్తి.

వ్యవసాయ వస్తువుల ధరలు

విజయవాడ, సెప్టెంబరు 3

విజయవాడ రీజనల్ అసిస్టెంటు మార్కెటింగ్ డైరెక్టరు 2 వ తేదీ నాడు అందజేసిన పుట్టత్తిదారులనుండి కొనుగోలు చేయు బోరు ధరలు (ఒక క్వింటాల్ 100 కిలో గ్రాములు లేక 220½ పౌనులు.

ధాన్యం

		75 కి.	100 కి.
నంబర్లు:	విజయవాడ	రు. 35.25	47.00
,,	కాకినాడ	35.25	47.00
,,	చిత్తూరు	35.25	47.00
అక్కుళ్ళు:	విజయవాడ	29.25	39.00
,,	తాడేపల్లిగూడెం	29.25	39.00
,,	కాకినాడ	29.25	39.00
,,	అమదాల వలస	—	—
సన్న కృష్ణకాటుకలు:	తాడేపల్లిగూడెం	32.25	43.00
సన్నాలు:	అమదాలవలస	—	—
మొలకొలుకులు:	నెల్లూరు	35.25	47.00

మిల్లుబియ్యం 100 కి

నంబర్లు:	విజయవాడ	76.02
,,	కాకినాడ	76.02
అక్కుళ్ళు:	విజయవాడ	63.45
,,	తాడేపల్లి గూడెం	63.45
,,	కాకినాడ	63.45
,,	అమదాల వలస	—
సన్న కృష్ణకాటుకలు:		
,,	తాడేపల్లి గూడెం:	69.73
నంబర్లు:	చిత్తూరు	76.02
సన్నాలు:	అమదాలవలస	—
మొలకొలుకులు:	నెల్లూరు	76.02

పేరుశనగ

కాయలు	విజయవాడ	133.13
,,	నంద్యాల	182.50
,,	ఆదోని	155.00
,,	విజయనగరం	200.00
పప్పు	విజయవాడ	212.50
,,	నంద్యాల	245.80
,,	ఆదోని	206.00
,,	విజయనగరం	221.33
నూనె	విజయవాడ	410.50
,,	నంద్యాల	470.00
,,	ఆదోని	415.00
,,	విజయనగరం	466.66

అపరాలు

		పాతవి	కొత్తవి
కందులు:	విజయవాడ		75.00
,,	గుంటూరు		80.00
,,	అమదాలవలస		80.00
మినుములు:	విజయవాడ		105.00
,,	గుంటూరు		106.00
,,	అమదాలవలస		102.00
పెసలు	విజయవాడ		85.00
,,	గుంటూరు		100.00
,,	అమదాలవలస		82.00
శనగలు:	విజయవాడ		132.00

జొన్నలు

అనంతపురం	తెల్లవి	61.21
నంద్యాల	పచ్చవి	50.10

బెల్లం

హిందుపురం:	మొదటిరకం	115.00
,,	మూడవరకం	95.00
చిత్తూరు	మొదటిరకం	100.00
,,	మూడవరకం	85.00
అనకాపల్లి	మొదటిరకం	87.00
,,	మూడవరకం	70.00

జీడిపప్పు

వేటపాలెం	అమెరికన్ రకం	1227.27
,,	దేశవాళి	1072.72
,,	బద్దలు	945.45
,,	ముక్కలు	836.36

మిర్చి

జి. 2. ఒకటవ రకం గుంటూరు	520.00
జి. రెండు 2. వ రకం ,,	510.00
జి. 2. వర్ల రకం	400.00

నెయ్యి

	పల్నాడు	దేశవాళి
గుంటూరులో	760.00	770.00

కొబ్బరికాయలు

(వెయ్యింటికి ధరలు)	కొత్తవి:	పాతవి
విజయవాడ:	320.00	365.00
రాజమండ్రి:	300.00	350.00
పాలకొల్లు:	290.00	350.00

పసుపు

దుగ్గిరాలలో:	కొమ్ములు	110.25
,,	కొమ్ముపచ	125.00
,,	దుంపలు	105.00
కడపలో:	కొమ్ములు	104.00
,,	దుంపలు	90.00

జనపనార

విజయనగరం:	మొదటిరకం	107.17
	రెండవరకం	108.18
	మూడవరకం	96.45
అమదాలవలసలో:		
	మొదటిరకం	96.66
	రెండవరకం	93.33
	మూడవరకం	90.66

పాక్ సైనిక సంచలనానికి చలించని సరిహద్దుప్రాంత ప్రజ

అగ్రశ్రేణి ప్రాంతాలలో పర్యటించిన పాత్రికేయుల కథనం

చండీఘర్, సెప్టెంబరు 2

భారతదేశ పశ్చిమ సరిహద్దు పొడవునా పాక్ సైనిక సంచలనం కొనసాగుతున్నదన్న వార్తలు, పశ్చిమ పాకిస్తాన్ చేరువలో గల ప్రాంతాల్లో నివసిస్తున్న భారతీయ ప్రజల జీవన సరళిలో ఎలాంటి మార్పునూ కొనిరాలేదు.

సరిహద్దుల్లో పాక్ సైనిక సన్నాహాలు కొనసాగిస్తున్నదనీ, సరిహద్దు పొడవునా తన బలగాలను పటిష్టం చేసుకుంటున్నదన్న వార్తలు సామాన్య గ్రామీణ ప్రజానీకానికి పైకం తెలిసిపోయాయి.

పాక్ బలప్రదర్శనన్యాయం ఏదైనప్పటికీ, సరిహద్దుకు చేరువగాగల ప్రజానీకం భద్రతా భావంతోను విశ్వాసంతోను తమ దైనందిన కృత్యాలను యథావిధిని చేసుకుంటూనే వుండడం ఇటీవల ఈ ప్రాంతాలను దర్శించిన ప్రాతికేయులు చూశారు. అమృతసర్ జిల్లాలోని ఖేంకరన్ రంగంలోనూ, గురుదాసపూర్ జిల్లాలోని దేరా బాబానానక్ ప్రాంతంలోనూ గల అగ్రశ్రేణి స్థావరాలలో భారత సరిహద్దు రక్షణ బలగాలు కావలా కాస్తూవుండడాన్ని పాత్రికేయులు గమనించారు.

ఈ స్థావరాలలో అహర్నిశలూ భద్రతా బలగాలు నిఘా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నాయని ఈ బలగాల ఉప దళాధిపతులు పాత్రికేయులకు చెప్పారు.

ఇవ్వటలగ ఎత్తైన గోపురం పై అంతస్తు నుండి పాత్రికేయుల బృందం రావీనది మీదుగా పాక్ భూభాగాన్ని తిలకించింది.

గత సెప్టెంబరులో జరిగిన భారత్ పాక్ సంఘర్షణలో జరిపినకాల్పుల గుర్తులు ఇంకా ఈ గోపురంపై అలాగే ఉన్నాయి. ఈ ప్రాంతం కంటికి కనపడే పర్యంతమూ అంతా బంజరు భూమి. దేరా బాబా-నానక్ వంతెన పైగల మూగపోయిన పాటన్ టాంకు గత యుద్ధాన్ని తలపుకు తెస్తూవుంది. భారతపాక్ సంఘర్షణ కాలంలో అత్యంత కీలకమైన ఈ వంతెనను స్వాధీనం చేసుకునే సందర్భంలో మన జవానులు ఈ పాక్ అమెరికా పాటన్ టాంకును ధ్వంసం చేశారు.

అరికె, వార్డోహ్ ఖేంకరన్, అసోల్ ఉటార్ (గత సెప్టెంబరు సంఘర్షణలో తుడిచిపెట్టబడిన పాక్ మొదటి సాయుధ శకటదళం గోరీల దిబ్బ) భికివిండ్, భాల్లా, అజనాలా, రాండాస్, దేరా-బాబా-నానక్ బాటాలా, మున్నగు సరిహద్దు ప్రాంతాల్లో 105 పైళ్ళకు పైగా పాత్రికేయుల బృందం పర్యటించింది. ఈ ప్రాంతాలన్నింటిలోనూ ప్రజా జీవితం హాయిగానే కొనసాగిపోతున్నది.

ఫిరోజ్‌పూర్, అమృతసర్, గురుదాస్‌పూర్ సరిహద్దులోని ప్రాంతమంతా భారత సరిహద్దులోని చివరి అంగుళం భూమివరకూ, ఆరికె, ప్రత్తి, మొక్కజొన్న, వరి, జొన్న, నువ్వు పంటలు వేసి వున్నారు. రైతులు తమ పంట పొలాలను కావలా కాచుకుంటూ, పశువులను మేపుకుంటూ, తమ పంటను చూసుకుంటూ కొనిపోతూవున్నారు. పిల్లలు పాఠశాలకు వెళ్ళుచున్నారు గృహిణులు తమ నిత్య విధులను అవలీలగా వున్నారు. ఈ విధంగా ఈ ప్రాంతాలలోని ప్రజా జీవితం సరళంగా సాగిపోతూ వున్నది.

ఖేంకరన్ రంగంలో పాక్ ఆక్రమణ క్రింద ఉండిపోయిన కొన్ని గామాలలో మాత్రమే ఉద్రిక్తత అలాగే కొనసాగుతున్నది. సరిహద్దు పరిస్థితి గురించి ఇటీవల కొంత ఆందోళనకరమైన వార్తలు వెలువడిన విమ్మట, సరిహద్దున వున్నప్పటికీ గల ఈ ప్రాంతాలలోని గ్రామీణులు తమ స్త్రీలనూ, పిల్లలనూ దూరపు జాగ్రత్తల కోసం లోతట్టుప్రాంతాలలో గల తమ చుట్టపక్కాల ఇండ్లకు పంపివేశారు.

ఖేంకరన్ రంగంలోని భారత భద్రతా బలగాల ఉప దళాధిపతి పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రజాప్రాణాలూ, ఆస్తులూ ఎలాంటి విపత్తు వాటిల్లనీయకూడదని తాను చెప్పారు.

సరిహద్దు ప్రాంతాలను ఇటీవల పర్యటించిన అమృతసర్ జిల్లా డిప్యూటీ కమిషనర్ సైతం ఇదే హామీని ఇక్కడి ప్రజలకు యిచ్చారు.

దేరా-బాబానానక్ వద్దగల సరిహద్దు రక్షణ బలగాల ఉపసేనాధిపతి ఈ ప్రాంతంలోని 12 భారతీయ గ్రామాలను పాత్రికేయులకు చూపిస్తూ పాక్ సైనిక సంచలనం కొనసాగుతున్నదని వార్తలు అందుతున్నప్పటికీ ఈ ప్రాంతంలో ప్రజాజీవితం మామూలుగానే సాగిపోతున్నదని చెప్పారు.

రావీ నదికి ఈవలవైపున గల రైతులు, పాకిస్తాన్ వేపున గల ఫనీ-కా-బెట్ అనే భారతీయ లంకలోకి వెళ్ళి తమ పనులను చూచుకుంటూనే వున్నారు. లంకలో పనిచేసే భారతీయ రైతులకు రక్షణ కల్పించే నిమిత్తం భారత ప్రభుత్వం అనేక రక్షణ చర్యలను ఏర్పాటు చేసింది.

పాక్ సంఘర్షణ కాలంలో ఖేంకరన్ రంగంలో ధ్వంసమైపోయిన ఇండ్ల నన్నింటినీ, ప్రభుత్వ దళాలు, గ్రామస్థుల సహాయంతో ప్రజలు పునర్నిర్మించుకొంటున్నారు. ఖేంకరన్ ప్రాంతంలోని రైతాంగమంతా తిరిగి తమ స్వస్థలాలకు చేరుకున్నారు.

వ్యవసాయ రంగంపట్ల ప్రభుత్వ అలక్ష్యం

లోక్‌సభలో కాంగ్రెస్ సభ్యుల తీవ్ర విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 2

చతుర్థ ప్రణాళిక ముసాయిదాలో వ్యవసాయ రంగానికి తగిన స్థానం ఇవ్వనందుకు నేడు లోక్‌సభలో ప్రతిపక్ష, ప్రభుత్వ పక్ష సభ్యులు ఉభయులూ ప్రభుత్వాన్ని, ప్రణాళికా సంఘాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు.

పెట్టుబడి వనరుల పరిస్థితి దృష్ట్యా ప్రణాళిక గురించి ప్రభుత్వం పునఃపరిశీలన జరపాలని, నీటిపారుదల, విద్యుదీకరణ, నీటి సరఫరా మున్నగు విషయాల్లో గ్రామీణ రంగానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ సభ్యులు శ్రీ హెచ్. సి. మాథుర్ ప్రవేశపెట్టిన అధికార తీర్మానంపై చర్చ సందర్భంలో యీ విమర్శ జరిగింది. ఈ తీర్మానంపై మూడు గంటల పాటు చర్చ జరిగిన విమ్మట ప్రధాన తీర్మానానికి సవరణగా కాంగ్రెస్ సభ్యులు శ్రీ ఎస్. ఎన్. దాస్ ప్రతిపాదించిన మరొక ప్రత్యామ్నాయ తీర్మానాన్ని సభ ఆమోదించింది.

ఈ తీర్మానం శ్రీ మాథుర్ ప్రవేశపెట్టిన తీర్మానం అంతకదుపగా లేదు: నీటిపారుదల, విద్యుదీకరణ, నీటి సరఫరా విషయంలో గ్రామీణరంగానికి ప్రాధాన్యం యివ్వాలని ఈ తీర్మానం కోరుతున్నది.

ఈ సందర్భంలో కొంతమంది కాంగ్రెస్ సభ్యులు ప్రధానంగా శ్రీయుతులు హెచ్. సి. మాథుర్, భగవత్‌జా అజాద్‌లు ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శించడంలో ప్రతిపక్ష సభ్యులను మించిపోయారు. గ్రామీణకాలివృద్ధిని గురించి ప్రభుత్వం చెప్పేదానికీ చేసేదానికీ ఉన్న అంతరాన్ని వారు దుయ్యబట్టారు.

ఆహారరంగంలో దేశం స్వయంపోషకత్వం సాధించేందుకు వీలుగా ప్రభుత్వం చతుర్థ ప్రణాళికను రూపొందించలేదని శ్రీ హెచ్. సి. మాథుర్ హెచ్చరించారు.

శ్రీ ఆజాద్ మాట్లాడుతూ ఆహార రంగంలో దేశం స్వయంపోషకత్వం సాధించడానికి నీటి పారుదల కీలకమైంది. సాగుభూమికంతటికీ నీటిపారుదల హామీ కూర్చితే రెట్టింపు, అంతకుమించి ఆహారోత్పత్తిని సాధించవచ్చు. ఈ సాధారణ విషయం ప్రభుత్వానికిగానీ, ప్రణాళికా సంఘానికిగానీ ఎందుకు బోధపడలేదో నాకు దిగ్భ్రమ కలిగిస్తూవుంది అని విమర్శించారు.

చర్చలో ప్రణాళికా మంత్రి శ్రీ అశోక్ మెహతా పాల్గొంటూ ప్రభుత్వము నీటిపారుదల గురించిగాని, గ్రామీణ విద్యుదీకరణ గురించిగాని నిర్లక్ష్యం చేయలేదని సమర్థించుకొన్నారు. మైనర్ ఇరిగేషన్ పథకాలకు మూడవ ప్రణాళికలో రు. 177 కోట్లు మేరకు కేటాయించగా, చతుర్థ ప్రణాళికలో రు. 520 కోట్లు కేటాయించామన్నారు.

వ్యవసాయరంగం, పారిశ్రామికాభివృద్ధి అనేవి పరస్పరం అని నాభావ సంబంధం కలవనీ, వాటి కేటాయింపులను విడి విడిగా చూడవద్దనీ సభ్యులను కోరారు. ప్రణాళికను సాలీనా పునః పరిశీలిస్తున్నామనీ అవసరమైన మార్పులు చేస్తామనీ ఆయన అన్నారు.





విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాత్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆంధ్ర ప్రింటర్స్, విజయవాడ-1, ప్రధాన సంపాదకులు ఏటుకూరు బలరామమూర్తి.